
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శనివారం 19-8-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 | సంచిక : 230 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

నవతెలంగాణ

గుజరాత్ మోడల్ తుస్సు...



38 శాతం మందికి పోషకాహార లోపం

- గృహవసతికి దూరంగా 23 శాతం మంది
- నిటి ఆయోగ్ నివేదిక వెల్లడి
- ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ కంటే దారుణం

న్యూఢిల్లీ : బీజేపీ గొప్పగా ప్రచారం చేసుకునే గుజరాత్ మోడల్ బుడగ మరోసారి పేలిపోయింది. ఎంతో అభివృద్ధి చెందిందని, పేదల సంఖ్య భారీగా తగ్గిందని కాషాయ దళాలు ఎంతో ఆర్భాట ప్రచారపటాటోపం చేసే గుజరాత్‌లో రాష్ట్ర జనాభాలో 38 శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారని, పోషకాహార రంగంలో గుజరాత్ ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని నీతి ఆయోగ్ నివేదిక స్పష్టం చేసింది.

ఈ ఏడాది జులైలో నిటి ఆయోగ్ విడుదల చేసిన జాతీయ బహుముఖ పేదరిక సూచిక (ఎంపీఐ) నివేదిక ప్రకారం.. రాష్ట్రంలోని జనాభాలో 38.09 శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. గుజరాత్ గ్రామీణ జనాభాలో దాదాపు సగం మంది (44.45 శాతం), పట్టణ ప్రాంతాల్లో 28.97 శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. నిటి ఆయోగ్ నివేదిక ప్రకారం.. వెనుకబడిన రాష్ట్రాలుగా భావించే ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు పౌష్టికాహార రంగంలో గుజరాత్ కంటే మెరుగ్గా ఉన్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) 5 డేటా ప్రకారం ఎదుగుదల లేని పిల్లల విషయంలో గుజరాత్ నాల్గవ స్థానంలో ఉంది. రాష్ట్రంలోని 39 శాతం మంది పిల్లలు తమ వయసుకు ఉండాల్సిన బరువు కంటే తక్కువగా ఉన్నారు.

ఇంకా, బలహీన (చైల్డ్ వేస్టింగ్), వయసుకంటే తక్కువ బరువు ఉన్న పిల్లల విషయంలో గుజరాత్ 25.1 శాతం, 39.7 శాతంతో రెండవ స్థానంలో ఉంది. ఆరోగ్య ప్రమాణాల పరంగా గుజరాత్ రాష్ట్రం యొక్క పేలవమైన పనితీరును ఇది ప్రదర్శిస్తుంది. (చైల్డ్ వేస్టింగ్ అనేది పిల్లలు తమ పొడవు కంటే చాలా సన్నగా, బలహీనంగా ఉండడాన్ని సూచిస్తుంది. ఇటీవలి కాలంలో వేగంగా బరువు తగ్గడం లేదా బరువు పెరగడంతో ఇది సంభవిస్తుంది. చైల్డ్ వేస్టింగ్‌తో మరణాలు సంభవించే ప్రమాదం కూడా ఉంది, కానీ చికిత్సతో దీనిని నివారణ సాధ్యమే).

నిటి ఆయోగ్ నివేదిక ప్రకారం గుజరాత్‌లో 23.30 శాతం జనాభాకు గృహ వసతి లేదు. ఈ విషయంలో గుజరాత్ కంటే కేరళ, పంజాబ్, తమిళనాడు మెరుగ్గా ఉన్నాయి. గుజరాత్ గ్రామీణ జనాభాలో 35.52 శాతం మంది గృహనిర్మాణానికి దూరంగా ఉన్నారని, దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈ పరిస్థితి మరింత అధ్వానంగా ఉందని నివేదిక తెలిపింది.

పేదరికం విషయానికి వస్తే, గుజరాత్‌లో బహుముఖ పేదల సంఖ్య ఎన్ఎఫ్‌హెచ్ఎస్ సర్వేల ప్రకారం 2015-16లో 18.47 శాతం ఉండగా 2019-21లో 11.66 శాతంగా ఉంది. గుజరాత్ కంటే మహారాష్ట్ర (7.81 శాతం), ఆంధ్రప్రదేశ్ (6.06 శాతం), పంజాబ్ (4.75 శాతం), తమిళనాడు (2.20 శాతం), కేరళ (0.55 శాతం), కర్నాటక (7.58 శాతం) కంటే మెరుగైన పనితీరు కనబరిచాయి.

గుజరాత్‌లోని దాహోద్‌ల అత్యధిక పేదరికం నిష్పత్తి 38.27 శాతం ఉండగా, మరోసారిలో అత్యల్పంగా 4.84 శాతం నమోదైంది. బహుముఖ పేదల సంఖ్య గుజరాత్‌లో వివిధ ప్రాంతాల్లో వేర్వేరుగా ఉండటంతో పాటు, పట్టణ ప్రాంతాలు అహ్మదాబాద్, సూరత్, వడోదర, రాజ్‌కోట్‌ల్లో కేంద్రీకృతమైందని నివేదిక తెలిపింది. హర్యానా, కర్ణాటక, మహారాష్ట్ర, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్ కంటే గుజరాత్‌లో బహుముఖ పేదల సంఖ్య ఎక్కువగా ఉందని నివేదిక తెలిపింది. అలాగే ఇతర ప్రధాన రాష్ట్రాలతో పోలిస్తే గుజరాత్‌లో పేదలు పేదలు గానే మిగిలిపోతున్నారని నిటి ఆయోగ్ నివేదిక సూచిస్తుంది.



అమెరికా బ్యాంక్‌లకు మరో దెబ్బ

- రేటింగ్‌ను తగ్గించనున్న ఫిచ్..!



బీజింగ్ : అమెరికన్ బ్యాంక్‌ల పరపతికి కోత పెట్టిన మూడీస్ బాటలోనే ఫిచ్ రేటింగ్స్ నిర్ణయం తీసుకోనుందని రిపోర్ట్‌లు వస్తోన్నాయి. త్వరలోనే మోర్గాన్ సాచేతో సహా డజన్ల కొద్ది బ్యాంక్‌ల పరపతిని తగ్గించనున్నట్లు ఫిచ్ హెచ్చరించింది. అగ్రరాజ్యం బ్యాంకింగ్ వ్యవస్థపై ఆందోళనలు పెరుగుతున్నప్పటికీ, ఆ దేశ ఆర్థిక వ్యవస్థపైనా అనేక ఒత్తిడీలు నెలకొని ఉన్నాయని విశ్లేషించింది. మూడీస్ ఇటీవల 10 చిన్న, మధ్య తరహా అమెరికన్ బ్యాంకుల క్రెడిట్ రేటింగ్‌లను తగ్గించి, కొన్ని పెద్ద యుఎస్ బ్యాంకుల క్రెడిట్ రేటింగ్‌ల కోతపై హెచ్చరించిన విషయం తెలిసిందే. గతేడాది అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ భారీగా వడ్డీ రేట్లను పెంచడంతో బ్యాంకింగ్ వ్యవస్థలో గందరగోళం నెలకొందని ఫిచ్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అమెరికాలో ఈ ఏడాది ప్రారంభంలోనూ మూడు, నాలుగు బ్యాంక్‌లు దివాలా అంచునకు చేరిన విషయం తెలిసిందే. ఆగస్ట్ తొలి వారంలో గ్లోబల్ రేటింగ్ ఎజెన్సీ మూడీస్ అమెరికకు చెందిన 10 బ్యాంక్‌ల పరపతికి కోత పెట్టింది. మరిన్ని బ్యాంక్‌ల రేటింగ్‌ను తగ్గిస్తామని హెచ్చరించింది. దేశంలోని కొన్ని అతిపెద్ద రుణదాతల స్థితిని సమీక్షిస్తున్నట్లు తెలిపింది. స్థూలంగా 27 బ్యాంక్‌లపై అంచనాలను విడుదల చేసింది.

లార్డ్స్ నుంచి ఎనిమిది విద్యుత్ వాహనాలు



న్యూఢిల్లీ : లార్డ్స్ ఆటోమోటివ్ కొత్తగా ఎనిమిది విద్యుత్ వాహనాల శ్రేణీని ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఇందులో ఆరు త్రీ వీలర్, రెండు హైస్పీడ్ ఇవి స్కూటర్ మోడళ్లు ఉన్నాయని ఆ సంస్థ తెలిపింది. వీటి ధరల శ్రేణీ రూ. 49,999 నుంచి రూ.1,75,000గా నిర్ణయించినట్లు పేర్కొంది. దేశంలోని ద్వితీయ, తృతీయ శ్రేణీ నగరాలపై దృష్టి పెట్టినట్లు వెల్లడించింది. దేశంలో గ్రీన్ మొబిలిటీ విప్లవంలో అత్యున్నత పాత్రను పోషించాలనే లార్డ్స్ ఆటోమేటివ్ లక్ష్యమని ఆ సంస్థ సిఇఒ సచ్చిదానంద్ ఉపాధ్యాయ్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు 22 రాష్ట్రాల్లో 267 డీలర్‌షిప్‌లతో 16,000 పైగా యూనిట్లను విక్రయించినట్లు తెలిపింది.

జిఎంఎం ఫడ్లర్‌లో వాటాల విక్రయం

న్యూఢిల్లీ : జిఎంఎం ఫడ్లర్‌లో 13.56 శాతం వాటాలను ఫడ్లర్ విక్రయించింది. ఇందుకు సమానమైన 60,94,817 ఈక్విటీ షేర్లను బ్లాక్ డీల్‌లో అమ్మేసినట్లు ఆ సంస్థ శుక్రవారం స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వెల్లడించింది. దీంతో ఫడ్లర్‌కు కంపెనీలో 1 శాతం వాటా మిగిలి ఉన్నట్లు జిఎంఎం ఫడ్లర్ పేర్కొంది. ఫడ్లర్ ఐఎన్‌సిను ఈక్విటీ ఫండ్ డిబాగ్ ఫండ్ 6 నిర్వహిస్తుంది.

హైదరాబాద్‌లో ఎంజి మోటార్ విస్తరణ



హైదరాబాద్ : ప్రముఖ ఆటోమొబైల్ బ్రాండ్ ఎంజి మోటార్ ఇండియా శుక్రవారం హైదరాబాద్‌లో మూడు కొత్త టచ్ పాయింట్లను ప్రారంభించింది. కూకట్‌పల్లి, ఎల్‌బి నగర్‌లో 3500, 6000 చదరపు అడుగులలో రెండు డీలర్ షిప్‌లను, ఓ వర్క్‌షాప్‌ను ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ తెలిపింది. ఈ కొత్త టచ్ పాయింట్ల ప్రారంభంపై ఎంజి మోటార్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ.. "2023 సంవత్సరం మాకు చాలా అద్భుతమైనది. మేం ఆటోమోటివ్ రంగంలో అంతర్జాతీయంగా ఒక శతాబ్దం పూర్తి చేసుకుంటున్నాం. తెలంగాణలోనే మొత్తం 16 టచ్ పాయింట్లు ఉన్నాయి. ఎస్‌యువిలు, ఇవిలకు తెలంగాణలో మంచి మార్కెట్ అవకాశాలున్నాయి." అని అన్నారు. నగరంలో ఈ షోరూంలను ప్రారంభించడం ద్వారా, ఎంజి కార్లకు పెరుగుతున్న డిమాండును మేం తీర్చగలమని ఎంజి కూకట్‌పల్లి డీలర్ ప్రిన్సిపల్, రామ్4వీలర్స్ ఎండి అమిత్ రెడ్డి పేర్కొన్నారు. "హైదరాబాద్‌లో ఎంజీతో మా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవడం సంతోషంగా ఉంది." అని ఎంజి ఎల్‌బి నగర్ డీలర్ ప్రిన్సిపల్, పిపిఎస్ మోటార్స్ ఎండి రాజీవ్ సంఘీ అన్నారు.

దళిత బంధులో అవకతవకలు

వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో దళిత బంధు పథకం సక్రమంగా అమలు జరగటం లేదని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితబంధు స్కీమ్‌లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ సైతం ఒప్పుకున్నారని తెలిపారు. ఈ పథకంలో జరిగిన అవకతవకలపై ఇంటలిజెన్స్ రిపోర్ట్ సీఎం వద్ద ఉందని తెలిపారు. దీనిపై స్వయంగా ఆయన ఎమ్మెల్యేలను కూర్చొబెట్టుకుని మాట్లాడారంటే.. అందులో అవినీతి జరుగుతోందని అంగీకరించే నట్టే కదా? అని ప్రశ్నించారు. ఇంత జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు.

హైదరాబాద్ అభివృద్ధిపై ముద్ర చంద్రబాబుదే

- టీడీపీ బస్సుయాత్రను విజయవంతం చెయ్యాలి:అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్



నవతెలంగాణ-హైదరాబాద్

గ్రేటర్‌పై చంద్రబాబు వేసిన చేసిన అభివద్ధి ముద్ర ఎప్పటికీ చెదిరిపోదని తెలంగాణ తెలుగుదేశం శాఖ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న 24 అసెంబ్లీ, నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఈ నెల 23 నుంచి నిర్వహించే బస్సు యాత్రను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో టీడీపీ బస్సుయాత్ర విజయవంతంపై గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు పార్లమెంట్ అధ్యక్షులు ముఖ్య నాయకులతో కాసాని జ్ఞానేశ్వర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం బస్సుయాత్ర జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ తల్లి ఆశీర్వాదంతో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు సలహాలు, సూచనలతో ఆయన చేతుల మీదుగా ఈ బస్సు యాత్రను చేపడుతున్నట్టు ప్రకటించారు. ఈ యాత్రలో చంద్రబాబు పాల్గొంటారనీ, పార్టీ యంత్రాంగం భారీగా హాజరుకావాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివద్ధి చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి, నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రమే దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి ప్రతిష్టాత్మకమనీ, ఇదే లక్ష్యంతో చేపడుతున్న బస్సు యాత్రను విజయవంతమయ్యేలా పార్టీకి చెందిన పార్లమెంట్ అధ్యక్షులు, అసెంబ్లీ నియోజక వర్గాల ఇన్‌చార్జీలు పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులపై గురుతర బాధ్యత ఉందన్నారు. పొలిట్ బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి, జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు జాతీయ అధికార ప్రతినిధి టి. జ్యోత్స్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జక్కిలి ఐలయ్య యాదవ్, అజ్మీరా రాజు నాయక్, వెంకటేష్, ఆరిఫ్, జీవీజీ నాయుడు, రాష్ట్ర అధికార ప్రతినిధులు శ్రీనివాస్ నాయుడు, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శులు బిక్షపతి, ఎం. సాంబశివ రావు, రవీంద్ర చారి, మల్కాజగిరి పార్లమెంట్ అధ్యక్షుడు కందికంటి అశోక్‌కుమార్ గౌడ్, సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబా, రాష్ట్ర తెలుగు మహిళ విభాగం అధ్యక్షురాలు భవనం షకీలారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొలంపల్లి అశోక్, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి సతీష్, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు రాఘవేంద్ర ప్రతాప్ పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

సమగ్ర తెలుగు దినపత్రిక

శనివారం 19-8-2023

సంపుటి : 9 | సంచిక : 230 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

చంద్రుడిపై బిలాలు !

రెండు వీడియోలు విడుదల చేసిన ఇస్రో



- ల్యాండర్ కక్ష్య వేగాన్ని తగ్గించిన శాస్త్రవేత్తలు
- 23న చంద్రునిపై దిగే అవకాశాలు?

బెంగళూరు : అంతరిక్ష నౌక చంద్రయాన్-3లో ప్రొపల్షన్ మాడ్యూల్ నుండి విడివడిన ల్యాండర్ మాడ్యూల్‌కు శుక్రవారం డీ బూస్టింగ్ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. డీ బూస్టింగ్ అంటే చంద్రుని చుట్టూ తిరిగే కక్ష్య వేగాన్ని తగ్గించడమే. ప్రస్తుతం ల్యాండర్ ...13లో

ఇట్నుంచి అటు..
అట్నుంచి ఇటు..


(ఫైల్)

కారెక్కేందుకు ఎమ్మెల్యే జగ్గారెడ్డి రెడీ

- వ్యతిరేకిస్తున్న చింతా ప్రభాకర్
- నచ్చజెపుతున్న మంత్రి హరీశ్
- హస్తం గూటికి రేఖానాయక్


(ఫైల్)

- రేవంత్‌తో చర్చలు
- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లో సిట్టింగుల విచిత్ర పరిస్థితి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికలు దగ్గరపడుతున్నకొద్దీ పలు పార్టీల్లో జంప్ జిలానీలు ఎక్కువవుతున్నారు. ప్రస్తుతమున్న పార్టీలో సీటు దక్కితే ఓకే.. లేదంటే తమ దారి తాము చూసుకునేందుకు వారు సిద్ధమవుతున్నారు. దాంతోపాటు ఈసారి గెలుపోటములు, ఎన్నికల్లో ఖర్చు, ఆర్థిక అవసరాల రీత్యా కూడా ఎటు వీలైతే అటు గోడ దూకేందుకు రెడీ అయిపోతున్నారు. అధికార బీఆర్ఎస్‌తోపాటు ప్రతిపక్ష కాంగ్రెస్‌ను సైతం ఈ సమస్య ఇరకాటంలో పడేస్తోంది. తాజాగా హస్తం పార్టీలో ముఖ్యుడు, సీనియర్ ఎమ్మెల్యే అయిన తూర్పు జయప్రకాశ్‌రెడ్డి (జగ్గారెడ్డి)... సొంత పార్టీని వీడి కారెక్కేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. వాస్తవానికి ఆయన శనివారమే గులాబీ తీర్థం పుచ్చుకోవాల్సి ఉంది. కానీ వర్షాల నేపథ్యంలో మెదక్‌లో సీఎం సభ రద్దు కావటంతో ఆయన చేరిక కాస్త ఆలస్యమవుతోంది. 23న కేసీఆర్ మెదక్ పర్యటన సమయంలో ఆయన సమక్షంలో జగ్గారెడ్డి పార్టీ మారతారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. తనకున్న ఆర్థిక సమస్యలు, అప్పుల నేపథ్యంలోనే ఆయన అధికార పార్టీలోకి వెళుతున్నారని సమాచారం. 'మీ పార్టీలోకి వస్తా.. నా అప్పులన్నీ తీర్చి.. నన్ను ఒడ్డున పడేయండి...' అంటూ జగ్గన్న గతంలోనే సీఎంకు మొరపెట్టుకున్నట్టు తెలిసింది. ఇందుకు గులాబీ అధినేత కూడా అంగీకరించినట్టు సమాచారం. కానీ సంగారెడ్డికే చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత చింతా ప్రభాకర్ (ప్రస్తుతం టెస్కో చైర్మెన్‌గా ఉన్నారు) జగ్గారెడ్డి చేరికను అంగీకరించటం లేదు. వాస్తవానికి అక్కడి నుంచి బీఆర్ఎస్ టిక్కెట్ ప్రభాకర్‌కే దక్కే అవకాశాలున్నాయి. కానీ ఇప్పుడు జగ్గారెడ్డి చేరితే తన సీటుకు ఎసరొస్తుందనే భయంతోనే ఆయన ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం కేసీఆర్... ఆయన్ను బుజ్జగించే బాధ్యతను మంత్రి హరీశ్‌రావుకు అప్పగించారు. ఈ క్రమంలో ప్రగతి భవన్ పక్కనున్న టూరిజం ప్లాజాలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం దాకా హరీశ్‌రావు...ప్రభాకర్‌తో చర్చలు జరిపారు. ఆయన రాజకీయ భవిష్యత్తుకు ఇబ్బంది లేకుండా చూస్తామంటూ మంత్రి ఈ సందర్భంగా ప్రభాకర్‌కు హామీనిచ్చినట్టు తెలిసింది. మరోవైపు బీఆర్ఎస్‌లో జగ్గారెడ్డి చేరికను వ్యతిరేకిస్తూ సంగారెడ్డిలో ప్రభాకర్ వర్గానికి చెందిన వారు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ సమక్షంలో.. మంత్రి హరీశ్‌రావు మరోసారి ప్రభాకర్‌తో చర్చించనున్నారు. ఆయన్ను శాంతపరిచిన తర్వాతే జగ్గారెడ్డి కారెక్కేందుకు ముహూర్తం ఖరారవుతుందని ఓ సీనియర్ నేత చెప్పుకొచ్చారు.

ఇదే క్రమంలో అధికార పార్టీకి చెందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా నాయక్... త్వరలో హస్తం గూటికి చేరబోతున్నారు. కేసీఆర్ నిర్వహించిన సర్వేల్లో ఆమె ఈసారి గెలిచే అవకాశాల్లేవని తేలింది. అందువల్ల రేఖా నాయక్‌కు కాకుండా మరొకరికి టిక్కెట్ ఇవ్వాలని సీఎం నిర్ణయించినట్టు ...13లో

మణిపూర్ ప్రజలకు
న్యాయం చేయండి




తక్షణ చర్యల అవసరాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలపండి

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఐద్వా వినతి
- ప్రభుత్వ నమ్మక ద్రోహం ప్రజల ఐక్యతను తీవ్రంగా దెబ్బతీసింది

రాజకీయ పరిష్కారం అవసరం

- సీఎం బీరెన్ సింగ్ తొలగింపు మొదటి అడుగు

'మణిపూర్ ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, చిన్నారులకు న్యాయం కోసం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ప్రభుత్వానికి తెలిపేందుకు మీరు అధికారాన్ని ఉపయోగించాలి' అని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఐద్వా అభ్యర్థించింది. శుక్రవారం నాడిక్కడ రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఐద్వా పాట్రన్ బృందాకరత్ కలిశారు. మణిపూర్‌లో తమ పర్యటన అంశాలను వివరిస్తూ, తనతో పాటు ఐద్వా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పికె. శ్రీమతి టీచర్, మరియం ధావలే రాసిన వినతి పత్రాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు బృందాకరత్ అందజేశారు.



న్యూఢిల్లీ : లైంగిక వేధింపులు, ఇతర హింస బాధితులపై జరిగిన క్రూరత్వాల వివరాలను రాష్ట్రపతి విన్నారనీ, ఈ ఘటనలపై ఆమె విచారం వ్యక్తం చేశారని బృందాకరత్ తెలిపారు. తాను గవర్నర్‌తో పలుమార్లు మాట్లాడినట్టు రాష్ట్రపతి చెప్పారని, సహాయక శిబిరాల్లో నెలకొన్న దుస్థితిపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారని బృందాకరత్ తెలిపారు.

మణిపూర్ స్వరాలను మీకు అందిస్తున్నాం

'ఆగస్ట్ 9-11 వరకు అఖిల భారత ప్రజాస్వామ్య మహిళా సంఘం (ఐద్వా) తరపున మా మూడు రోజుల పర్యటనలో మేము విన్న మణిపూర్ స్వరాలను మీకు అందిస్తున్నాం. లైంగికదాడి, లైంగిక వేధింపులకు గురైన మహిళలతో పాటు హింసను ఎదుర్కొంటున్న మహిళలను కలుసుకున్నాం. వారు తమ అభద్రతా భావాన్ని, నిరాశను మీకు తెలియజేయాలని మమ్మల్ని అభ్యర్థించారు. మేం కలిసిన గవర్నర్ అనుసుయ ఉయికే చాలా మంది బాధితులతో నేరుగా మాట్లాడారనీ, సంబంధిత అధికారులకు ఆమె సిఫార్సులను అందించారని తెలిపారు. అయితే, మేము చూసిన విషయాలు మాత్రం క్షేత్రస్థాయిలో ప్రజల హృదయాల్లో ఎలాంటి మార్పు లేదని ...6లో

భయం...కన్నీళ్లు

ఎటుచూసినా అంతులేని ఆవేదనలు.. ఆక్రందనలే

సహాయక శిబిరాల నిండా విషాదాశ్రువులే..

మణిపూర్ పర్యటనలో సీపీఐ(ఎం) బృందానికి కనిపించిన దృశ్యాలు

న్యూఢిల్లీ : మణిపూర్‌లో ప్రజలు భయం, కన్నీళ్లతో కొట్టుమిట్టాడుతున్నారు. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నేతృత్వంలో ప్రతినిధి బృందం శుక్రవారం మణిపూర్ లోని చురచంద్‌పూర్‌లో పర్యటించింది. వివిధ సహాయక శిబిరాలను సందర్శించిన బృందానికి బాధితులు తమ సమస్యలను వివరించారు. బాధితులకు బృందం సంఘీభావాన్ని తెలిపింది. అండగా ఉంటామని హామీ ఇచ్చింది. చురచంద్‌పూర్‌లోని సెడాన్, చంపై క్యాంపుల్లోనే ఈ మూడున్నర నెలల్లో 12 మంది శిశువులు జన్మించారు. 'సహాయ శిబిరాల్లో' ప్రజలు భద్రత, తగిన ఆహారం, పారిశుధ్య సౌకర్యాలు లేకుండా నివసిస్తున్నారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్న వారిని రక్షించడానికి పురుషులు గ్రామాల్లో కాపలాగా ...6లో



మణిపూర్‌లో మరో ఘాతుకం

ముగ్గురు కుకీల దారుణ హత్య

వివరాలు 13లో..

పోటీ కోసం దరఖాస్తు ప్రక్రియ షురూ...



ఎస్సీ, ఎస్టీలకు దరఖాస్తు రుసుం రూ. 25వేలు

- ఇతర అభ్యర్థులకు రూ.50వేలు
- ఏఐసీసీ ఎలక్షన్ కమిటీ నిర్ణయం తర్వాతే బీ ఫామ్
- మీడియాలో వస్తున్న అభ్యర్థుల జాబితా ఊహాగానాలే : టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహుల కోసం కాంగ్రెస్ పార్టీ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభించింది. ఈనెల 18 నుంచి 25వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ఎస్సీ, ఎస్టీలకు రూ. 25వేలు,సాధారణ అభ్యర్థులు రూ. 50వేలు పార్టీ పేరిట డీడీ రూపంలో చెల్లించాలి.దరఖాస్తుల ప్రక్రియ కోసం నియమించిన సబ్ కమిటీ ఈమేరకు నిర్ణయించినట్టు వెల్లడించారు. దరఖాస్తు రుసుము తిరిగి చెల్లించబడదనీ, దరఖాస్తు రుసుం పార్టీ కార్యక్రమాలకు ...13లో

సర్వాయి పాపన్నది ఆత్మగౌరవ పోరాటం

పాపన్న ఏ మతానికో.. కులానికో చెందిన వ్యక్తి కాదు : మంత్రి కేటీఆర్

వివరాలు 13లో..

బ్రిక్స్ సదస్సుకు జిన్‌పింగ్, మోడీ

వివరాలు 13లో..


225 మంది రాజ్యసభ సభ్యుల్లో 75మందిపై క్రిమినల్ కేసులు..

అత్యధికమంది బీజేపీ సభ్యులే

వివరాలు 13లో..

కొద్దిమందికే శిక్ష ఎలా తగ్గిస్తారు ?

బిల్కిస్ బానో కేసులో గుజరాత్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీం



వివరాలు 13లో..

మద్యం దరఖాస్తులు 1. 25లక్షలు

ఖజానాకు రూ.2,500కోట్ల ఆదాయం

- అత్యధికంగా శంషాబాద్, సరూర్‌నగర్‌లో 8వేలకుపైనే

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. 2021-23 మద్యం టెండర్ల కాలపరిమితి నవంబర్‌లో ముగియనున్నది. ఈ క్రమంలో మూడునెలల ముందుగానే ప్రభుత్వం 2023-25 కాలపరిమితికి ఈ నెల 4 నుంచి దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. గురువారం నాటికి 50వేల దరఖాస్తులు వస్తే శుక్రవారం చివరి తేది కావడంతో ఒక్క రోజే 75వేలకుపైగా దరఖాస్తులు వచ్చాయి. గతేడాది 79వేలు మాత్రమే వచ్చాయి.గడువు ముగియనుండడంతో పెద్ద ఎత్తున ఆశావహులు దరఖాస్తులు చేసుకునేందుకు ఎక్సైజ్ కార్యాలయాల వద్ద బారులు తీరారు. అత్యధికంగా శంషాబాద్, సరూర్‌నగర్‌లో 8వేలకుపైగా దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత నల్గొండ, ఖమ్మం జిల్లాలో 6వేలకుపైగా మంది దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం.

రూ.2,500కోట్ల ఆదాయం

ఎక్సైజ్ శాఖకు 1.25లక్షల దరఖాస్తుల ద్వారానే రూ.2,500కోట్ల ఆదాయం వచ్చింది. దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశముందని, దీంతో ఆదాయం సైతం పెరగనుందని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఓ దరఖాస్తుదారుడు తన అనుచరులతో కలిసి 999 దరఖాస్తులు దాఖలు చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. ఆ వ్యక్తి ద్వారానే రూ.19.98కోట్ల ఆదాయం వచ్చింది.పాత విధానం ద్వారా ఈ సారి మద్యం దుకాణాల లైసెన్సులను ఎక్సైజ్‌శాఖ జారీ చేయనున్నది. ఇక మద్యం దుకాణాల్లో ప్రభుత్వం గౌడ కులస్తులకు 15శాతం రిజర్వేషన్లు కేటాయించగా, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు మరో ఐదుశాతం రిజర్వేషన్లు కల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికులకు 363, దళితులకు 262, గిరిజనులకు 131 కలిపి మొత్తం 756 మద్యం దుకాణాలు రిజర్వేషన్ల ప్రాతిపాదికన కేటాయించనుండగా మిగతా 1,864 మద్యం దుకాణాలు జనరల్ కేటగిరి కింద లైసెన్సులు జారీ చేయనున్నారు. జిల్లా కలెక్టర్ల నేతత్వంలోని కమిటీలు లాటరీ ద్వారా దుకాణాల లైసెన్సులను కేటాయించనున్నారు.



సంపాదకీయం

విజ్ఞానమా... అజ్ఞానమా!

సమాచార సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో గ్రంథాలయాల పాత్ర కీలకమైనది. విద్య, పరిశోధన, సంస్కృతి, సమాచార వ్యాప్తికి తోడ్పాటునివ్వడంలో గ్రంథాలయాల పాత్ర అనిర్వచనీయం. ఈ డిజిటల్ యుగంలో లైబ్రరీలు ఈ-బుక్స్, అకడమిక్

గ్రంథాలయాలు కేవలం పుస్తక నిక్షేపాలు కాదు... అవి సమాచార వనరులు. జ్ఞాన సముపార్జన కేంద్రాలు. నూతన భావాల ఉత్పాదనకు, నూతన విజ్ఞాన సృష్టికి నిలయాలు. 'ప్రజల చైతన్యంలో మనం నాటిన విత్తనాలు మొలకెత్తకుండా ఎల్లకాలం ఉండబోవు. సామాజిక క్రమాన్ని శత్రువులు నేరాలతోను, బల ప్రయోగంతోను అణచివేయలేరు. చరిత్ర మనది. ప్రజలే చరిత్ర నిర్మాతలు' అంటాడు సాల్వెడర్ అలెండీ. ఈ విజ్ఞాన దివిటీలు ఆరిపోకుండా భవిష్యత్తరాలకు వెలుగులివ్వాలంటే... గ్రంథాలయాలను మనువాదుల బారి నుంచి రక్షించుకోవాలి.

జర్నల్స్, రీసెర్చ్ పేపర్లు, మల్టీమీడియా కంటెంట్ సహా తక్షణం అందుబాటులో ఉండే సమాచార భాండాగారాలు. ఇంటర్నెట్ అనుసంధానంతో భౌగోళిక సరిహద్దులను దాటి... సమాచారం పొందటానికి అవకాశం ఏర్పడింది. విద్యార్థుల నుంచి పరిశోధకుల వరకు అనంతమైన సమాచారాన్ని ఈ లైబ్రరీలు అందిస్తాయి. చదువుల నైపుణ్యాలను మెరుగుపర్చడానికి, వివిధ విషయాలపై అవగాహన పెంచడానికి... జీవితకాలం తోడుండే నేస్తం లైబ్రరీ. ప్రపంచస్థాయి నుంచి మండలస్థాయి, కళాశాల, పాఠశాలస్థాయి వరకు గ్రంథాలయాలు ఉన్నాయి. గ్రంథాలయాలంటే కేవలం పుస్తకాల వరుసలు కాదు, వివిధ పత్రికల సమాహారం అంతకన్నా కాదు. గ్రంథాలయం... ఆలోచనా స్రవంతి... నిశ్శబ్ద చైతన్య దీపిక. మంచి పుస్తకం కొత్త ఆలోచనలను రేకెత్తిస్తుంది. మంచి పుస్తకమిచ్చే మనశ్శాంతి అనుభవించేవారికే తెలుస్తుందంటారు. ప్రతి ఇంట్లో వంటగది ఉన్నట్లే పుస్తకాల గది కూడా ఉండాలి. 'పుస్తకాలు లేని ఇల్లు ఆత్మలేని శరీరం వంటిది' అంటారు మహాకవి కాళిదాసు. జ్ఞానాన్ని సుగంధంతో పోల్చారు. పువ్వు వలే పుస్తకం కూడా ఎలాంటి లాభాపేక్ష లేకుండా నలుదిక్కులా పరిమళాన్ని వెదజల్లుతుందని అంటారాయన. 'నేను నా లైబ్రరీలోకి వెళ్లానంటే... ప్రపంచ చరిత్ర అంతా నా కళ్ల ముందు కనిపిస్తుంది అంటారు అలెగ్జాండర్ స్మిత్.



దేశ చరిత్ర, కళలు, సంస్కృతులు-పుస్తకాలు లేకుండా వర్ధిల్లవు. అధ్యయనం లేకుండా ఏ రంగంలోనూ ఎవరూ రాణించలేరు. గొప్ప సంస్కృతులు గొప్ప చరిత్రగా మనగలగడానికి పుస్తకాలు, గ్రంథాలయాలు వారధులు. 'పుస్తకాలు నా మనస్సుకు, హృదయానికీ రెక్కలనిచ్చాయి/ నేను బురద నుంచి బయటపడటానికి యెంతో తోడ్పడ్డాయి/ పుస్తకాలు చదవకపోతే నా చుట్టూ ఉన్న మౌఢ్యంలోనూ, నీచంలోనూ మునిగిపోయి ఉండేవాడ్ని!/ విశాలమైన ప్రపంచ దృశ్యాలను పుస్తకాలు నా ముందు పరిచాయి' అంటాడు మక్సీం గోర్కీ. దేశ ప్రజలను అలాంటి మౌఢ్యంలోకి, నీచంలోకి నడిపించడానికి, సమాజ వికాసానికి వారధిగా ఉన్న లైబ్రరీలకు గండికొట్టడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం పావులు కదుపుతోంది. భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి, ఆ స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలని ఆర్ఎస్ఎస్ ఒక పథకం ప్రకారం యత్నిస్తోంది. ఇప్పటికే విశ్వవిద్యాలయాలు, కేంద్ర సంస్థలు, శాస్త్ర, పరిశోధనా సంస్థలన్నిటినీ సంఘ్ పరివారంతో నింపేసింది. శాస్త్ర పరిశోధనలకు అందజేసే అవార్డులను నిలిపేసింది. డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని పాఠ్యాంశం నుంచి తొలగించింది. పాఠ్యాంశంగా ఉన్న గాంధీ జీవిత చరిత్ర స్థానంలో సావర్కర్ చరిత్రను జోడించింది. సంఘ్ పరివారాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపజేస్తూ దళిత, ఆదివాసీ యువతపై కేంద్రీకరించి వారిలో బూజుపట్టిన మనువాద భావాలను నింపుతున్నది. ఇవన్నీ ఒకెత్తు అయితే... తాజాగా దేశంలోని గ్రంథాలయాలను తన గుప్పిట్లోకి తెచ్చుకొనేందుకు పథకాలు రచిస్తోంది. గ్రంథాలయాల పనితీరులో జోక్యం చేసుకొని, సంఘ్ పరివార్ భావజాలాన్ని వ్యాప్తి చేయడమే పనిగా పెట్టుకుంది. ఇదే జరిగితే... ఇప్పటివరకూ విజ్ఞానాలయాలుగా ఉన్న గ్రంథాలయాలు... అజ్ఞాన సమాచారంతో నిండిపోతాయి.

గ్రంథాలయాలు కేవలం పుస్తక నిక్షేపాలు కాదు... అవి సమాచార వనరులు. జ్ఞాన సముపార్జన కేంద్రాలు. నూతన భావాల ఉత్పాదనకు, నూతన విజ్ఞాన సృష్టికి నిలయాలు. 'ప్రజల చైతన్యంలో మనం నాటిన విత్తనాలు మొలకెత్తకుండా ఎల్లకాలం ఉండబోవు. సామాజిక క్రమాన్ని శత్రువులు నేరాలతోను, బల ప్రయోగంతోను అణచివేయలేరు. చరిత్ర మనది. ప్రజలే చరిత్ర నిర్మాతలు' అంటాడు సాల్వెడర్ అలెండీ. ఈ విజ్ఞాన దివిటీలు ఆరిపోకుండా భవిష్యత్తరాలకు వెలుగులివ్వాలంటే... గ్రంథాలయాలను మనువాదుల బారి నుంచి రక్షించుకోవాలి. అలాగే, వసతులు కొరవడి... దీనావస్థలో కునారిల్లుతున్న గ్రంథాలయాలను పునరుజ్జీవింప జేయడానికి మరో గ్రంథాలయోద్యమం రావాలి.

మిత్రునికి విమానాశ్రయాలు - పేదలకు గ్యాస్ బండ


ప్రభాకర్

"ఏ ఒక్క రాజకీయ నాయకుడు ప్రజాస్వామ్యాన్ని అంతం చేయలేడు, ఏ ఒక్క రాజకీయ నాయకుడు ఏ ఒక్కడినీ ప్రమాదం నుండి రక్షించలేడు కూడా" అని స్టీవెన్ లెవిట్ స్కీ, డేనియల్ జిల్ బ్లాట్‌లు "హౌ డెమొక్రసీస్ డై: వాట్ హిస్టరీ రివీల్స్ అబౌట్ అవర్ ఫ్యూచర్" అనే రచనలో పేర్కొన్నారు. ("ద క్రూకుడ్ టింబర్ ఆఫ్ న్యూ ఇండియా: ఎస్సేస్ ఆన్ ఏ రిపబ్లిక్ ఇన్ క్రైసిస్" అనే తన రచనలో రాజకీయ ఆర్థికవేత్త పరకాల ప్రభాకర్ పేర్కొన్న విధంగా) ఇది పలు విధాలుగా నేటి భారతదేశాన్ని సంగ్రహిస్తుంది. ప్రభాకర్ నిర్మొహమాటంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీని నిందిస్తూ, అసమర్థుడని అంటాడు. అధిక సంఖ్యలో ప్రజల్ని దారిద్ర్యరేఖకు దిగువకు నెట్టివేసిన పాలన పట్ల భావనా శక్తి లోపించిన వ్యక్తి అని కూడా అంటాడు. జూలై మాసాంతంలో తన రచనను ఆవిష్కరించేందుకు చెన్నైలో ఉన్న ప్రభాకర్ ఫ్రంట్‌లైన్ ప్రతినిధి ఆర్.కే.రాధాకష్ణన్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన సందర్భంలో, పౌరులందరి భాగస్వామ్యంతో కూడిన ప్రజాస్వామ్యం గురించి పునరుద్ఘాటిస్తూ... "చివరకు ప్రజలుగా మనమే నిందను స్వీకరించాలని" అంటాడు. ఆ ఇంటర్వ్యూ వివరాలు...


రాధాకృష్ణన్

ప్రశ్న: ప్రధాని మోడీ,హోం మంత్రి అమిత్ షాలు పోయినంత మాత్రాన సంక్షోభం సమసిపోదని మీ రచనలో పేర్కొన్నారు. మీరెందుకలా అంటున్నారు?

జవాబు: అనేక రాజకీయ,పౌర సమాజ వేదికలు, ఉద్భవిస్తున్న సవాళ్లను స్వీకరించడంలో విఫలం చెందాయి. నేటికి కూడా సంక్షోభం అనగానే, ఏం సంక్షోభం? రాష్ట్రపతి, ప్రజాస్వామ్యం, పార్లమెంట్ ఉన్నాయి, రాష్ట్రప్రభుత్వాలు పని చేస్తున్నాయని అనేక మంది ప్రజలనుకుంటున్నారు. నేనో విషయాన్ని చెప్తాను. సైన్యం హింసతో ప్రజాస్వామ్యం చచ్చిపోయే రోజులు పోయాయి. నేడు ఇది నెమ్మదిగా సంభవించే మరణం. సంస్థలు నెమ్మదిగా కనుమరుగవుతున్నాయని, లేదా పరిమితం చేయబడుతున్నాయనే విషయాన్ని ఆఖరికి సంస్థల నిర్వాహకులు కూడా గుర్తించలేక పోతున్నారు. ఇది పైకి కనిపించకుండా నెమ్మదిగా జరుగుతుంది, కానీ దాని ప్రభావం మాత్రం వాస్తవరూపంలో ఉంటుంది. ఇదే, సంక్షోభం. లౌకికవాదం దారుణంగా దెబ్బతిన్న పరిస్థితుల్లో ఉంది. మన ఆర్థిక వ్యవస్థ మందకొడిగా నడుస్తుంది. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు ఇంకేమాత్రం ఫెడరల్ స్ఫూర్తికి అనుగుణంగా ఉండవు. మన సామాజిక నిర్మాణం అస్తవ్యస్తంగా ఉంది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఉదారవాదం, బహుళత్వం, వైవిధ్యం లాంటి గణతంత్ర సూత్రాలకు మనం చాలా దూరం జరిగాము.

ఎలాంటి అర్థవంతమైన చర్చల్లేకుండానే బిల్లుల్ని ప్రవేశపెట్టి, ఆమోదిస్తున్నారు. బహుశా వ్యవసాయ చట్టాల్ని పది నిమిషాల్లో ఆమోదించారనుకుంటాను. పంజాబ్ ఎన్నికలకు ముందు ఆ చట్టాల్ని ఉపసంహరించు కున్నారు. వాటిని ఎందుకు ప్రవేశపెట్టారు, ఎందుకు ఉపసంహరించుకున్నారనే అంశాలపై ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన గానీ, చర్చ గానీ లేదు.

సామాజిక రంగంలో, కేవలం రహస్య కనుసైగలు మాత్రమే కాక, నరమేధం, ఆర్థిక వెలివేత, మూక దాడులు, హత్యల్ని ప్రేరేపించే బహిరంగ పిలుపులు కూడా ఉంటున్నాయి. మణిపూర్‌ను, ఆర్థిక వ్యవస్థను చూడండి. గడచిన ఆరేడు సంవత్సరాల్లో దాదాపు 100 లక్షల కోట్ల రూపాయల అప్పులయ్యాయి. యువత నిరుద్యోగం 23శాతంగా ఉంది. మనం లెబనాన్, సూడాన్ సరసన చేరాం. మొత్తంగా మానవ వనరుల ప్రయోజనాలు నిర్వీర్యమవుతున్నాయి.


ప్రశ్న: లాభార్థీ పథకాల గురించి మాట్లాడిన 'ద న్యూ బీజేపీ' రచయిత నళిన్ మెహతా వలె మీరు కూడా కొత్త బీజేపీ అని అంటున్నారు...

జవాబు: ముందుగా నేను 'లాభార్థీ' పై చిన్న వ్యాఖ్య చేస్తాను. "పేద ప్రజల్ని కొంచెం సంతోషపెట్టడానికి నేను మూడు సిలిండర్లు, ఐదు కిలోల గోధుమలు లేదా బియ్యం ఇస్తాను". కానీ ప్రభుత్వం పేదలకు మూడు సిలిండర్లు, ఒక మిత్రునికి మూడు విమానాశ్రయాలు, వేరొకరికి ఐదు ఓడరేవులను ఇస్తుంది. జనాభాలో దాదాపు 84శాతం మంది ప్రజలు నిజ ఆదాయాలు, కొనుగోలు శక్తిలో క్షీణతను చూస్తుంటే, దేశంలో బిలియనీర్ల సంఖ్య 125 నుండి 145కు పెరిగింది. "మన దేశంలో 145మంది బిలియనీర్లు ఉండడం మీకు గర్వకారణం కాదా" అని మన పాలకులు అనగలరు. ఆదాయాలు కుంచించుకు పోయిన ప్రజలు, మన దేశ జనాభాలో 84శాతం మంది ఉండడం ఇక్కడ మనం గమనించాలి కానీ, మన దేశానికి 145మంది బిలియనీర్లు ఉన్నారనేది ముఖ్యమైన విషయం కాదు. ఆర్థిక వ్యవస్థ పనితీరు ఆధారంగా ప్రభుత్వం ప్రజల వద్దకు వెళ్లడం లేదు కాబట్టి అది ఏ మాత్రం ఆందోళన చెందడం లేదు. ఆర్థిక వ్యవస్థ విషయానికి వచ్చేసరికి మన ప్రభుత్వం అస్థిరంగాను, అసమర్థం గానూ వ్యవహరిస్తుంది. కానీ, "నేను మందిరాన్ని నిర్మిస్తున్నాను, నేను ఆర్టికల్ 370ని రద్దు చేశాను, నేను వారికో గుణపాఠం నేర్పాను, వీరికొక గుణపాఠం నేర్పుతాను" అనే కథనాల్ని సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల చెవుల్లో గుసగుసలాడుతున్నారు. ఆర్థిక వ్యవస్థ, లేదా సాంఘిక సంక్షేమాల పనితీరుకు వారిని వారు జవాబుదారులుగా మార్చుకోవడం లేదు.

ప్రశ్న: కొత్త బీజేపీ గురించి మాట్లాడుతూ... ఈ తొమ్మిదేండ్లలో "ప్రధాన్ సేవక్" అనే పదబంధం స్థానంలోకి "విశ్వగురు" అనే పదబంధం ఎలా వచ్చిందో ప్రస్తావించారు. ఇది దేనిని సూచిస్తుంది?

జవాబు: మీరొకసారి 2014కు తిరిగి వెళితే, అభివృద్ధి(వికాస్), అవినీతిపై వ్యతిరేకత, ఉద్యోగాల కల్పన, నల్లధనాన్ని వెనక్కి తేవడం అనేవి బీజేపీకి ప్రధాన అంశాలుగా ఉండేవి.ఎన్నికల ప్రచార సమయంలో నాటి ప్రధానమంత్రి అభ్యర్థి ప్రచార ఉపన్యాసాల్లో పోటీ అనేది హిందువులు, ముస్లింల మధ్య కాదు, పోటీ ఒకవైపున హిందువులు ముస్లింల మధ్యన, మరోవైపున హిందువులు, అవినీతి, నిరుద్యోగం మధ్యనేనని అన్నాడు.

2016 తరువాత ప్రసంగం తీరు పూర్తిగా మారింది. ఆయన (మోడీ), టీం ఇండియా గురించి "ప్రధాన్ సేవక్" గురించి మాట్లాడేవారు. ప్రధానమంత్రులందరూ అందించిన సహాయ సహకారాలను గుర్తుచేసేవాడు. కానీ నేడు, టీం ఇండియా అంటే కేవలం ప్రధానమంత్రి మాత్రమే. ఇది స్పష్టమైన ఆలోచనతో వేసుకున్న ప్రణాళిక ప్రకారం జరుగుతున్నట్లు కనపడుతుంది. వారు ఈ రకమైన ప్రసంగాలతో వస్తారు. తమను తాము అంగీకారం అయ్యేటట్లు చేస్తారు, అధికారం సాధిస్తారు, ఆ తరువాత అక్కడున్న అసలు విషయానికి తెరతీస్తారు.



ప్రశ్న: నేటి మన దేశంలో జరుగుతున్న పరిణామాల గురించి మాట్లాడేటప్పుడు, మనం అటల్ బిహారీ వాజపేయి హయాంలోని ఉదారవాద విషపూరితాన్ని క్షమిస్తున్నామా లేక తక్కువ అంచనా వేస్తున్నామా?

జవాబు: ఇది చాలా సంక్లిష్టమైనది. రాజకీయ చర్చలో సంభవించిన ఒక నాటకీయ మార్పును మీకు చెప్తాను. ఎంతోకాలం కాదుగానీ, పదిహేను సంవత్సరాల క్రితం, బీజేపీతో సహా ప్రతీ ఒక్కరూ మేము లౌకికవాదులమని అనేవారు. "మేము కూడా లౌకికవాదులమే, కానీ మేము ఇతర పార్టీల వారివలె కుహనా లౌకికవాదులం కాదు, మేము స్వచ్ఛమైన లౌకికవాదులం. మేము ఎవర్నీ ప్రసన్నం చేసుకోం. ప్రతీఒక్కరినీ సమానంగా చూస్తాం" అని అనేవారు. రాజకీయ చర్చల కేంద్రం లౌకికవాదంగా మిగిలింది. కానీ ఈనాడు అలాంటి పరిస్థితి లేదు.

"నేను కూడా హిందువునే, కానీ వారి లాంటి హిందువును కాదు" అని నేడు ప్రతీ రాజకీయ పార్టీ, ప్రతీ రాజకీయ నాయకుడు అంటున్నారు. ఇలాంటి మాటలు చెప్పేందుకు ప్రతీ ఒక్కరినీ ఒత్తిడి చేసేంత దూరం ప్రయాణించింది ఈ రాజకీయ చర్చ. ఒక్కరిద్దరు నాయకుల వలన ఇంత పెద్ద మార్పు సంభవించలేదు కానీ, సంఘ్ పరివార్ దశాబ్దాల కాలం పాటు సాగించిన కృషి ఫలితంగానే ఈ మార్పు జరిగింది. ఓసారి గుర్తుచేసుకుంటే1989లో ఎన్నికల ప్రచారం అయోధ్య నుండే ప్రారంభించాలని రాజీవ్ గాంధీని ఒత్తిడి చేశారు. అక్కడి నుండి ఇంక వెనక్కి తిరిగి చూడలేదు. ఇప్పుడు విషం నెమ్మదిగా చాలా లోతుకు వ్యాపించింది. ఎంతగా అంటే, ఓ విద్యావేత్త కూడా మహాత్మాగాంధీకి వ్యతిరేకంగా బహిరంగంగా పేరుపెట్టి విమర్శించ గలడు. ఒక దశాబ్దం క్రితం ఇలా జరుగుతుందని ఊహించగలరా? హరిద్వార్‌లో లేదా ఇంకెక్కడైనా ఆర్థిక వెలివేత, జాతి ప్రక్షాళన, నరమేధానికి, నేడు ధర్మ సంసద్ పిలుపిస్తే, దానికి ప్రభుత్వంతో పాటు ఇలాంటి పిలుపులకు వ్యతిరేకంగా ఒక్కమాట మాట్లడని మంత్రులు, ప్రధానమంత్రి కూడా బాధ్యత వహించాలి. మూక దాడులు, మణిపూర్, రెజ్లర్ల నిరసనలకు ప్రభుత్వంలో ఏ ఒక్కరూ సంఘీభావాన్ని వ్యక్తం చేయలేదు.

ప్రశ్న: ప్రభుత్వానికి అతిపెద్ద సవాళ్లలో మహమ్మారి ఒకటి. ఇది అనేక పరస్పర విరుద్ధ ఆదేశాలు, సమస్యలు, మరణాలకు దారి తీసింది. ప్రభుత్వ అసమర్థతా? లేక రాజకీయ సంకల్పం లేకపోవడమా?

జవాబు: ప్రభుత్వ అసమర్థత.మహమ్మారి సష్టించిన పెనుప్రమాదాన్ని ప్రభుత్వం అంచనా వేయలేక పోయింది. నా రచనలో "ప్యాండెమిక్ లాగ్ బుక్" అనే పేరుతో ఒక అధ్యాయం ఉంది. మహమ్మారి అప్పటికే విజృంభించి, ప్రజలకు సోకుతుంది. కానీ ప్రభుత్వం దేశీయంగా వ్యాక్సిన్ తయారీదారులకు డబ్బు ఇవ్వడం లేదు. సుదీర్ఘ జాప్యం గురించి విదేశీ కంపెనీలతో చర్చలు జరపదు. తరువాత ఆక్సీజన్, పడకలు, వ్యాక్సీన్ల సరఫరా, డిమాండ్ మధ్య ఉన్న అంతరం గురించి కూడా ప్రభుత్వానికి తెలియదు. లాక్‌డౌన్ కాలంలో మేము మౌలిక సదుపాయాలను పెంచే చర్యల్ని తీసుకోలేదు.ఆర్థికంగా నష్టపోయాం. 27శాతం వృద్ధిరేటును సాధించాం.

లాక్‌డౌన్ సమయంలో వేల మంది ప్రజలు నడిచారు. ఏ నాగరిక సమాజమైనా ఇలాంటి విషయాన్ని అంగీకరించగలదా? అనేక మంది రోడ్ల పైన, రైలు పట్టాల మీద చనిపోయారు, శవాలు గంగా నదిలో తేలాయి. ఇది ఆనాటి పరిస్థితి. కానీ ప్రజల్ని ఆవహించిన ఒక రకమైన భావజాలం కారణంగా దేశంలో సాధారణంగానే స్తబ్దత ఏర్పడింది. మనమూ స్తబ్దంగా తయారయ్యాం.

సాధారణ రూపాన్ని అసాధారణమైనదిగా, అసాధారణ రూపాన్ని సాధారణమైనదిగా మార్చే కళను ఈ ప్రభుత్వం బాగా మెరుగు పర్చుకుంది. వ్యాక్సిన్‌లు వేయడం అనేది ప్రభుత్వాలకు సాధారణ విషయం. ఇది కొత్తేమీ కాదు. పోలియో వ్యాక్సిన్, ఇతర అనేక వ్యాక్సిన్‌లను ప్రభుత్వం ఉచితంగానే ఇస్తుంది. ఇప్పుడు వ్యాక్సిన్‌ల ధరల్లో తేడాలున్నాయి. ఇది, వివరణకు అవకాశం లేనిది. కానీ దీన్ని హేతుబద్ధమైనదిగా చూపుతూ, వ్యాక్సిన్లు ఇవ్వడాన్ని గొప్ప విషయంగా చెప్పుకున్నారు.

జీ20 నాయకత్వం ప్రతి సంవత్సరం ఒక దేశం నుండి మరొక దేశానికి వెళ్తుంది. అంతర్జాతీయ సమాజం ప్రజాస్వామ్య మాతకు ఈ గౌరవాన్ని ప్రదానం చేసిన విషయాన్ని మనం విశ్వసించాలని ఈ ప్రభుత్వం కోరుకుంటుంది. నీవు ప్రజాస్వామ్యానికి తల్లివి అయినప్పటికీ జీ20 అధ్యక్ష పదవి వచ్చే సంవత్సరానికి వేరే దేశానికి పోతుంది. కాబట్టి ఒక సాధారణ విషయం అసాధారణమైన విషయంగా కనిపించేట్లు చేస్తున్నారు. అల్లర్లు, మూకదాడులు సాధారణ విషయాలయ్యాయి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, గ్రామీణ బాధలు, భారీగా చేస్తున్న రుణాలు సాధారణమైనవిగా మారాయి.

ప్రశ్న: చివరగా, ఏమైనా ఆశ ఉందా? మీరు కాంగ్రెస్ గురించి చాలా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలు కలిసి ఆశనేమైనా చిగురింపచేస్తాయా? లేక ఆ బాధ్యత ప్రజలపై ఉందా?

జవాబు: ఆశ ఉంది. నేను ఈ మాట చెప్పడానికి కారణం ఏమంటే, బీజేపీ ఓ మహాశక్తిగా కనిపిస్తున్నప్పటికీ, దానికి కేవలం 38శాతం ఓట్లు మాత్రమే ఉన్నాయి. అది కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. అది ఓడిపోతుందని అనుకుంటున్నాను. కానీ ఓటమి అనివార్యం కాదు. అలాగని విజయం కూడా అనివార్యమేమీ కాదు. చరిత్రలో ఏదీ అనివార్యమని నేను విశ్వసించను. పౌరసమాజం, రాజకీయ వేదికలు దాని కోసం కృషి చేస్తూ, సవాల్ తీవ్రతను కూడా అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

కచ్చితమైన ఆశ ఉంది, కానీ ఆత్మసంతృప్తికి వ్యతిరేకంగా ప్రజల్ని హెచ్చరించాలనుకుంటున్నాను. ఒకవేళ 2024లో బీజేపీ అధికారం కోల్పోయినప్పటికీ, లోతుగా పాతుకుపోయిన ముప్పు మాత్రం విడిచిపోదు. భారత రాజకీయాల్లోకి ప్రవేశించిన విషం పూర్తిగా తీసివేయడానికి దశాబ్దం లేదా అంతకన్నా ఎక్కువ సమయం పట్టవచ్చు.

("ఫ్రంట్ లైన్" సౌజన్యంతో)

- అనువాదం:బోడపట్ల రవీందర్,9848412451

ప్రమాదకర బిల్లులకు పార్లమెంట్ ఆమోదం!

ప్రజలతో, పర్యావరణంతో ఎలాంటి సంబంధం లేకుండా ప్రయివేటు పెట్టుబడి దారులు జాతీయ వనరులను యథేచ్ఛగా దోపిడీ చేసుకోవడానికి అనుమతించిన విధానాన్నే కొనసాగిస్తూ, మోడీ ప్రభుత్వం రెండు బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, ఆమోదించింది. వీటివల్ల భవిష్యత్తులో తీవ్ర పర్యవసానాలు ఏర్పడే ప్రమాదముంది. అందులో ఒకటి అటవీ (సంరక్షణ) చట్టాన్ని (ఎఫ్‌సిఎ) సవరించడం కాగా, రెండవది గనులు, ఖనిజాలు (అభివద్ధి, నియంత్రణ) (ఎంఎండిఆర్) చట్టం. అడవులుగా పేర్కొనబడిన భూముల రిజర్వేషన్‌ను ఏకపక్షంగా తొలగించడాన్ని నివారించేందుకు 1980లో ఆమోదించబడిన అటవీ సంరక్షణ చట్టంలో కఠినమైన నిబంధనలు ఉన్నాయి. నిర్లక్ష్యపూరిత దోపిడీ నుండి అడవులను సంరక్షించుకోవాలన్నది దీని ఉద్దేశ్యం. అయితే ఆ తర్వాత 2006లో గిరిజన తెగలకు భూమి హక్కులు ఇవ్వడానికి, వారికి మౌలిక సౌకర్యాలు కల్పించడానికిగాను ఎఫ్ఆర్ఏగా తెలిసిన షెడ్యూల్డ్ తెగలు, ఇతర సాంప్రదాయ అటవీవాసుల (అటవీ హక్కుల చట్టం గుర్తింపు) చట్టం ద్వారా కొన్ని మినహాయింపులను చేర్చారు. రోడ్లు, రైల్వే లైన్లు, భద్రతాపరమైన సదుపాయాలు, రక్షణ శిబిరాలు, వైర్‌లెస్ స్టేషన్లు, వంతెనలు, కందకాలు, పైప్‌లైన్లు, జంతు ప్రదర్శన శాలలు, సఫారీలు, పర్యావరణ హితమైన పర్యాటక సదుపాయాల నిర్మాణం కోసం కొన్ని మినహాయింపులను ఇవ్వడం ద్వారా... ప్రస్తుతమున్న చట్టం యావత్ నియంత్రణా నిర్మాణాన్ని నిర్వీర్యం చేయడానికి, అడవుల నిర్వచనాన్ని నీరుగార్చడానికి... మోడీ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టింది.

అడవిగా నిర్వచించని ప్రాంతాలను 'డీమ్డ్ ఫారెస్ట్'గా పరిగణించాలని పేర్కొంటూ 1996లో సుప్రీంకోర్టు నిర్దేశించినట్లుగా అడవుల భావనను తిరిగి నిర్వచించింది. గ్రామసభలు, ఇతర పర్యవేక్షక కమిటీల సమ్మతిని, అంగీకారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని పేర్కొంటున్న ఎఫ్ఆర్ఎ నిబంధనలను ఈ బిల్లు పక్కనబెట్టింది. సమ్మతి తెలియచేయాల్సిన అంశాన్ని గిరిజన కమ్యూనిటీలకే వదిలిపెట్టడంతో తమ భూములను లాక్కోవడానికి వ్యతిరేకంగా వారు ఏమీ చేయలేని నిస్సహాయులవుతున్నారు. ఒక్క దెబ్బతో, అడవుల విధ్వంసానికి సిద్ధమవుతోంది. అంతేకాదు! అడవుల్లో నివాసమేర్పరచుకున్న వారు నిర్వాసితులు కానున్నారు. అటవీ భూములను స్వాధీనం చేసుకోవడానికి చట్టాల ద్వారా, సుప్రీం కోర్టు ఉత్తర్వుల ద్వారా విధించిన క్రమబద్ధీకరణ పరిమితులను వదిలించుకోవడానికి ఇదంతా జరిగిందన్నది సుస్పష్టం.

మోడీ ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో పర్యావరణ క్రమబద్ధీకరణ యంత్రాంగాన్ని అదేపనిగా ధ్వంసం చేస్తూ వచ్చింది. భవిష్యత్తులో జరిగే మార్పులు, ఏర్పడే పర్యవసానాలను దాని కొనసాగింపుగానే చూడాలి. గతంలో తీసుకున్న (గతంలో సవరణలుగా లేదా ఆఫీసు ఉత్తర్వులుగా ప్రవేశపెట్టిన) చర్యల్లో పర్యావరణ ప్రభావం అంచనా నిబంధనలు, కోస్తా ప్రాంత నియంత్రణలు తదితరాలు వున్నాయి. అటవీ సంరక్షణ చట్ట సవరణతో పాటుగా, ప్రభుత్వం జీవ వైవిధ్య చట్ట సవరణను కూడా ఇదే తరహాలో తీసుకువచ్చింది. ఈ చట్టం కింద జరిగే నేరాలను ఈ మార్పు నేరరహితం చేస్తుంది. 'క్రోడీకరించ బడిన సాంప్రదాయ విజ్ఞానం' నిర్వచనాన్ని మసకబారుస్తుంది. ఆయుష్ ప్రాక్టీషనర్లను చట్టపరిధి నుండి మినహాయిస్తుంది. ఇదంతా కలిసి కార్పొరేట్ ప్రయోజనాలకు ముఖ్యంగా కార్పొరేట్ ఔషధ సంస్థల ప్రయోజనాలకు అవసరమయ్యే రీతిలో అడవుల్లోని వృక్ష, జంతుజాలాన్ని అడ్డూ అదుపు లేకుండా దోచుకోవడానికి మార్గాన్ని సుగమం చేస్తుంది.

ఇక ఈ వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్ ఆమోదించిన రెండవ సవరణ చట్టం గనులు, ఖనిజాల క్రమబద్ధీకరణను నీరుగారుస్తుంది, మార్చేస్తుంది. వాస్తవానికి ఈ చట్టం పరిధిలో... ఖనిజాల అన్వేషణ క్రమం కొన్ని కఠినమైన పరిస్థితుల్లో మినహా తవ్వడం, డ్రిల్లింగ్ చేయడం వంటి విధ్వంసకర చర్యలను నిషేధిస్తుంది. అయితే, సవరణ తీసుకువచ్చిన తర్వాత,



ప్రాథమిక సర్వే క్రమంలో గుంటలు, కందకాలు తవ్వడం, డ్రిల్లింగ్ చేయడం, ఉపరితలంపైన తవ్వకాలు వంటివి అనుమతించబడ్డాయి. అటవీ ప్రాంతాల్లో ఈ తరహా అన్వేషణ ప్రాజెక్టులను ప్రారంభించేందుకు ఇకపై అటవీ అనుమతులు తప్పనిసరి కాదు.

మన దేశంలో ఖనిజ సంపద పెద్ద మొత్తంలో అటవీ ప్రాంతాల్లో వుందన్నది అందరికీ తెలిసిన విషయమే. ఇలా చట్టాల్లో మార్పులు తీసుకురావడంతో, ఏ కార్పొరేట్ సంస్థ అయినా అటవీ ప్రాంతం లేదా ఆ ప్రాంతంలో నివసించే ప్రజలతో సంబంధం లేకుండా పూర్తి స్థాయి విధ్వంసక అన్వేషణను ప్రారంభించవచ్చు. ఇందుకు సంబంధించి, ఎఫ్‌సిఎ, ఎంఎండిఆర్ ఈ రెండు సవరణ చట్టాల విలీనంతో స్పష్టమైంది. పైగా, ఏవో కొన్ని నిర్దిష్ట కేసుల్లో కేంద్ర ప్రభుత్వ ప్రమేయం ఉంటుంది మినహా సాధారణంగా గనుల హక్కుల వేలం అనేది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుంది. కానీ ఈ సవరించిన చట్టం లిథియం, కోబాల్ట్, నికెల్, పొటాష్, తగరం, ఫాస్ఫేట్ వంటి వ్యూహాత్మక ఖనిజాలకు సంబంధించి హక్కులను కేంద్రీకృతం చేసింది. అదనంగా బంగారం, వెండి, రాగి, తదితరాలతో సహా 29 ఖనిజాలకు ప్రత్యేక తవ్వకాల లైసెన్సులను జారీ చేసే అధికారాన్ని కొత్త చట్టం కేంద్ర ప్రభుత్వానికే కట్టబెట్టింది. ఆరు లోహాలు-లిథియం, బెరీలియం, నియోబియం, టైటానియం, టాంటాలమ్, జిర్కోనియమ్‌లను 'ఆటోమేటిక్ మినరల్స్' జాబితా నుండి తొలగించారు. వాటి కోసం గనుల తవ్వకాలు, అన్వేషణ చేపట్టేందుకు ప్రయివేటు సంస్థలను అనుమతించారు. ఖనిజాల సగటు అమ్మకం ధర (ఎఎస్‌పి) లెక్కింపు నుండి వివిధ సుంకాలు, లెవీలను (గనుల వెలుపల ధర) కొత్త ఎంఎండిఆర్ నిబంధనలు మినహాయిస్తున్నాయి. ప్రయివేటు పెట్టుబడులను ఆకర్షించేందుకు, అలాగే ఈ రోజుల్లో బాగా డిమాండ్ ఉన్న లిథియం వంటి లోహాలతో పాటూ సహజ వనరులను లాభదాయకమైన రీతిలో దోపిడీ చేసేందుకు వీలు కల్పించడమే ఈ కొత్త నిబంధనల ఉద్దేశ్యంగా ఉంది.

మోడీ ప్రభుత్వం నిస్సిగ్గుగా అనుసరించే ఈ కార్పొరేట్ అనుకూల వైఖరి, అన్ని విధానాల్లోనూ (పన్నుల్లో కోతలు, రాయితీలు ఇవ్వడం నుండి

మన దేశంలో ఖనిజ సంపద పెద్ద మొత్తంలో అటవీ ప్రాంతాల్లో వుందన్నది అందరికీ తెలిసిన విషయమే. ఇలా చట్టాల్లో మార్పులు తీసుకురావడంతో, ఏ కార్పొరేట్ సంస్థ అయినా అటవీ ప్రాంతం లేదా ఆ ప్రాంతంలో నివసించే ప్రజలతో సంబంధం లేకుండా పూర్తి స్థాయి విధ్వంసక అన్వేషణను ప్రారంభించవచ్చు. ఇందుకు సంబంధించి, ఎఫ్‌సిఎ, ఎంఎండిఆర్ ఈ రెండు సవరణ చట్టాల విలీనంతో స్పష్టమైంది. పైగా, ఏవో కొన్ని నిర్దిష్ట కేసుల్లో కేంద్ర ప్రభుత్వ ప్రమేయం ఉంటుంది మినహా సాధారణంగా గనుల హక్కుల వేలం అనేది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుంది. కానీ ఈ సవరించిన చట్టం లిథియం, కోబాల్ట్, నికెల్, పొటాష్, తగరం, ఫాస్ఫేట్ వంటి వ్యూహాత్మక ఖనిజాలకు సంబంధించి హక్కులను కేంద్రీకృతం చేసింది.

లాభాలు ఇబ్బడిముబ్బడిగా పెంచుకునేందుకు దోహదపడేలా... రక్షణాత్మక కార్మిక చట్టాలను నీరు గార్చడం వరకు) విస్తరిస్తోంది. అలాగే ప్రభుత్వ రంగ ఆస్తులు, మౌలిక సదుపాయాలను అప్పగించడం నుండి బొగ్గు తవ్వకాలు, అణు ఇంధనం వంటి వ్యూహాత్మక రంగాలకు ప్రయివేటు సంస్థలకు ద్వారాలు తెరవడం వరకు చివరకు రక్షణ రంగంలో కూడా దేశ విదేశాల నుండి ప్రయివేటు పెట్టుబడులను అనుమతించడం వరకు వ్యాప్తి చెందుతోంది. పర్యావరణ చట్టాలకు, నిబంధనలకు నిర్లక్ష్యంగా చేసిన మార్పులను ఇంత విస్తృతమైన చట్ర పరిధిలో చూడాల్సి ఉంది. పర్యావరణ పరిరక్షణ గురించి పైకి విపరీతమైన ఆందోళనను కనబరుస్తూ, వాతావరణ మార్పులపై పోరాడుతున్నామని చెప్పుకునే ఈ ప్రభుత్వం... వాస్తవానికి, ప్రజలను పణంగా పెట్టి మరింత పర్యావరణ విధ్వంసానికి దారితీసేలా దేశాన్ని నడిపిస్తోంది.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

మెయిల్ @ నవతెలంగాణ

ప్రకృతి విపత్తుకు కారకులెవరు!?

ఇటీవల కాలంలో హిమాలయ పర్వత శ్రేణులు కలిగిన రాష్ట్రాలు ప్రకృతి విపత్తులకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతున్నాయి. ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తరచూ భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరుచుకుపడటం చూస్తూనే ఉన్నాం. అనేక మంది ప్రాణాలు కోల్పోవడం, భవనాలు కూలిపోతూ ఆ ప్రాంత ప్రజలతో పాటు మొత్తం దేశం అంతా ఏమిటి ఈ బీభత్సం అంటూ ఆందోళనలో ఉంది. గతేడాది 'జోషిమఠం' సంఘటనలతో హడలిపోయి కొంచెం ఊరట కలుగుతున్న సమయంలో, నేడు ఈ భారీ వర్షాలు, వరదలతో ఆ ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. ప్రజలు తల్లడిల్లి పోతున్నారు. ఏమిటి తరచూ ఈ విపత్తులకు కారణం అని విశ్లేషణ చేస్తే "మానవ తప్పిదాలే" అని తెలుస్తోంది. ముఖ్యంగా ఆధునీకరణ, అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని ఇష్టం వచ్చినట్టు ధ్వంసం చేయడమే... పర్యాటకం పేరుతో పలు నిర్మాణాలు చేపట్టారు. కొండలు గుట్టలు ఇష్టారాజ్యంగా తవ్వి రోడ్లు నిర్మాణాలు చేపట్టారు. కొండ కోనల్లో మితిమీరిన భవనాలు, రిసార్ట్‌లు నిర్మిస్తున్నారు. అసలే అక్కడ ఉన్న భౌగోళిక పరిస్థితులు, నేల స్వరూపాలు మైదాన, పీఠభూములకు విభిన్నంగా ఉంటుంది. దీనిని పరిగణనలోకి తీసుకోకుండా, వ్యాపార దృక్పథంతో, డబ్బులు సంపాదించాలనే తపనతో పర్యావరణానికి, నిబంధనలకు విరుద్ధంగా అనేక తవ్వకాలు జరిపి, కొండలను తొలిచి, మైదానాలుగా మార్చి కట్టడాలు నిర్మించారు. దీంతో అసమతౌల్యం తరచూ ఏర్పడుతూ పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రకృతి వనరులు, మైనింగ్‌లో పెద్ద ఎత్తున కార్పొరేట్స్ ప్రవేశించారు. వీరికి అనుకూలమైన పద్ధతుల్లో చట్టాలు చేసే పాలకులు ఉండటం గమనార్హం. ప్రయివేటీకరణ, ఆధునీకరణ అభివృద్ధి పేరుతో అడవులను ధ్వంసం చేయడమే ఈ విపత్తులకు అసలు కారణమని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మేలు.

- రావు, సెల్: 6305682733

అనాథలను ఆదుకోవాలని...

'ఆదర్శాలు కలిగి ఉండటం, విలువలకు కట్టుబడి నడుచుకోవడం, ప్రజాసేవ చేయడం మా లక్ష్యం' అని చాలా మంది బాహాటంగా చెపుతారు. కాని ఆచరణలో వాటిని నిబద్ధతతో పాటించే వారు మచ్చుకు కొందరే. ఉదాహరణకు నీట్ ప్రవేశ ఫలితాలు వెలువడగానే కొంతమంది భావి వైద్య విద్యార్థులు తాము పేదలకు ఉచిత వైద్య సేవలందిస్తామని ప్రగల్భాలు పలుకుతారు. కాని ఆచరణలో డబ్బుకే ప్రాధాన్యతనిస్తారు. ఇలా ప్రతిరంగం గురించి చెప్పుకోవచ్చు. అయితే ఇందుకు భిన్నంగా ముందుకు సాగుతూ ఎందరికో స్ఫూర్తిదాయకంగాను, ఆదర్శవంతంగా నిలిచేవారు కూడా సమాజంలో అక్కడక్కడ తారసపడుతుంటారు. అప్పుడే వారి గొప్పతనం తెలుస్తుంది. తన నాలుగు నెలల జీతం అక్షరాల లక్ష రూపాయలు సీఎం కేసీఆర్ సమక్షంలో 'ముఖ్యమంత్రి సహాయనిధి'కి అందించిన జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తాండ్ర్యాల గ్రామానికి చెందిన రుద్రరచన అందరికి ఆదర్శప్రాయురాలు. తనలాంటి ఎందరో అనాథ అభాగ్యులను ఆదుకోవాలనే సదుద్దేశంతో తాను ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేసినట్లు ఆమె పేర్కొనడం ఆహ్వానించదగినది. మానవ సంబంధాలన్ని ఆర్థిక సంబంధాలుగా కొనసాగుతున్న నేటి రోజుల్లో ఆమె చేసిన దాతృత్వం ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. రుద్ర రచన చిన్నవయసులోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథగా అనేక కష్టాల కడగండ్లలో కొట్టుమిట్టాడారు. ఆమె చదువు సజావుగా సాగడానికి అనేక విషమ పరిస్థితులను అధిగమించారు. ఒక దశలో ఇంజనీరింగ్ కాలేజీ ఫీజులు, హాస్టల్ వసతి కోసం ఆమె అనేక అవస్థలు అధిగమించి చివరకు మంత్రి కేటీఆర్ సహాయంతో ఇంజనీరింగ్ విద్యని విజయవంతంగా పూర్తి చేసి ఐ.టి కంపెనీలో ఉన్నత ఉద్యోగాన్ని సాధించారు. తనలాగా ఎవరికి ఇబ్బంది రాకూడదని పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలనే దృఢ సంకల్పంతో ఆర్థికసాయంతో ముందుకు రావడం అభినందనీయం. ఇలాంటి వాళ్ల సమాజంలో చాలా అరుదు. వారు చెప్పేదానికి చేసేదానికి పొంతన ఉండదు. అందుకే రుద్రరచన నేటి యువతకు ఆదర్శం.

- జె.జె.సి.పి.బాబూరావు, సెల్:9493319690

'మద్యం' ఆదాయం కొల్లగొట్టేందుకేనా?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి మద్యం టెండర్లు, మద్యం అమ్మకాల ద్వారా రెట్టింపు ఆదాయాన్ని గడిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం ఈసారి ఏకంగా భవిష్యత్తు ఆదాయాన్ని కాజేయడానికి ముందస్తు నోటిఫికేషన్ ఇచ్చింది. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని నిరుద్యోగులు, ప్రతిపక్షాలు నెత్తి, నోరు బాదుకున్నా, ఆత్మహత్యలు చేసుకున్నా పట్టించుకోరు. ఇచ్చిన నోటిఫికేషన్ పరీక్ష నిర్వహణలో లోపాలు, పేపర్ లీకేజీలు, పేపర్లు అమ్ముకోవడంతో యువతకు ఎంతో నష్టం చేస్తున్నాయి. కేసీఆర్ మద్యం టెండర్లలో మాత్రం నాలుగు నెలలు ముందస్తుగా వెళ్లి నోటిఫికేషన్ ఇవ్వడానికి కారణమేంటి? తన పాలనలో డబ్బు కొరత ఏర్పడి ఇలాంటి ముందస్తు టెండర్లకు వెళ్తున్నట్టు తెలుస్తోంది. ఎన్నికల వేళ వివిధ పథకాల పేరుతో ప్రజలకు డబ్బు పంచి అధికారం చేపట్టాలనే కుయుక్తులతో ముందస్తు మద్యం టెండర్లకు పూనుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న రిటైల్ మద్యం షాపులకు నవంబర్ 30వరకు గడువు ఉంది. కొత్త దుకాణాల కోసం నవంబర్‌లో నోటిఫికేషన్ ఇచ్చి డిసెంబర్ ఒకటినుంచి కొత్త మద్యం దుకాణాల నిర్వహణకు లైసెన్స్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. సరిగ్గా అదే నవంబర్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికార గడువు కూడా ముగుస్తుంది. తెలంగాణలో ఎన్నికల నోటిఫికేషన్ కూడా నవంబర్ లో రానుంది. ఇలా ఎప్పుడైనా ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చినా, ఏదైనా ప్రకృతి వైపరిత్యాలు, కరోనా లాంటి పెద్ద సమస్యలు వచ్చినప్పుడు అప్పటికే ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్‌లను మూడు నెలలకు పొడిగించి, మద్యం టెండర్ల నోటిఫికేషన్‌ను రానున్న కాలంలో నిర్వహిస్తారు. కానీ మద్యం ఆదాయంపై కన్నేసిన ముఖ్యమంత్రి ముందుకు జరపాల్సిన టెండర్లను నాలుగు నెలలు ముందుగానే నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడం భవిష్యత్తు ఆదాయం కాజేసేందుకే కదా!

- సాయిని నరేందర్, సెల్: 9701916091

బెగ్గింగ్ మాఫియా గుట్టురట్టు

- వృద్ధులు, చిన్నారులతో భిక్షాటన
- జల్సాలు చేస్తున్న ప్రధాన నిందితులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో బెగ్గింగ్ మాఫియా గుట్టురట్టయింది. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, కేబీఆర్ పార్క్ వద్ద భిక్షం ఎత్తుకుంటున్న మొత్తం 23 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారితో ఆ పని చేయిస్తున్న వారిని అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నాటకలోని గుల్బర్గాకు చెందిన అనిల్ పవార్ బెగ్గింగ్ మాఫియాకు తెరతీశాడు. ఉపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చిన అనిల్ సులువుగా డబ్బులు సంపాదించాలని పథకం వేశాడు. మరికొంత మందితో కలిసి గ్రూపుగా ఏర్పాడ్డాడు. వృద్ధులు, చిన్నారులు, దివ్యాంగులను, ఒంటరి మహిళలను టార్గెట్ చేసుకుని వారికి మాయమాటలు చెప్పి పలు చౌరస్తాల్లో భిక్షాటన చేయిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, కేబీఆర్ పార్క్‌తోపాటు వివిధ కూడళ్లలో కలెక్షన్ పాయింట్లుగా ఎంచుకున్నారు. ప్రతి రోజూ వారి నుంచి రూ.4500 - రూ.6వేల వరకు సంపాదిస్తున్నారు. భిక్షాటన చేసే వారికి మాత్రం రోజుకు రూ.200 ఇస్తున్నారు. వచ్చిన డబ్బులతో నిందితులు జల్సాలు చేస్తున్నారు.

రాష్ట్రంలో అత్యంత మోసపోయింది దళితులే

కేసీఆర్ మోసాలపై ఉద్యమిద్దాం : మునిస్వామి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అత్యంత మోసపోయింది దళితులేనని కొల్హార్ ఎంపీ, ఎస్సీ మోర్చా ఇన్‌చార్జి మునిస్వామి అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఎస్సీ మోర్చా పదాధికారులు, జిల్లా ఇన్‌చార్జీలు, అధ్యక్షులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మోస పూరిత హామీలతో దళితులను కేవలం ఓటు బ్యాంకుగా కేసీఆర్ చూస్తు న్నారని విమర్శించారు. దళిత సీఎం, మూడెకరాల భూ పంపిణీ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇప్పుడు దళిత బంధు పేరుతో కొత్త మోసానికి తెరలేపారని విమర్శించారు. కేసీఆర్ మోసాలను ఎండగడుతూ దళితుల పక్షాన పోరాటం చేయాలని ఎస్సీ మోర్చా నాయకులకు పిలుపునిచ్చారు. సమావేశంలో ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి యస్.కుమార్, కార్యవర్గ సభ్యులు వేముల అశోక్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.మనోహర్‌రెడ్డి, నాయకులు కుమ్మరి శంకర్, క్రాంతి కిరణ్, బి. అంబేద్కర్, శ్రీను, అంజిబాబు, చంద్రశేఖర్, శివుడు, శివాజీ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

రేపు గద్దర్ సంస్మరణ సభ

హైదరాబాద్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజాయుద్ధనౌక, ప్రముఖ వాగ్గేయకారుడు గద్దర్ సంస్మరణ సభ వామపక్షాల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పది గంటలకు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనుంది. ఈ మేరకు సీపీఐ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సభలో సీపీఐ, సీపీఐ(ఎం), సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఎస్‌యూసీఐ(సీ), ఫార్వర్డ్‌బ్లాక్, ఆరెస్పీ, సీపీఐ (ఎంఎల్), సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, సీపీఐ ఎంఎల్ (జనశక్తి) పార్టీల రాష్ట్ర నాయకులు, అదే విధంగా ప్రముఖ సినీ దర్శకులు బి నర్సింగ్‌రావు, సినీ గేయరచయిత సుద్దాల అశోక్‌తేజ, గద్దర్ కుటుంబ సభ్యులు, వాగ్గేయకారుడు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ప్రముఖ కవి జయరాజ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, కళాకారులు, గద్దర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలంటూ సీపీఐ, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాలమల్లేష్, డిజి నర్సింహారావు కోరారు.

కలుపుగోలుతనం లేకనే బండిని తప్పించి ఉండొచ్చు

- సంక్షేమంలో ముందున్నది సీఎం కేసీఆరే
- ఇచ్చిన హామీలతోనే కేసీఆర్‌ను దెబ్బకొట్టొచ్చు : మురళీధర్‌రావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నేతలను కలుపుకుని పోవడంలో ఇబ్బంది ఉందనే దృష్టితోనే అధిష్టానం బండి సంజయ్‌ని పదవి నుంచి తప్పించి ఉండొచ్చని బీజేపీ జాతీయ నేత, మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు అభిప్రాయపడ్డారు. ఎన్నికలకు తక్కువ టైమున్న నేపథ్యంలో పార్టీలోకి పెద్ద తలలు వచ్చే అవకాశముందనీ, అలాంటి సమయంలో సీనియర్, జూనియర్ అని భేదాభిప్రాయాలు రావచ్చనే ఉద్దేశంతోనే బండిని మార్చి ఉండొచ్చని ఆయన చెప్పారు. తెలంగాణలో పార్టీ అధ్యక్షుడి మార్పు కారణంగా పార్టీ డ్యామేజీ అయింది అనడం కరెక్ట్ కాదన్నారు. ఎందుకు మార్చారు అనేది మార్చిన వాళ్లకు బాగా తెలుసునన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మధ్యప్రదేశ్ లో బీజేపీ, కాంగ్రెస్ తప్పితే మరో పార్టీ లేదన్నారు. కాంగ్రెస్ అసంతృప్తి నేతలు బీజేపీలో, బీజేపీ అసంతృప్తి నేతలు కాంగ్రెస్‌లో చేరుతారని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో రెండు పార్టీల మధ్య గట్టి పోటీ ఉన్నప్పటికీ కర్నాటకలో మాదిరిగా ఉండకపోవచ్చునన్నారు. చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌కు వ్యత్యాసం చాలా ఎక్కువ ఉంటుందని చెప్పారు. పాలిటిక్స్ ఒక బ్యూటీ అనీ, ఒకరి గురించి మరొకరు చెప్పటంతో అవతలి వారిని ఈజీగా స్టడీ చేయొచ్చని అభిప్రాయపడ్డారు. ఇక్కడ కేసీఆర్ లాగా.. అక్కడ శివరాజ్ సింగ్ చౌహాన్ ఉన్నారన్నారు. సంక్షేమంలో కేసీఆర్ ముందున్నారనీ, శివరాజ్ సింగ్ కూడా తమకు అలాగే అని చెప్పారు. కర్ణాటకలో లాగా మధ్యప్రదేశ్ లో కాంగ్రెస్ హామీలిచ్చినా అక్కడి ప్రజలు వారిని నమ్మరనీ, శివరాజ్ వాళ్లకంటే ఒకడుగు ముందే ఉండటమే దానికి కారణమని చెప్పారు. కమల్‌నాథ్ మంచి లీడరే అయినా సిద్ధరామయ్యలాగా మాస్ ఇమేజ్ లేదన్నారు. ఆయన మధ్యప్రదేశ్ వ్యక్తి కాదనీ, ఆయన పంజాబీ వ్యక్తి కావడం ప్రతికూలం చూపే అవకాశముందని చెప్పారు. కేసీఆర్‌ను వెల్ఫేర్ విషయంలో కొట్టలేమన్నారు. అలాగని ఆయన వెల్ఫేర్ పేరుతో ఎప్పుడూ గెలవలేరని స్పష్టం చేశారు. కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదనే అంశంతోనే ఆయన్ను దెబ్బ కొట్టగలగమన్నారు. హామీలు-అమలు మధ్య ఉన్న తేడాను హైలెట్ చేసి ఆయన్ను దెబ్బతీయొచ్చన్నారు. అలా చేయకుంటే ఓడించలేమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందనీ, రాష్ట్రంలోని 65 శాతమున్న యూత్ అండతో కేసీఆర్‌ను ఈజీగా కొట్టొచ్చన్నారు. యూత్ పొలిటికల్ గేమ్ చేంజర్లు అని నొక్కి చెప్పారు. యువత ఓటు ఎటు మొగ్గుచూపితే వారిదే విజయమన్నారు. అవినీతి చేసినోళ్లంతా జైలుకు పోవాల్సిందేననీ, అందుకే జైళ్లు కడుతున్నామని అన్నామని తెలిపారు. కేసీఆర్ ఇక్కడ ఫెయిల్ అవుతున్నాడు కాబట్టే దాన్ని కప్పిపుచ్చేందుకు జాతీయ పార్టీ అని కబుర్లు చెబుతున్నాడని విమర్శించారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు వంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్



ఫారం రేటు	రూ. 109
రిటైల్ (లైవ్)	రూ. 131
స్కిన్‌తో	రూ. 190
స్కిన్‌లెస్	రూ. 216

వ్యవసాయ కార్పొరేటీకరణకు కుట్ర

రిపోర్టర్స్ కలెక్టివ్ నివేదిక ఆధారంగా జేపీసీతో దర్యాప్తు చేపట్టాలి : ఏఐకేఎస్ డిమాండ్

న్యూఢిల్లీ : భారత దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరణ చేసేందుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జరుగుతున్న ప్రయత్నాలను విరమించుకోవాలని మోడీ ప్రభుత్వాన్ని అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) డిమాండ్ చేసింది. లేని పక్షంలో రైతాంగం నుంచి సమైక్య ప్రతిఘటనను ఎదుర్కొనాల్సి వుంటుందని స్పష్టం చేసింది. ఇప్పటివరకూ ఉన్న ప్రభుత్వ విధానాలన్నింటినీ ధ్వంసం చేసి, రైతాంగ వ్యతిరేక నిరంకుశ చట్టాలను తీసుకువచ్చేలా బడా వాణిజ్య సంస్థలు, వారికి సహకరించే ఎన్ఆర్ఐల చర్యలపై దర్యాప్తు చేసేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీని వేయాలని ఏఐకేఎస్ డిమాండ్ చేసింది. ఈ నల్ల చట్టాలను నిరసిస్తూ చారిత్రకంగా 380 రోజుల పాటు సాగిన పోరాటంలో 735మంది రైతులు అమరులయ్యారని తెలిపింది. ప్రధాని మోడీ, వారి ఆశ్రిత పక్షపాతులు ఈ విషయంలో చేతులు కడిగేసుకోలేరని విమర్శించింది. భారతీయ వ్యవసాయాన్ని కార్పొరేటీకరించడం ద్వారా రైతాంగాన్ని, వినియోగదారులను దోపిడీ చేసేందుకు మోడీ ప్రభుత్వం, నిటి ఆయోగ్, అదానీ నేతృత్వంలో ప్రముఖ కార్పొరేట్లు కలిసి పన్నిన నీచపుటెత్తుగడలను ఇటీవల రిపోర్టర్స్ కలెక్టివ్ జరిపిన దర్యాప్తు బట్టబయలు చేసింది. ప్రాముఖ్యత కలిగిన ఈ జర్నలిస్టుల దర్యాప్తును ఏఐకేఎస్ అభినందించింది. ఈ దర్యాప్తు వివరాలను రెండు భాగాలుగా విడుదల చేశారు.

బీజేపీకి మిత్రుడు, వ్యవసాయ రంగం, అందుకు సంబంధించిన అంశాలు, రంగాల గురించి ఎలాంటి అనుభవం, నైపుణ్యం లేని, సాఫ్ట్‌వేర్ బిజినెస్‌ను నిర్వహించే ఎన్ఆర్ఐ వ్యాపారవేత్త శరద్ మరాఠే వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరించే ఆలోచనలను ప్రమోట్ చేయడంలో ఎలా కీలక వ్యక్తిగా వ్యవహరించారో దర్యాప్తు మొదటి భాగం వివరించింది. మరాఠే దీనిపై ఒక కాన్సెప్ట్ నోట్‌ను సమర్పించారు. దాని ప్రాతిపదికన నిటి ఆయోగ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్)ను ఏర్పాటు చేసింది.. ఈ టాస్క్ ఫోర్స్‌కి నాయకత్వం వహించే అశోక్





దాల్వాయి రైతుల ఆదాయాలను రెట్టింపు చేసే మంత్రివర్గ కమిటీకి చైర్మెన్‌గా కూడా వుండడం ఆసక్తికరమైన అంశం. వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ వుంచడంపై ఆంక్షలను ఎత్తివేసేందుకు 2018 ఏప్రిల్‌లో ప్రభుత్వంతో గుత్తాధిపత్య సంస్థలు, ముఖ్యంగా అదానీ గ్రూపు ఎలా లాబీయింగ్ చేసిందో దర్యాప్తు రెండో భాగం వివరించింది.

మణిపూర్ ప్రజలకు న్యాయం చేయండి

(మొదటిపేజీ తరువాయి)

తెలియజేస్తున్నాయి. రాష్ట్రాన్ని సందర్శించి అక్కడి ప్రజలతో ముఖ్యంగా మహిళలతో మమేకమైన తరువాత మాత్రమే మణిపూర్‌లో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు' అని తెలిపారు.

నొప్పి, బాధలో రాష్ట్రం

'మణిపూర్ రాష్ట్రం బాధలో ఉంది. ఒకరికొకరు శాంతియుతంగా జీవించిన వర్గాల మధ్య విభేదాలు ఇప్పుడు తీవ్రస్థాయిలో ఉన్నాయి. రెండు వైపులా భయం, అపనమ్మకం, అనుమానాలు ఉన్నాయి. భౌగోళికంగా ఇది ఆయా వర్గాలు నివసించే రెండు ప్రాంతాల మధ్య జాతీయ సరిహద్దు వలె ప్రతిబింబిస్తుంది. ఎవరూ ఈ సరిహద్దును దాటడానికి అనుమతించబడరు. దాదాపు ఐదు వేల కాలనీలు, అనేక గ్రామాలు కాలి బూడిదయ్యాయి. ఇరు వర్గాలకు చెందిన వేలాది మంది ప్రజలు తమ ఇండ్లను విడిచిపెట్టి సహాయక శిబిరాల్లో ఉన్నారు. ఆదివాసీలు హింసాకాండను ఎదుర్కొన్నారు' అని పేర్కొన్నారు.

ఎలాంటి న్యాయం జరగక నిరాశ

'మణిపూర్‌లో అనాగరికమైన పరిస్థితి నెలకొంది. మేం కలుసుకున్న లైంగిక హింస బాధితులు గిరిజన యువతులు. వారి కుటుంబాలు వారిపై జరిగిన చెప్పలేని అకృత్యాలను వివరించాయి. ఇప్పటి వరకు ఎలాంటి న్యాయం జరగకపోవడంతో వారు నిరాశ చెందుతున్నారు. సుప్రీం కోర్టు జోక్యం దోహదపడుతుందని కొందరు అభిప్రాయపడ్డారు. అయితే, తక్షణ పరిష్కారం అవసరమైన కొన్ని సమస్యలు ఉన్నాయి.

ఉదాహరణకు, సామూహిక అత్యాచారానికి గురైన యువతి, ఆమె తల్లి, ఆమెను రక్షించే ప్రయత్నంలో కొడుకు, భర్త దారుణంగా చంపబడ్డారు. వారు కనీసం మార్చురీ లో ఉన్న తమ వారి మృతదేహాలను చూడాలనుకుం టున్నారని మాకు చెప్పారు. వారిని గౌరవప్రదమైన ఖననం చేయండి. మేము కలిసిన దాదాపు అన్ని గిరిజన కుటుంబాలు వారి కుటుంబ సభ్యులు హత్య కు గురయ్యారు. మృతదేహాలను చూడడానికి తహతహలాడుతున్నాయి. దయచేసి దీని ఆవశ్యకత ను ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగా మేము మిమ్మల్ని మనస్ఫూర్తిగా కోరుతున్నాం' అని విజ్ఞప్తి చేశారు.

ప్రజలను రక్షించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం

'ప్రజలను రక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలుసుకున్నాం. బీరెన్ సింగ్ ప్రభుత్వం నిష్క్రియాత్మకంగా వ్యవహరించడం, రాజ్యాంగ బాధ్యతల నుంచి తప్పుకోవడం మణిపూర్ ప్రజలకు ఆగ్రహం తెప్పించింది. ప్రభుత్వం, పరిపాలన వ్యవస్థ, పోలీసులు చేసిన నమ్మక ద్రోహం ప్రజల సామరస్యాన్ని, ఐక్యతను తీవ్రంగా దెబ్బతీసింది. రాజకీయ పరిష్కారం అత్యంత ముఖ్యమైన అవసరం. ముఖ్యమంత్రిని తొలగించడమే దీనికి మొదటి అడుగు అని ప్రజలు భావిస్తున్నారు' అని వివరించారు.

సహాయక శిబిరాల భయంకరమైన స్థితి

'మణిపూర్‌లోని 350 సహాయ శిబిరాల్లో 55 వేల మందికి పైగా బాధితులు ఉన్నారు. మూడు నెలల నుంచి ఎలాంటి పరిష్కారం కనిపించకపోవడంతో వారు ఈ సహాయక శిబిరాల్లోనే మకాం వేశారు. ఈ శిబిరాల్లో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్షాల వల్ల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. వారు తమ ఇళ్లకు తిరిగి వెళ్లగలరో లేదో వారికి తెలియదు. వృద్ధులు, చిన్నారులు, బాలింతలు, గర్భిణులు ఉన్నారు. ఈ శిబిరాల్లో సరైన సౌకర్యాలు లేవు. మరుగుదొడ్లలో తయారు అవుతున్నాయి. పురుషులు సహా సహాయక శిబిరాల్లో ఉన్న అందరితో తమ స్థలాన్ని పంచుకోవడానికి మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు. స్నానం చేయడం, బట్టలు మార్చుకోవడం, విశ్రాంతి కోసం పడుకోవడం మొదలైన సాధారణ రోజువారీ కార్యకలాపాలు పెద్దలతో సహా అందరి ముందు చేయాలి. వారి ఆత్మగౌరవాన్ని, గౌరవాన్ని దోపిడీకి గురవుతున్నారు. కొండ ప్రాంతాల్లో ఇప్పటికీ పిల్లలు బడి బయటే ఉన్నారు. ఆహారం, పోషకాహారం అందటం లేదు. ప్రజలు మూడు నెలలుగా పప్పు, అన్నం మాత్రమే తింటున్నారు' అని వివరించారు.

వందల కుటుంబాలు రోజుకు ఒక్కపూటే భోజనం

'ఈ సహాయక శిబిరాల్లో కాకుండా సొంత ఇండ్లలోనే ఉన్న సామాన్యులు కూడా ఈ ప్రతికూల పరిస్థితుల్లో తమ జీవితాలను ఎలా కొనసాగించాలో పూర్తిగా దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వారికి ఉద్యోగాలు లేవు. ఇతర జీవనోపాధి లేదు. డబ్బు లేదు. వందల కుటుంబాలు రోజుకు ఒక్కసారే భోజనం చేస్తున్నాయి. రేషన్ ధాన్యాలు నిలిచిపోయాయి. కోవిడ్ కాలంలో ప్రారంభించిన ఐదు కిలోల బియ్యం మాత్రమే ఇస్తున్నారు' అని తెలిపారు.

తక్షణమే పరిష్కరించాల్సిన కొన్ని సమస్యలు

'తక్షణమే పరిష్కరించాల్సిన కొన్ని సమస్యలు ఉన్నాయి. బాధితులకు న్యాయం చేయాలని, దోషులందరినీ తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. వీడియోలలో ఇప్పటికే గుర్తించబడిన వారిని కూడా అరెస్టు చేయలేదు. ఆస్తి దగ్ధం, దోపిడి విషయంలో ఇరువైపులా జరిగిన నష్టాలను సరైన అంచనా వేసి తగిన పరిహారం ఇవ్వాలి.

ఇళ్లు కాలిపోయిన వారందరికీ పునరావాస ప్రక్రియ చేపట్టాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలి. రేషన్ కోటాలను ఒక్కొక్కరికి పది కిలోలకు పెంచాలి. భారీ నిరుద్యోగం, తీవ్రమైన ఆదాయ నష్టం ఉన్నందున నగదు బదిలీలు తక్షణం చేయాలి. విద్యార్థులందరి విద్యను పున:ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి. వైద్య సదుపాయాలు క్షీణించిన గిరిజన ప్రాంతాలకు అత్యవసరంగా వైద్యులను పంపించాలి' అని కోరారు

భయం... కన్నీళ్లు

(మొదటిపేజీ తరువాయి)

ఉంటున్నారు. అల్లర్లు చెలరేగిన రాత్రి మే 3న జైదాన్ హమర్ యూత్ అసోసియేషన్ హాల్‌లో శిబిరం ప్రారంభమైంది. స్థానిక ఆరోగ్య కార్యకర్తల సంరక్షణలో ఇక్కడ తొమ్మిది మంది శిశువులు జన్మించారు. శిబిరాన్ని సందర్శించిన సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి నేతృత్వంలోని బృందంతో సహాయక సిబ్బంది మాట్లాడుతూ.. 'తల్లులు, శిశువులకు ఇంకా ఆస్పత్రి సాయం కూడా అందలేదన్నారు.

ఏ క్షణంలోనైనా దాడి జరుగుతుందన్న భయంతో ప్రాణాలను అరచేతలో పెట్టుకొని జీవిస్తున్నాం. శుక్రవారం మరో ముగ్గురు కుకీలు హత్యకు గురికావడంతో భయం మరింత పెరిగింది' అని తెలిపారు.

సీపీఐ(ఎం) త్రిపుర రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి, అస్సాం రాష్ట్ర కార్యదర్శి సుప్రకాష్ తాలుక్దార్, కేంద్ర కమిటీ సభ్యురాలు డెబ్లినా హెంబ్రామ్ కూడా సీతారాం ఏచూరితో పాటు శిబిరాలను సందర్శించారు. ఈ బృందం రాత్రి గవర్నర్ అనసూయ ఉయికేతో సమావేశమైంది.

మణిపూర్ లో పరిస్థితి ప్రమాదకరంగా ఉంది: సీతారాం ఏచూరి

మణిపూర్‌లో పరిస్థితి ప్రమాదకరంగా ఉందని, దేశ ఐక్యత కోసం దీనిని నియంత్రించాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. "తమ సంఘీభావం తెలిపేందుకు, మద్దతు ఇచ్చేందుకు వచ్చామన్నారు. మణిపూర్ సోదరి, సోదరులంతా ఇండియా కుటుంబంలో భాగమైన వారేనని, వారిని కలిసి ఓదార్చుతామన్నారు. భారతదేశం మీ వెంటే ఉందని వారికి చెబుతున్నాం. మణిపూర్ లో శాంతి, సాధారణ పరిస్థితి పునరుద్ధరించాలి' అన్నారు. మణిపూర్‌లో హింస చాలా కాలంగా కొనసాగుతోందని, దానిని కొనసాగనివ్వకూడదని అన్నారు. ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్‌ను బర్తరఫ్ చేయాలనే ప్రతిపక్షాల డిమాండ్‌ను ఆయన పునరుద్ఘాటించారు. 'రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ బీజేపీతో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉంది. కాబట్టి ఇక్కడి పరిస్థితులకు వారే పూర్తి బాధ్యత వహించాలి. సాధారణ స్థితిని పునరుద్ధరించడంలో సహాయం కోసం మా వంతుగా అవసరమైనది చేయడానికి మేము సిద్ధం. హింస చాలా కాలంగా కొనసాగుతోంది. ఇలాగే కొనసాగడానికి అనుమతించకూడదు" అని ఏచూరి అన్నారు. మణిపూర్‌లో పరిస్థితులకు ప్రభుత్వం, పరిపాలన వ్యవస్థ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి, ప్రభుత్వం ఎటువంటి నిర్మాణాత్మక చర్యలు చేపట్టలేదని, ఇది దురదష్టకరమని విమర్శించారు.

అన్‌మ్యాన్ కార్మికులను ఆర్టిజన్‌లుగా గుర్తించాలి

- సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి
- ఈనెల 24న ఎన్‌పీడీసీఎల్ ముందు మహాధర్నా : సీఐటీయూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ

ఎన్‌పీడీసీఎల్ పరిధిలో 2013 నుంచి అన్‌మ్యాన్ కార్మికులుగా పనిచేస్తున్న 1600 మందికి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, వారిని ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించాలని సీఐటీయూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన అన్‌మ్యాన్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్‌పీడీసీఎల్ కంపెనీ పరిధిలోని ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో 1600 మంది అన్‌మ్యాన్ కార్మికులు పనిచేస్తున్నారని చెప్పారు. వీరందరూ ఐటిఐ, డిప్లొమా పూర్తి చేసిన వారేనని, విద్యుత్ ఉద్యోగులు చిన్న, పెద్ద భేదం లేకుండా ప్రతి పనిలో అన్‌మ్యాన్ కార్మికులను ఉపయోగిస్తున్నారని అన్నారు. వీరితో స్తంభాలు ఎక్కడం, చెట్లు కొట్టడం, బిల్లుల రీడింగ్, డబ్బు బిల్లులు వసూలు , నాన్ స్లాబ్ మీటర్ రీడింగ్, 33/11 కేవీలలో సమస్యలను పరిష్కరించడం, ఫ్యూజులు వేయడం వంటి పనులు రాత్రీపగలు తేడా లేకుండా చేస్తున్నారన్నారు. వీరికి ఇచ్చే వేతనం తక్కువ.. చాకిరి మాత్రం ఎక్కువగా ఉందన్నారు. పనిచేసే సందర్భాల్లో అనేక మంది కార్మికులు ప్రమాదాల్లో చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. అన్‌మ్యాన్ కార్మికులను వెంటనే ఆర్టిజన్లుగా గుర్తించి.. విద్యుత్ సంస్థలో ఉన్న ఖాళీల్లో విద్యార్హతలను బట్టి వీరికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24న ఎన్పీడీసీఎల్ కార్యాలయం ముందు నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమానికి అన్‌మ్యాన్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి సర్దార్ సర్వాయి పాపన్న ప్రతీక

- బీఆర్ఎస్ సీనియర్ నేత దుర్గాప్రసాద్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న ప్రతీక అని బీఆర్ఎస్ సీనియర్ నేత దుర్గాప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం అంబర్‌పేట్ నియోజకవర్గంలోని అలీ కేఫ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ రెడ్డి మాట్లాడారు. సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పాపన్న నిర్వర్తించిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.

కుల, మతాలకు తావు లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాడటం గొప్ప విషయమని అన్నారు. విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతిఏటా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో అంబర్‌పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, లింగమ్ గౌడ్, మల్లేష్ గౌడ్, మహేందర్ గౌడ్, అవినాష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, ఎంఎస్ రెడ్డి, జమీల్, హబీబ్, రాఘవేందర్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు నేడు ఆర్థిక సాయం చెక్కులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ యువత స్వయం ఉపాధి కోసం వంద శాతం సబ్సిడితో అందిస్తున్న ఆర్థిక సాయం పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నేడు ప్రారంభించనున్నట్టు మైనారిటీ సంక్షేమ శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ లోని ఎల్‌బీ స్టేడియంలో ఉదయం 11.30కు లబ్దిదారులకు చెక్కుల పంపిణి కార్యక్రమం అధికారికంగా ప్రారంభ మవుతుందని పేర్కొన్నారు , అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో కూడా చెక్కుల పంపిణి కార్యక్రమం జరుగనున్నదని తెలిపారు.

పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాలు పూజిద్దాం

- పోస్టరావిష్కరణలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పర్యావరణ హితమైన మట్టి గణపతి విగ్రహాలను నెలకొల్పి పూజించాలని ప్రజలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి(టీఎస్‌పీసీబీ) ఆధ్వర్యంలో పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాలపై రూపొందించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణలో భాగంగా టీఎస్‌పీసీబీ పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను ఏటా పంపిణీ చేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కలర్స్, కెమికల్స్‌తో చేసిన విగ్రహాల కారణంగా పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యా నికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు కలిగించే పద్ధతులను పక్కనబెట్టి, పర్యావరణహిత గణపతులకు ప్రాధాన్యమిద్దామని పిలుపునిచ్చారు. సీనియర్ సోషల్ సైంటిస్ట్ ప్రసన్న కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు, అధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి

ఎయిర్‌పోర్ట్ మెట్రోరైలు, ఆర్ఆర్ఆర్

- జాతీయ రహదారులతో ఓఆర్ఆర్ అనుసంధానం : హైటెక్స్ ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో టీఎస్ఐఐసీ ఎమ్‌డీ నర్సింహ్మారెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'హైదరాబాద్ అన్ని రంగాల్లో చక్కగా రూపుదిద్దుకుంటోంది. హైదరాబాద్ మెట్రో రైలు ఏయిపోర్ట్ ప్రాజెక్టు వచ్చే నెలలో ప్రారంభం కానుంది. మన ఔటర్ రింగ్ రోడ్లను జాతీయ రహదారులతో అనుసంధానం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం కూడా నిర్ణయం తీసుకుంది. రెండు జాతీయ రహదారులు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి, నాగ్‌పూర్ నుంచి బెంగళూరు వరకు నగరం గుండా పోనున్నాయి. ఓఆర్ఆర్ పక్కన ప్రాంతీయ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) కూడా వస్తుంది. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో తెలంగాణ ప్రభుత్వం గొప్పగా వ్యవహరిస్తోంది' టీఎస్ఐఐసీ ఎమ్‌డీ వెంకట నర్సింహ్మారెడ్డి అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ మెషిన్ టూల్, ఇంజినీరింగ్ ఎక్స్‌పో(హిమ్‌టెక్స్2023)తో పాటు ఇండియా ప్రాసెస్ ఎక్స్‌పో, కాన్ఫరెన్స్(ఐపీఈసీ)ని నిర్వహిస్తోంది. ఈ జంట ప్రదర్శనలు ఆగస్టు 21 వరకు మూడు రోజులు పాటు కొనసాగను న్నాయి.వీటిని శుక్రవారం వెంకట నర్సింహ్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక ఆధిక్యత మరియు యంత్రాల తయారీ మరియు యంత్ర పరికరాల పరిశ్రమలో తాజా ఆవిష్కరణలు ప్రదర్శించబడు తున్నాయని అన్నారు. రెండు ఎక్స్‌పోల మధ్య 285 ఎగ్జిబిటర్లు 13 వేర్వేరు దేశాల నుంచి ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని తెలిపారు.

ఎల్‌అండ్‌టీ మెట్రోరైల్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధీర్ చిప్లుంకర్ మాట్లాడుతూ హైదరాబాద్ వృద్ధిలో తాము భాగమని చెప్పారు. ఎల్‌అండ్‌టీ హైదరాబాద్‌లో రూ.18,000 కోట్ల అతిపెద్ద పెట్టుబడి పెట్టింది అన్నారు. హైటెక్స్ బిజినెస్ హెడ్ శ్రీకాంత్ మాట్లాడుతూ సాంకేతిక ఔన్నత్యం, మెషినరీ తయారీ, మెషిన్ టూల్ పరిశ్రమలో సరికొత్త ఆవిష్కరణలు ప్రదర్శించబడుతున్నాయని తెలిపారు. స్మార్ట్ నగరాల మాదిరిగానే స్మార్ట్ వ్యక్తులు, యంత్రాలు, సాధనాలు కూడా స్మార్ట్, తెలివైనవిగా మారుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో మెషిన్ టూల్ పరిశ్రమ తెలివిగా, మరింత సులభంగా నెట్‌వర్క్ చేయబడిన, లోపాల్లేని యంత్రాలను ఉత్పత్తి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం, ఎంఎస్ఎంఈ, ఇండియన్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ప్లాంట్ ఇంజనీర్స్(ఐఐపీఈ), ప్రాసెస్ ప్లాంట్ అండ్ మెషినరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(పీపీఎంఏఐ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ ఇంజనీర్స్ (ఐఐసీహెచ్ఈ), ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ రోబో టిక్స్, ఆటోమేషన్(ఏఐసీఆర్ఏ), ఇండియా ఎలక్ట్రా నిక్స్ సెమీకండక్టర్ అసోసియేషన్ (ఏఈఎస్ఏ), ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణా ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్‌టీసీసీఐ), ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ (ఎఫ్ఈటీఎస్ఐఏ) వంటి సంస్థలతోపాటు తయారీదారుల సంఘాలు, అసోసియేషన్‌లు ఎక్స్‌పోకు మద్దతునిస్తున్నాయి.

ఆ సంఘటన కలిచివేసింది

- ఎల్బీనగర్ పోలీసు స్టేషన్ ఘటనపై నివేదిక కోరిన గవర్నర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో లంబాడ గిరిజన మహిళలపై జరిగిన దాడి తనను మనోవేదనకు గురిచేసిందని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఆ ఘటన గురించి మీడియా కథనాల ద్వారా తెలుసుకున్న గవర్నర్ తనకు 48 గంటల్లోనే నివేదిక కావాలని సీఎస్, డీజీపీ, రాచకొండ పోలీస్ కమిషనర్‌లను కోరింది. దీంతోపాటు బాధితురాలి ఇంటిని సందర్శించి, ఆమెకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని వెంటనే అందించాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రంగారెడ్డిజిల్లా శాఖను ఆదేశించారు.

ఈశాన్య ఢిల్లీ అల్లర్ల కేసులో ముగ్గురి విడుదల

- ఢిల్లీ కోర్టు ఆదేశాలు
- దర్యాప్తు అధికారి సాక్ష్యాధారాలు తారుమారు చేశారంటూ అనుమానం





న్యూఢిల్లీ : ఈశాన్య ఢిల్లీలో 2020లో జరిగిన అల్లర్లకు సంబంధించిన కేసులో ముగ్గురు వ్యక్తులను ఢిల్లీ కోర్టు విడుదల చేసింది. సాక్ష్యాధారాలను ఢిల్లీ పోలీసుల దర్యాప్తు అధికారి తారుమారు చేశారన్న అనుమానాలను కోర్టు వ్యక్తం చేసింది. ముందుగా నిర్ణయించిన విధంగా, యాంత్రికమైన పద్ధతిలో వారిపై చార్జిషీట్లు దాఖలు చేశారని పేర్కొంది. దర్యాప్తును మరోసారి సమీక్షించాలంటూ న్యాయమూర్తి ఈ విషయాన్ని ఢిల్లీ పోలీసులకే తిరిగి నివేదించారు. ఈశాన్య ప్రాంత అల్లర్లలో ప్రమేయం వుందంటూ అఖిల్ అహ్మద్ అలియాస్ పాపడ్, రాహిష్ ఖాన్, ఇర్షాద్‌లను అరెస్టు చేశారు. చట్టవిరుద్ధంగా వారు సమావేశమయ్యారని, విధ్వంసానికి పాల్పడ్డారని వారిపై అభియోగాలు మోపారు. వారిపై నమోదైన చార్జిషీట్లకు, ఆ తర్వాత చేసిన ప్రకటనలకు పొంతన కుదరడం లేదని, పైగా చార్జిషీట్లు సమగ్రంగా లేవని, అనేక లొసుగులు వున్నా యని కోర్టు కనుగొంది. ప్రాసి క్యూషన్ కేసులో లోపాలను మాఫీ చేసే ప్రయత్నం జరగా లని సూచించారు. 2020 ఫిబ్ర వరి 28న అసిస్టెంట్ సబ్ ఇన్ స్పెక్టర్ సిద్ధం చేసిన ఫిర్యాదు కాపీ ప్రాతిపదికన దయాల్పూర్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ తర్వాత, పలు వురు చేసిన ఫిర్యాదులన్నింటినీ దర్యాప్తు అధికారి ఈ కేసులో కలిపేశారని కోర్టు పేర్కొంది. 2020 జులై 14న ఆ ముగ్గురిపై చార్జిషీట్ దాఖలు చేశారు. డిసెంబరు 9న దాన్నే పరిగణనలోకి తీసుకున్నారు. తర్వాత మరికొన్ని పత్రాలు, తాజా స్టేట్‌మెంట్‌లతోపాటు 2022 ఫిబ్రవరి 15న రెండు అనుబంధ చార్జిషీట్లు దాఖలు చేశారు.

మైనారిటీ సంక్షేమంలో మనమే నెంబర్ వన్

మంత్రి హరీశ్‌రావు

- జహీరాబాద్ నుంచి భారీగా బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మైనారిటీ సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నదని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో హిందూ ముస్లిం ఐక్యతను పటిష్టం చేస్తూ, గంగా జమునా తహజీబ్‌ను కాపాడుతూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నామని అన్నారు. టిఎస్ఐడీసీ చైర్మెన్, బీఆర్ఎస్ పార్టీ నేత మహమ్మద్ తన్వీర్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముస్లిం మైనారిటీ నేతలు, కార్యకర్తలు శుక్రవారం మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిలో జహీరాబాద్ పట్టణ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ మొయిస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అక్బర్, మాజీ కౌన్సిలర్ ఫక్రుద్దీన్ సహా దాదాపు 200 మంది వివిధ పార్టీలకు చెందిన ముస్లిం మైనారిటీ నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిం, మైనార్టీలకు అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఉర్దూ భాషకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మైనారిటీల్లోని పేదలు, నిరుద్యోగులు సొంత వ్యాపారాల నిర్వహణ కోసం లక్ష రూపాయల ఉచిత గ్రాంటును అందచేయబోతున్నామని తెలిపారు.

కోటి మొక్కల నాటడమే లక్ష్యం

- సీఎస్ శాంతికుమారి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఈనెల 26న చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంఘాలు సహా అన్ని వర్గాలను భాగస్వామ్యం చేయాలని శుక్రవారం జిల్లా కలెక్టర్లతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. అదే సందర్భంలో సంక్షేమ పథకాల పురోగతిని కూడా సమీక్షించారు. గొర్రెల పంపిణీ, బీసీ, మైనారిటీలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం, గృహలక్ష్మి, దళిత బంధు, భూ పట్టాల పంపిణీ, సామాజిక భద్రతా పింఛనులు, కారుణ్య నియామకాలు, నోటరీ భూముల క్రమబద్ధీకరణ, వీఆర్ఓల క్రమబద్ధీకరణ తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్షించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా, పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బి. వెంకటేశం, ఎస్సీ అభివృద్ధి కార్యదర్శి రాహుల్ బొజ్జా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఒమర్ జలీల్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తదితరులు పాల్గొన్నారు.

'సుప్రీం'లో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కోర్టు ధిక్కరణ పిటీషన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ కోసం కోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటీషన్ దాఖలు చేసినట్టు జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టుల మ్యూచువల్ కో ఆపరేటివ్ హౌజింగ్ సొసైటీ వ్యవస్థాపక సభ్యులు పీవీ రమణారావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. పేట్ బషీరాబాద్‌లో 38 ఎకరాల భూమిని స్వాధీనం చేయాలని సుప్రీంకోర్టు చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదని పేర్కొన్నారు. 14 ఏండ్లుగా జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారనీ, రూ.12 కోట్ల 33 లక్షలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించామని వివరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమలు చేయాలని కోరారు.

బహుజనులపై కుట్రలను తిప్పికొడతాం..

ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-కల్చరల్

గ్లోబల్ ప్రచారం.. అనుచిత వ్యాఖ్యలతో బహుజనులను అణచివేసే కుట్రలు ఇంకా సాగవని, వాటిని తిప్పికొడతామని ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ప్రతిపక్ష నాయకులు ద్వేషంతో వృత్తి కులాల పట్ల వివక్షత చూపుతున్నారని, ఎన్నికల్లో వారికి వ్యతిరేకంగా అందరూ ప్రచారం చేయాలని చెప్పారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ రవీంద్రభారతి ప్రధాన వేదికపై సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నాటి దళిత బహుజన మహనీయులు సార్వాయి పాపన్న, దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ కొమరంభీమ్ వంటి వారి చరిత్ర మరుగుపడిందన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ చొరవతో వారి జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పాపన్న బహుజనులను సమీకరించి పాలకులను ఎదిరించి పోరాడిన యోధుడని చెప్పారు. వృత్తుల రీత్యా వేర్వేరుగా ఉన్నా బహుజనులంతా ఒక్కటేనన్నారు. కష్టపడి ఎదిగిన బహుజనులపై టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి విషం కక్కుతున్నారని విమర్శించారు. శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ మలి ఉద్యమంతో బహుజనుల నాయకులు, వీరుల చరిత్ర వెలుగులోకి వచ్చిందన్నారు. విశ్వవిద్యాలయంలోని విద్యావంతులు బహుజన నాయకులపై పరిశోధనలు చేసి వారి చరిత్రను ప్రచారం చేయాలని కోరారు. అధ్యక్షత వహించిన తెలంగాణ గీత కార్మికుల సహకార సంఘం చైర్మెన్ పల్లె రవి కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. ఛత్రపతి శివాజీ మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి కోటలు కట్టి పాలన చేశారని.. ఆయనకు వచ్చినంత పేరు నవాబ్‌ను, భూస్వాములని ఎదిరించి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకున్న పాపన్నగౌడ్‌కు రాకపోవటానికి కారణం ఏంటని ప్రశ్నించారు. బీసీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ.. పాపన్న గౌడ్ బహుజనుల ఐక్యత కోసం కృషి చేశారని, అదే ఐక్యతతో వృత్తి కులాలకు మేలు చేసే నాయకులను ఎన్నుకోవటం పాపన్నకు సరైన నివాళి అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, బీసి కమిషన్ సభ్యులు ఉపేంద్ర కిషోర్, వృత్తి కులాల నాయకులు పాల్గొన్నారు.



రవీంద్రభారతిలో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, తదితరులు



తాలిపేరుకు పెరిగిన వరద

16 గేట్లు ఒక అడుగు మేర ఎత్తి దిగువకు నీరు విడుదల

నవతెలంగాణ-చర్ల

రాష్ట్ర సరిహద్దు ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఆ నీరు తాలిపేరులో కలవడం వల్ల చర్ల మండల పరిధిలోని తాలిపేరు మధ్యతరగ ప్రాజెక్టుకు వరద ఉధృతి శుక్రవారం పెరిగింది. భారీగా పెరుగుతున్న వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడూ అంచనా వేస్తూ ముందస్తు జాగ్రత్త కోసం అధికారులు 16 గేట్లు ఒక అడుగు మేర ఎత్తి 11,505 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. రాత్రి 8 గంటల వరకు క్రమేపీ నీటి ఉధృతి తగ్గడంతో 11 గేట్లు ఎత్తి 5,500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ప్రాజెక్టు డీఈ తిరుపతి తెలిపారు.

లైంగిక వేధింపులు, దాడులను అరికట్టాలి

నిందితులను కఠినంగా శిక్షించాలి : ఐద్వా

- ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న లైంగిక దాడులను, వేధింపులను వెంటనే అరికట్టాలని ఐద్వా హైదరాబాద్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఏ.పద్మ కె.నాగలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐద్వా హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ గోల్కొండ ఎక్స్‌రోడ్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా నగర అధ్యక్షులు ఏ.పద్మ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో బాలికలపై లైంగిక వేధింపులపై ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎల్బీనగర్‌లో గిరిజన మహిళను లాకప్‌లో వేసి పోలీసులు తీవ్రంగా హింసించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లిలో మధ్యప్రదేశ్ నుంచి వలస వచ్చిన భవన నిర్మాణ కార్మిక కుటుంబానికి చెందిన బాలికపై సామూహిక లైంగిక దాడికి పాల్పడి ఆపై హత్య చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రోజూ ఏదోఒక చోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుండటంతో మహిళలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఎన్నో ఆందోళనలు చేసిన తర్వాత మహిళా కమిషన్‌ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మహిళా కమిషన్ ఏర్పాటైనా అనుకున్న తీరులో పనిచేయడం లేదన్నారు. మహిళలపై దాడులు పెరుగుతున్నా మహిళా కమిషన్ స్పందన కరువైందన్నారు. బాధితులను కలిసి వారికి న్యాయం చేద్దామన్న ఆలోచన కూడా చేయడం లేదని విమర్శించారు. మహిళలపై జరుగుతున్న సంఘటనలపై వెంటనే ప్రభుత్వం స్పందించాలని, సమగ్ర విచారణ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రాష్ట్రంలో జెండర్ సెన్సివిటీపై విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి సంస్థలో లైంగిక వేధింపులపై ఫిర్యాదు కమిటీలను ఏర్పాటు చేయాలని, రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీ.విమల, లక్ష్మీ పుష్ప, లావణ్య, మణెమ్మ, అనంతమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌పై సీఎం వైఖరి తెలపాలి

- రెండో ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్
- వివిధ రూపాల్లో రెండో ఏఎన్‌ఎంల నిరసన



నవతెలంగాణ- విలేకరులు

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేస్తామన్న సీఎం కేసీఆర్.. రెండో ఏఎన్‌ఎంల విషయంలో తన వైఖరిని స్పష్టం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండో ఏఎన్‌ఎంల సమ్మె కొనసాగుతోంది. అందులో భాగంగా.. తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సమ్మె శిబిరాన్ని భూపాల్ సందర్శించారు. అంతకుముందు ఏఎన్ఎలు ధర్నా చౌక్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ.. 2014 ముందు రాష్ట్ర ఉద్యమ నాయకుడిగా ఉన్న కేసీఆర్.. ఆనాడు కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానం ఆంధ్ర నాయకులు తెచ్చినదని, చంద్రబాబు తెచ్చిన ఈ విధానాలను 18 అడుగుల లోతులో పూడ్చి పెడతానని ప్రగల్భాలు పలికారని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు 20 ఏండ్ల సర్వీసు ఉన్న రెండో ఏఎన్‌ఎంలను పర్మినెంట్ చేయకుండా మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు రాయాలని చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంల సమ్మెలో భాగంగా తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నగర అధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంట్రాక్టు ఏఎన్‌ఎంలు అందరూ సమ్మెలోకి వెళ్లడంతో వైద్యారోగ్య శాఖలో ప్రభుత్వ కార్యక్రమాలు నిలిచిపోయాయన్నారు. కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్‌లో సీఐటీయూ కార్యాలయం నుంచి ప్రదర్శనగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు.

సంగారెడ్డి పట్టణంలో మూడో రోజున చేపట్టిన ఏఎన్‌ఎంల సమ్మెలో మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడారు. సిద్దిపేటలో జరుగుతున్న రెండో ఏఎన్‌ఏంల సమ్మెకు సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ మద్దతు తెలిపారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఏఎన్‌ఎంలు ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట రెండో ఏఎన్‌ఎంలు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించేంత వరకు పోరాటం ఆపేది లేదని వారు పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ నుంచి కుమురంభీం చౌక్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ ఏఎన్‌ఎంలు మానవహారంగా ఏర్పడ్డారు.

'మైనార్టీ బంధు'కు 11వేల దరఖాస్తులు

నేడు మొదటి విడత చెక్కుల పంపిణీ

- 497 మందికి ఆర్థిక సాయం
- మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా అందజేత
- ఈ నెలాఖరులోగా రెండో విడత..



నవతెలంగాణ-సిటీబ్యూరో

'మైనార్టీ బంధు' లబ్దిదారులకు చెక్కుల పంపిణీకి రంగం సిద్ధమైంది. నేడు మేడ్చల్ కలెక్టరేట్‌లో కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా చెక్కు లను అందజేయను న్నారు. మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా మొత్తం 11వేల దరఖాస్తులు అందాయి. మొదటి విడతలో 514 మంది లబ్ది దారులకు అందజేయాల్సి ఉండగా.. శనివారం 497 మందికి చెక్కులను పంపిణీ చేసి మిగతా 17 మందికి మరో రెండ్రోజుల్లో ఇవ్వనున్నారు. ఒక్కో లబ్దిదారునికి రూ.లక్ష చొప్పున రూ.4కోట్ల 97 లక్షలను పంపిణీ చేస్తారు. ఈ నెలాఖరులోగా రెండో విడతలో భాగంగా మరో 600 మందికి అందజేయనున్నట్టు అధికారులు చెప్పారు.

దళిత, బీసీ బంధు తరహాలో ఆర్థికంగా వెనుకబడిన మైనార్టీ వర్గాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'మైనార్టీ బంధు'కు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఈ పథకంలో భాగంగా 100శాతం సబ్సిడీతో రూ.లక్ష సాయం అందించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ పూర్తి కాగా.. ఆ తర్వాత లబ్ది దారుల ఎంపిక చేపట్టారు. జిల్లాలో 514 మంది లబ్దిదారులను మొదటి విడతకు ఎంపిక చేశారు. శనివారం మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.లక్ష చెక్కులను మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అందజేయనున్నారు.

> **ఏర్పాట్లు పూర్తి**
>
> మొదటి విడత 'మైనార్టీ బంధు' రూ.లక్ష సాయం చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశాం. నేడు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేస్తాం. త్వరలోనే రెండో దశ పంపిణీ కూడా చేపడుతాం. విడతల వారీగా లబ్దిదారులందరికీ అందజేసేందుకు కృషి చేస్తాం.
>
> **మహ్మద్ ఖాసీం, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా**

రెండో విడతలో భాగంగా ఒక్కో నియోజకవర్గంలో 120 మంది చొప్పున ఐదు నియోజకవర్గాల్లో 600 మందికి ఈ నెలాఖరులోగా అందజేయనున్నారు.

'మైనార్టీ బంధు' పథకానికి మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 11 వేల దరఖాస్తులు వచ్చాయి. అల్వాల్ జీహెచ్ఎంసీ పరిధిలో 26, మూసాపేట (బాలానగర్) జీహెచ్ఎంసీ పరిధిలో 46, కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ పరిధిలో 84, మల్కాజిగిరి జీహెచ్ఎంసీ పరిధిలో 60, కాప్రా జీహెచ్ఎంసీ పరిధిలో 32, ఉప్పల్ జీహెచ్ఎంసీ పరిధిలో 28, కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసీ పరిధిలో 103, జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 30, తూంకుంట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 3, బోడుప్పల్ 6, పీర్జాదిగూడ 8, నాగారం 2, దమ్మాయిగూడ 4, పోచారం 8, ఘట్‌కేసర్ పరిధిలో 4, నిజాంపేట పరిధిలో 12, దుండిగల్ గండిమైసమ్మ పరిధిలో 6, మేడ్చల్ 4, గుండ్ల పోచంపల్లి 6, కొంపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 6, శామిర్‌పేట మండల పరిధిలో 3, కీసర మండల పరిధిలో 4, ఘట్‌కేసర్ మండల పరిధిలో 4, మేడ్చల్ మండల పరిధిలో 4, మూడుచింతలపల్లి మండల పరిధిలో నలుగురు లబ్దిదారులను ఎంపిక చేశారు. మరో 17 మందికి రెండ్రోజుల్లో ఆర్థిక సాయం అందజేయనున్నారు. ఎన్నికల లోపే మొత్తం లబ్దిదారులకు ఆర్థిక సాయం అందించేలా సర్కార్ భావిస్తున్నట్టు సమాచారం.



ఆగస్టు 17న కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్న తెల్లం



(ఫైల్)

జులై 2న ప్రజాగర్జన సభలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్న తెల్లం వెంకట్రావ్

టిక్కెట్ ఇస్తే ఓకే..! లేదంటే షాకే..!!

ఎవరుంటారో.. ఎవరు పోతారో..?

- అయోమయంలో రాజకీయ పార్టీలు
- నేతల విశ్వసనీయతపై సందేహాలు
- అభివృద్ధి, కార్యకర్తల అభీష్టం ఉత్తిమాటలే..!
- పూటకో పార్టీ మార్పుపై విమర్శలు

శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు దూకుడు పెంచాయి. ఈ ఏడాది ఆరంభం నుంచే బలాబలాలు.. రాజకీయ సమీకరణాలపై దృష్టి సారించాయి. దీనిలో భాగంగా ఇటు నుంచి అటు, అటునుంచి ఇటు పార్టీల్లో నేతల చేరికలు ముమ్మరం అయ్యాయి. ఎన్నికలకు మరో మూడు నెలల మాత్రమే సమయం ఉండటంతో ఆశావహులు ఆయా పార్టీల్లో తమ అవకాశాలపై విశ్లేషణ చేసుకుంటున్నారు. టిక్కెట్ లభించే పరిస్థితి లేకుంటే మరో పార్టీలోకి జంప్ అయ్యేందుకు సిద్ధమవుతున్నారు. ఈ జంపింగ్ జపాంగ్‌ల సంఖ్య భవిష్యత్‌లో మరింతగా పెరిగే అవకాశం ఉందని విశ్లేషకుల అంచనా.

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

నేతలెవరైనా వారి పార్టీ మార్పు స్వీయప్రయోజనాల కోసమేనని సామాన్యులకు సైతం అర్థమవుతోంది. అయినా పార్టీ మారే క్రమంలో అభివృద్ధి లేదంటే కార్యకర్తల అభీష్టం.. సిద్ధాంతం అంటూ మాట్లాడటం పరిపాటిగా మారింది. తరచూ పార్టీలు మారుస్తున్న నేతలపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ప్రజాబలం లేని నేతలే ఇలా అడ్డగోలుగా పార్టీలు మారుస్తారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జులై 2వ తేదీన ఖమ్మంలో నిర్వహించిన కాంగ్రెస్ ప్రజాగర్జన సభలో రాహుల్‌గాంధీ సమక్షంలో పార్టీలో చేరిన పొంగులేటి శిబిరం నేతల్లో ఇద్దరు ముగ్గురు మినహా మిగిలిన వారెవరూ ప్రభావితం చేసే నాయకులు కాదని విమర్శకుల విశ్లేషణ. ఆ కోవలోకి చెందిన నేతల్లో డాక్టర్ తెల్లం వెంకట్రావు ఒకరని చెబుతున్నారు. ఇక మిగిలిన నేతల్లోనూ భద్రాద్రి జడ్పీ చైర్మెన్ కోరం కనకయ్య కూడా కాంగ్రెస్‌ను వీడతారనే వార్తలు వినిపించాయి. అయితే, కాంగ్రెస్ నుంచి తనను ఎదుర్కోలేకే అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులెవరినీ అసెంబ్లీ గేటు తాకనీయనని ప్రతినబూనిన పొంగులేటి శిబిరం ఆ దిశగానే పావులు కదుపుతోందని సమాచారం. టిక్కెట్ల విషయంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న అంతర్గత సర్వే విధానంతో తనకు పొంగులేటి సైతం టిక్కెట్ ఇప్పించలేరని నిర్ధారణకు వచ్చే వెంకట్రావు పార్టీ వీడినట్టు తెలుస్తోంది. అంతర్గత సర్వేలో ముందున్న నేతలకే టిక్కెట్ దక్కే అవకాశం ఉండటంతో పొంగులేటి శిబిరం నుంచి మరికొందరు నేతలు కూడా జారుకునే చాన్స్ ఉంది.

సతీమణుల చేతుల్లో పతుల భవితవ్యం..

బీఆర్ఎస్ కూడా కొందరు నేతలను ప్రలోభాలకు గురిచేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో సతీమణి నిర్ణయంపైనే కోరం కనకయ్య భవితవ్యం ఆధారపడి ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఒకవేళ ఆమె ప్రలోభాలకు గురైతే కోరం కూడా పార్టీ మారే అవకాశం ఉంది. సతీమణి కారణంగానే గత ఎన్నికల్లో పినపాక నుంచి పాయం వెంకటేశ్వర్లు ఓటమి పాలయ్యారనే ప్రచారం ఉంది. గత కొంతకాలంగా ఆమెను రాజకీయ వ్యవహారాలకు దూరంగా ఉంచుతున్నా నియోజకవర్గంలో పాయం గెలుపు అవకాశాలు మెరుగ్గా లేవని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన్ను అశ్వారావుపేట నుంచి పోటీ చేయించాలని పొంగులేటి భావిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే అక్కడ ఆశావహునిగా ఉన్న తాటి వెంకటేశ్వర్లును కాదని పాయంకు టిక్కెట్ ఇస్తారా? లేదా? అనే సందేహాలున్నాయి. కారణాలేవైనా పూటకో పార్టీ మార్చే నేతలపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. గత ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్, టీడీపీల తరఫున విజయం సాధించిన 9 మంది అభ్యర్థుల్లో భట్టి, పోడెం మాత్రమే కాంగ్రెస్‌ను వీడకుండా ఉన్నారు. మిగిలిన ఏడుగురు బీఆర్ఎస్‌లో చేరారు. రాబోయే ఎన్నికల్లో వీరిలో ఎందరిపై పార్టీ, ప్రజావిశ్వాసం ఉంటుందో చూడాల్సిందే.



ఆర్టీసీ బస్సు ఢీకొని ఆశా కార్యకర్త మృతి

రోడ్డుపై ఆశా కార్యకర్తల ఆందోళన

నవతెలంగాణ- రఘునాథపాలెం

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం కోయ వెంకయ్య బంజార వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆశా కార్యకర్త ప్రాణం కోల్పోయారు. మోటార్ సైకిల్‌పై వెళుతున్న మాలోతు విజయ(40) దంపతులను ఏన్కూర్ నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సుకోయ వెంకయ్య బంజార వద్ద ఢీకొట్టింది. బైక్‌పై వెనుక కూర్చున్న విజయ బస్సు వెనుక చక్రాల కిందపడ్డారు. తలపై నుంచి బస్సు వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందారు. గాయపడిన ఆమె భర్త రవిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. మృతురాలు విజయ కోయవెంకయ్య బంజారలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని సీఐటీయు ఆధ్వర్యంలో తోటి ఆశా కార్యకర్తలు, స్థానికులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. పోలీసులు సర్దిచెప్పడంతో విరమించారు.

రాష్ట్రంలో ఎగిరేది కాంగ్రెస్ జెండానే..

- రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తాం
- రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం : మహబూబాబాద్ పార్లమెంట్ పరిశీలకులు పరమేశ్వర్‌నాయక్, ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-ములుగు

రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని, తాము అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తామని మహబూబాబాద్ పార్లమెంట్ పరిశీలకులు, కర్ణాటక మాజీ మంత్రి పరమేశ్వర్‌నాయక్, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగులో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సమన్వయ సమావేశంలో వారు మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తూ నియంతృత్వ పోకడలతో ప్రజలను నట్టేట ముంచుతున్నారని అన్నారు. తెలంగాణ వస్తే బతుకులు మారుతాయి, మన బాధలు తీరుతాయని నమ్మిన ప్రజలను మోసం చేశారని, నియంతపాలన సాగిస్తూ మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు, రుణమాఫీ, ఉచిత కరెంటు ఇస్తామన్న హామీని ఎక్కడా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి రూ.4 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేస్తామని, ప్రతి పేదవాడికీ ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు ఇస్తామని చెప్పారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని, కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రవళిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, ఎల్‌డీఎంఆర్సీ కోఆర్డినేటర్ డాక్టర్ అనీల్, మర్కా విజయ్ కుమార్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, ప్రచార కమిటీ చైర్మెన్ పూజారి సురేందర్ బాబు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయిబ్‌ఖాన్, ఫిషర్‌మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, లీగల్‌సెల్, సమాచార హక్కు జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఇన్నోవా

జహీరాబాద్ సమీపంలో ప్రమాదం.. ఇద్దరు మృతి



నవతెలంగాణ-జహీరాబాద్

ఆగి ఉన్న లారీని ఇన్నోవా కారు ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటన శుక్రవారం ఉదయం సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ సమీపంలో జాతీయ రహదారి 65పై జరిగింది. జహీరాబాద్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కవిరాజ్, ఆయన మిత్రుడు ఎవరేశ్ ఇన్నోవా వాహనంలో శుక్రవారం ఉదయం హైదరాబాద్ వైపు వస్తున్నారు. అదే సమయంలో సాంకేతిక లోపంతో జాతీయ రహదారి-65పై లారీ ఆగింది. ఆ లారీని వెనకాల నుంచి ఇన్నోవా వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కవిరాజ్, ఎవరేశ్ అక్కడికక్కడే మృతిచెందారు. ఘటనా స్థలాన్ని జహీరాబాద్ డీఎస్పీ వి.రఘు, సీఐ బి.రాజు పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిర్వహించి వారి బంధువులకు అప్పగించారు. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

ఎస్ఎఫ్ఐ అధ్యయన యాత్ర ప్రారంభం



నవతెలంగాణ -ఎల్బీనగర్

సరూర్ నగర్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ అధ్యయన యాత్రను శుక్రవారం ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి ప్రకాష్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల లేక విద్యార్థులు అనేక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి విద్యా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయాన్ని అమలు చేయలేదని విమర్శించారు. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన గురుకులాలలో సరైన వసతుల్లేవ్ అని మండిపడ్డారు. కేజీబీవీ మోడల్ స్కూల్స్‌లో కనీస వసతులు, కేజీవీబీలో జూనియర్ కాలేజీలో లెక్చరర్స్ లేరని ఆరోపించారు.

కుష్టు వ్యాధి గ్రస్తులకు సరుకులు పంపిణీ



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ నాలుగో వార్డులోని శాంతినగర్ కాలనీకి చెందిన 100 మంది కుష్టు వ్యాధి సోకిన కుటుంబాలకు షేర్ ద విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతి విజేందర్ రెడ్డి నిత్యావసర సరుకులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తులకు ఖమ్మం జిల్లాకు చెందిన షేర్ ద విజన్స్ స్వచ్ఛంద సంస్థ చేయూతనిచ్చి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. అలాగే పేదలు నివాసం ఉండే కాలనీకి మౌలిక సదుపాయాల కల్పన కోసం నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేర్ ద విజన్ సంస్థ ప్రెసిడెంట్ నారాయణ, ట్రెజరర్ పాలు సద్గుణ రావు, సుధీర్ బాబు, సొసైటీ ఆఫ్ ద లెప్రెసి ఎఫెక్ట్ పర్సన్స్ సంస్థకు సంబంధించిన నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఆశీర్వాదంతోనే నియోజకవర్గం అభివృద్ధి



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతోనే మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ డివిజన్ పరిధిలో రూ.66 లక్షల నిధులతో చేపట్టిన పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయల నిధు లను మంజూరు చేశారని కొనియాడారు. ప్రతి పక్ష పార్టీల నేతలు వ్యక్తిగత దూషణలు చేసినా అన్ని డివిజన్ల అభివృద్ధే లక్ష్యంగా మరింత ముందుకు దూసుకుపోతున్నామని వివరించారు. ఇన్ని అభివృద్ధి పనులు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల విజయలక్ష్మి రవీందర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో క్రీడాకారులకు అధిక ప్రాధాన్యత

- ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ - నాగోల్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో స్పోర్ట్స్, క్రీడాకారులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. హైదరాబాద్‌లోని కన్య శాంతి వనంలో శ్రీ కె. పని రావు మెమోరియల్, రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన తొమ్మిదవ తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బ్యాట్మింటన్ ఛాంపియన్ షిప్స్- బాయ్స్ అండ్ గర్ల్స్ నేషనల్ సెలక్షన్ కార్యక్రమాన్ని శుక్రవారం బండి రమేష్‌తో కలిసి ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ (ఆర్ఆర్డీబీఏ) ప్రెసిడెంట్‌గా పుల్లెంల గోపిచంద్, వైస్ చైర్మన్‌గా ఉప్పల శ్రీనివాస్ గుప్త వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో స్పోర్ట్స్ స్టేడియాల నిర్మాణం, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు కూడా ఇస్తున్నారని పేర్కొన్నారు. పుల్లెంల గోపీచంద్,పీవీ సింధులను స్ఫూర్తిగా తీసుకొని బ్యాడ్మింటన్‌లో రాణించి, మన తెలం గాణకు, సీఎం కేసీఆర్‌కు పేరు తీసుకొనిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బ్యాట్మెంటన్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, కోశాధికారి బాబు, కుమార్, రంగారెడ్డి డిస్ట్ బ్యాడ్ మెన్షన్ సభ్యులు, రెయిన్‌బో స్కై టీమ్ సభ్యులు, లక్ష్మన్, సత్య, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ అభివృద్ధికి అందరూ సహకరించాలి



- మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్

నవతెలంగాణ - మీర్ పేట్

కార్పొరేషన్ అభివృద్ధికి అందరూ సహకరించాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ కోరారు. శుక్రవారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశాన్ని మేయర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేటర్లు తమ తమ డివిజన్ల పరిధిలోని సమస్యలు, పనులు అత్యవసరంగా పరిష్కరించేందుకు ప్రాధాన్యత క్రమంలో రాసి కమిషనర్ కు పత్రం ఇవ్వాలని సూచించారు. స్వచ్ఛ మీర్‌పేట్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నామని..దానికి అందరూ సహకారం అందించాలని కోరారు. అనంతరం పలు పనుల తీర్మానాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధనరెడ్డి, నగర పాలక సంస్థ అధికారులు కమిషనర్ ఎ.వాణి రెడ్డి, ఎస్ఈ ఆంజనేయ ప్రసాద్, డీఈఈ గోపీనాథ్, ఏఈఈ శ్రీనివాసులు, మేనేజర్ ఎన్ వెంకట్ రెడ్డి, ఆర్ వో ఆంజన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, నగరపాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాగింగ్ నేరం



- సీనియర్స్ అహంతో చేసే వికృత క్రీడ
- విద్యార్థులు కెరీర్‌పై దృష్టి పెట్టాలి
- వెస్ట్‌జోన్ డీసీపీ జోయల్ డేవిస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ర్యాగింగ్ నేరం అని వెస్ట్ జోన్ డీసీపీ జోయల్ డేవిస్ అన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆదేశాల అనుసరించి నిమ్స్‌లో వారం రోజులు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం నిర్వహించిన ర్యాగింగ్ వ్యతిరేక అవగాహనా సదస్సుకు జోయల్ డేవిస్ ముఖ్య అతిథిగా హాజరై నిజాం వైద్య విజ్ఞాన సంస్థ అనుబంధ కళాశాలల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ర్యాగింగ్ కొంత మంది విద్యార్థులైన సీనియర్స్ అనే అహంతో చేసే వికత క్రీడ అన్నారు. ఈ ర్యాగింగ్ వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయన్నారు. విద్యార్థులు ర్యాగింగ్‌పై కాకుండా తమ కెరీర్‌పై దష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు. ర్యాగింగ్ పాల్పడడం వల్ల వారి ఉజ్వల భవిషత్ కోల్పోవడంతోపాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప మాట్లాడుతూ 36 ఏండ్లుగా నిమ్స్‌లో ఎలాంటి ర్యాగింగ్ సంబంధ కేసులు నమోదు కాలేదని, నిమ్స్ క్యాంపస్ ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్‌గా అభివర్ణించారు. నిమ్స్ భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శించే విశ్వ విద్యాలయం అని, రోగులకు సేవలు చేసే ఆరోగ్యాలయం అని, ఇందులో చదువుకునే విద్యార్థులు సేవా భావంతో పని చేస్తారని తెలిపారు. ఎలాంటి వికత చేష్టలకు తావు ఇవ్వరని, అలాంటి అవకాశం లేదన్నారు. ముస్ముందు విద్యార్థులు ఎలాంటి వికత పోకడలకు పోవద్దని ఉద్బోధించారు. విద్యార్థులు వారి రోజు వారి అభ్యసనంలో ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వారి వారి ప్రిన్సిపాల్స్ దష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా పంజాగుట్ట ఏసీపీ మోహన కుమార్ ర్యాగింగ్‌కు పాల్పడితే జరుగబోయే పరిణామాలు, వివిధ సెక్షన్లు, శిక్షల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డీన్ డాక్టర్ లీజా రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, అసోసియేట్ డీన్ సాయి సతీష్, ఫీజియోథెరఫీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రవణ్, వైద్య అనుబంధ వత్తి విజ్ఞాన కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ద్రాక్షాయని, అనుబంధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో అడుగులేస్తేనే విజయం



- బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం

నవతెలంగాణ - ధూల్ పేట్

అనవసర భయాలు వదిలేసి ఆత్మ స్థైర్యంతో ముందుకు అడుగులు వేస్తేనే విజయం సాధ్యమని బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం అన్నారు. బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సిటీ కళాశాలలో ఏర్పాటైన సివిల్ సర్వీసెస్ ఫౌండేషన్ కోర్సు ప్రారంభ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ బలాలను, బలహీనతలను, అవకాశాలను, అడ్డంకులను విశ్లేషించుకుని తగిన ప్రణాళికను రచిస్తే విజయం సాధించగలరని సూచించారు. రాష్ట్రంలో విజయవంతంగా బీసీ స్టడీ సర్కిల్ సెంటర్ ను నిర్వహించిన సిటీ కళాశాల విద్యార్థుల కోసం ఉన్నత విదేశీ విద్యానిధి సెంటర్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. కళాశాల లైబ్రరీని కూడా సందర్శించి ఉత్తమంగా తీర్చిదిద్దుతున్నందుకు అభినందనలు తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ మాట్లాడుతూ.. బీసీ స్టడీ సర్కిల్ సెంటర్ ద్వారా 300 మందికి పైగా అభ్యర్థులకు గ్రూప్స్‌కు కోచింగ్ ఇచ్చామని తెలిపారు. ఇప్పుడు తమ కళాశాల విద్యార్థుల కోసం సివిల్ సర్వీసెస్ ఫౌండేషన్ కోర్సు బీసీ స్టడీ ఉచితంగా అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, కోర్సు కో ఆర్డినేటర్ బాలకృష్ణ, డాక్టర్ విప్లవ దత్ శుక్లా, డాక్టర్ జె.నీరజ, డాక్టర్ పద్మ అనురాధ, డాక్టర్ యాదయ్య, శాంతి, డాక్టర్ ఆనంద్, డాక్టర్ రవి కుమార్ స్టడీ సర్కిల్ ఫాకల్టీ పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ - మీర్ పేట్

మహనీయుల జీవితాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మీర్‌పేట్, జిల్లెలగూడ గౌడ సంఘం ఆధ్వర్యంలో జిల్లెలగూడ సందే చెరువు కట్టపై ఏర్పాటు చేసిన బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని శుక్రవారం మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ అన్ని కులాలు, మతాలను సమానంగా ఆదరిస్తున్నారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో గీత వృత్తిని ప్రోత్స హించడానికి ప్రభుత్వ స్థలాలలో చెట్ల పెంపకానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అదేవిధంగా రైతన్నల లాగే, గౌడన్నలకు కూడా రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని సీఎం కేసీఆర్ కల్పించారని చెప్పారు. నాడు భయం భయంగా ప్రభుత్వాల ఆంక్షల మధ్య కల్లు అమ్ముకునేవారని.. నేడు నగరం నడి బొడ్డున నీరా కేఫ్‌లు పెట్టి సీఎం కేసీఆర్ అండగా ఉంటున్నారని గుర్తుచేశారు. బీసీల్లోని కుల, చేతి వృత్తుల వారికి ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, గౌడ సంఘం నాయకులు మాజీ సర్పంచ్ పల్లె పాండు గౌడ్, దిండు భుపేష్ గౌడ్, అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్, పల్లె జంగయ్య గౌడ్, ఉయ్యాల నవీన్ గౌడ్, కిరణ్ గౌడ్, రవి గౌడ్, స్థానిక కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆ ర్ఎస్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

చైతన్యపురి :



ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ గౌడ్ యువకుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ నగర్ మెయిన్ రోడ్ హనుమాన్ దేవాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బహుజన కులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించిన మహా నాయకుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిద్దగోని వెంకటేష్ గౌడ్, రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, సుర్వి శేఖర్ గౌడ్, బి.మహేష్ గౌడ్, యాదగిరి, శివకుమార్, నందగిరి దినేష్ గౌడ్, శివకుమార్ గౌడ్, మహేష్ గౌడ్, కిట్టు, లింగస్వామి, శంకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

'బహుజన రాజ్యం ఏర్పాటే నిజమైన నివాళి'



అబ్దుల్లాపూర్ మెట్ :

బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేయడమే సర్దారు సర్వాయి పాపన్నగౌడ్‌కు నిజమైన నివాళి అని బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ఇంచార్జి గ్యార మల్లేష్ అన్నారు. శుక్రవారం బీఎస్పీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్యార మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 353 సంవత్సరాల కిందటే బహుజన రాజ్యాధికార బాటలు వేసిన బహుజన ముద్దుబిడ్డ, మొదటి బహుజన చక్రవర్తి సర్దారు సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. 12మందితో మొదలైన తన పోరాటం 12వేల సైన్యాన్ని తయారు చేసి భూస్వామ్య దొరల, మొఘలుల ఆరాచకాలను చీల్చి వాళ్ళ గడీలను ధ్వంసం చేసి.. గోల్కొండ కోట లాంటి 21 కోటలను స్వాధీనం చేసుకున్నారని వివరించారు. సబ్బండ వర్గాలను కలుపుకొని గొరిల్లా యుద్ధం చేసిన మహాయోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోళ్ల గణేష్ ముదిరాజ్, గ్యార జగన్, పళ్ళాటి రాములు, చెరుకూరి రాజు గోపగళ్ల దాస్, యంజాల ప్రహ్లాద్ ఎర్ర కార్తిక్, హనుమాండ్ల కిష్టయ్య, మచ్చ మహేందర్, పెద్ద ముత్తని గణేష్, లాలాగారి మణి, గుండె శ్రీనివాస్, బంగారి మైసయ్య, మహేందర్, జనార్ధన్, నల్ల పరమేష్, కడారి సుధాకర్, నర్సింహా, చాగంటి యేసు, బంటి, శివ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

హస్తినాపురం :



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను హస్తినాపురం డివిజన్ భూపేష్ గుప్తా నగర్ గౌడ సంఘం నాయకులు ఎరుకల మల్లేష్ గౌడ్, గోపగోని యాదయ్య గౌడ్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, బీఎన్‌రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దొని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్ గౌడ్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నారగోని శ్రీనివాస్ యాదవ్, బొంగు మహేష్ గౌడ్, రాజు గౌడ్, మాధగోని రాజేష్ గౌడ్, ఎరుకల శేఖర్ గౌడ్, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన



నవతెలంగాణ - బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో 15వ డివిజన్‌లో బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి శుక్రవారం స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి మేయర్ పారిజాత నర్సింహారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నేటి సమాజంలోని ప్రజలకు సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు దైవ భక్తి కూడా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, జైహింద్ మనోహర్, పి.సుదర్శన్ రెడ్డి, రాళ్ల గుడెం శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గుండోజి రఘునందన్ చారి, నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, కళ్లెం ఎల్లా రెడ్డి, అతపురం శ్రీనివాస్ రెడ్డి, సురేష్, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, అరవింద్ గౌడ్, బంగారు మైసమ్మ తల్లి ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ డివిజన్ కమిటీ అధ్యక్షుడిగా సిరూర్ బాల్ రాజ్



నవతెలంగాణ - మీర్ పేట్

మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా సిరూర్ బాల్ రాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యనిర్వాహక అధ్యక్షులుగా ప్రభాకర్ రావు, పీవీఆర్ కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీధర్ రావు, పంద్రయ్య, విజయ్ కుమార్, దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వర్ రావులతోపాటు 22మందితో కమిటీ సభ్యులను శుక్రవారం ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో డివిజన్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి డివిజన్ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు.

అధికార పార్టీ కార్పొరేటర్లకే నిధుల కేటాయింపులు



గతంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

- కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్

నవతెలంగాణ - మీర్ పేట్

అధికార పార్టీ బీఆర్ఎస్ కార్పొరేటర్లకు మాత్రమే నిధులు కేటాయించడం అన్యాయం అని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 36వ డివిజన్ కార్పొరేటర్, మహేశ్వరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం జరిగిన పాలక వర్గం సమావేశంలో కేవలం అధికార బీఆర్ఎస్ కార్పొరేటర్లకు మాత్రమే నిధులు కేటాయించి తీర్మానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50కోట్ల రూపాయల నిధులను కేటాయించడం జరిగింది. ఆ నిధులను రాష్ట్ర మంత్రి సబితా ఇంద్రారెడ్డి తమ పార్టీ కార్పొరేటర్లకు మాత్రమే ఆ నిధులను కేటాయించడం వలన కార్పొరేటర్, తెలుగుదేశం పార్టీ మహేశ్వరం ఇంచార్జి ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ వాకౌట్ చేశారు. తర్వాత మీటింగ్ హాల్ నుంచి బయటకు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం లేదని దీన్ని బట్టి అర్థం అవుతుందన్నారు. తన స్వార్థ రాజకీయాల కోసం ప్రశ్నించే గొంతులను అనగదొక్కడం, అభివృద్ధి చేయాలని ఎన్ని లేఖలు, వినతి పత్రాలు అందజేసినా పట్టించుకోకపోవడం భాదాకరమన్నారు. మంత్రికి అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేకపోవడం వలన ప్రజల యొక్క విశ్వాసాన్ని కోల్పోతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో సబితా ఇంద్రారెడ్డికి మహేశ్వరం నియోజక వర్గం ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.

'లక్ష్య సాధన దిశగా గురి ఉండాలి'



నవతెలంగాణ - ధూల్ పేట్

లక్ష్య సాధన దిశగా ప్రతీ విద్యార్థి గురి ఉండాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి డి. ఒడ్డెన్న సూచించారు. నాంపల్లిలోని ఎంఏఎం ఉర్దూ మీడియం, ప్రభుత్వ మోడల్ మహిళా జూనియర్ కళాశాలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడి కళాశాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో టీఎస్ఈడబ్ల్యూఐడీసీ ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేసిన మరుగుదొడ్లను పరిశీలించారు. అధ్యాపకుల టీచింగ్ డైరీ, హాజరు పట్టికలను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం నుంచి మరింత ఉత్తమ ఫలితాలు సాధించాలని, ఆ దిశగా అధ్యాపకులు కృషి చేయాలని కోరారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యా ర్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అనిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాథోడ్ యాక్టివ్ మెటీరియల్‌కు డిమాండ్



- నీతి అయోగ్ సభ్యుడు వి.కే. సరస్వత్

నవతెలంగాణ-బడంగ్ పేట్

దేశంలో వేగంగా పెరుగుతున్న ఎలక్ట్రిక్ వాహన పరిశ్రమ, ఇతర పారిశ్రామిక అవసరాల కారణంగా కాథోడ్ యాక్టివ్ మెటీరియల్‌కు దేశంలో చాలా డిమాండ్ ఉందని నీతి అయోగ్ సభ్యులు వి.కే సరస్వత్ అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్‌లోని ఏఆర్‌సీఐ క్యాంపస్‌లో ఏఆర్ సీఐ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, అల్టోమిన్ కంపెనీతో కలిసి ప్రభుత్వ ప్రైవేటు సంయుక్తంగా నిర్మించిన కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ పది మెగావాట్ల పైలట్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీకే సరస్వత్, ఏఆర్ సీఐ డైరెక్టర్ తాతనర్సింగ్ రావు అల్టిమిన్ వ్యవస్థాపకులు మౌర్య సుంకవెలి, రాజ్యసభ సభ్యులు విజయేంద్రప్రసాద్‌లు హాజరై మాట్లాడారు. దేశం ఇప్పటివరకు కాథోడ్ పదార్థాల కోసం ఇతర దేశాలపై ఆధారపడిందన్నారు. ఈ పైలెట్ ప్రాజెక్టు వలన దేశంలో ఎలక్ట్రికల్ వాహనాల డిమాండ్ తగ్గుతుందని చెప్పారు. మనదేశంలోనే ఎలక్ట్రికల్ వాహనాలను ఉత్పత్తి చేసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు మన హైదరాబాద్ బాలాపూర్‌లోని ఏఆర్‌సీఐ క్యాంపస్‌లో 10 మెగావాట్ల పైలట్ ప్లాంట్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్లాంట్ దాదాపు 5000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫ్యాక్టరీని నిర్మించినట్లు తెలిపారు. ఈ విశాలమైన హైటెక్ ఫ్యాక్టరీ రోజుకు 100 కిలోల ఉత్పత్తిని చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా, జపాన్, జర్మనీ యూకే నుండి అంతర్జాతీయ ప్రముఖులు, ఇతరులు పాల్గొన్నారు.

'ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి'

- కేబీఆర్ పార్క్ ఓటర్ ఎన్రోల్మెంట్ సెంటర్‌ను పరిశీలించిన కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓటరు జాబితాలో తప్పులు సరిదిద్దుకోవాలని, జాబితాల్లో పేరు లేని వారు నమోదు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ కోరారు. నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శుక్రవారం కేబీఆర్ పార్క్‌లో ఏర్పాటుచేసిన ఓటర్ ఎన్రోల్మెంట్ క్యాంపెయిన్ సెంటర్‌ను కమిషనర్ పరిశీలించారు. అలాగే పార్క్‌లో వాకింగ్ చేస్తున్న వాకర్స్‌ను పలకరించారు. మీకు ఓటు ఉన్నదా ఉంటే ఏమైనా తప్పులుంటే సవరించుకునే అవకాశం ఉందని చెప్పారు. ముందుగా మీరు ఇసీఐ వెబ్‌సైట్‌లో గాని లేదా ఓటర్ హెల్ప్ లైన్ ద్వారా సవరించుకోవాలని కమిషనర్ కోరారు. అక్కడికక్కడే వాకింగ్ చేస్తున్న మహిళ వాకర్ చే ఓటర్ హెల్ప్ లైన్ యాప్‌ను డౌన్లోడ్ చేసి పరిశీలన చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అక్టోబర్ 31వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ముందస్తుగా ఓటరు నమోదు చేసుకోవచ్చని వివరించారు. తప్పులు లేని ఓటరు జాబితాతో పాటు అర్హత గల వారందరూ ఓటరు జాబితాలో నమోదు చేయాలనే ఉద్దేశంతో ఓటర్ ఎన్రోల్మెంట్ ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నగరంలో మేజర్ పార్క్‌లు, థీమ్ పార్క్‌లో, బస్టాండ్, రైల్వే స్టేషన్లలో ఎన్రోల్మెంట్ కోసం అవగాహనతో పాటు ఫారం-8, ఫారం-6 దరఖాస్తులను ఎలా పూర్తి చేయాలో అక్కడున్న వారు వివరించడం జరుగుతుందని తెలిపారు.

ప్రతిభకు పట్టం

- ఉత్తమ ప్రతిభ కనబరిచిన 105 మంది అధికారుల ఎంపిక
- రాచకొండ సీపీ చేతుల మీదుగా క్యాష్ రివార్డులు, ప్రశంసాపత్రాల అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ పోలీస్ కమిషరేట్ పరిధిలో పని చేస్తున్న అధికారులకు, సిబ్బందికి సీపీ డీఎస్ చౌహాన్ క్యాష్ రివార్డులను అందించారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అన్ని స్థాయి ల 105 మంది అధికారులకు శుక్రవారం నేరేడ్ మెంట్ లోని రాచకొండ కమిషన రేట్‌లో కమి షనర్ డీఎస్ చౌహాన్ క్యాష్ రివా ర్డులతో పాటు ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీపీ మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించే విషయం లో రాజీ పడకూడదని, విధుల నిర్వహణలో సాంకేతికతను ఉపయోగించాలన్నారు. సామాజిక భాగస్వామ్య కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకం కావాలని సూచించారు. ప్రజా సహకారం, సమర్థవంతమైన పని తీరు ద్వారా మాత్రమే శాంతి భద్రతలను అదుపులో ఉంచడం సాధ్యం అవుతుందని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, అత్యవసర ప్రతిస్పందన, పౌర ఫిర్యాదుల సత్వర పరిష్కారం, మహిళల భద్రత, ట్రాఫిక్ నిర్వహణ మొదలైనవాటి గురించి వివరించారు. అధికారులు అందరూ తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపించాలని, ప్రోత్సహించారు. టెలికాం సర్వీస్ ప్రొవైడర్స్ నోడల్ ఆఫీసర్లు పోలీసు డిపార్ట్ మెంటుకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారిని సత్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వివిధ ర్యాంకుల్లో ఉన్న మొత్తం 105 మంది సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ ధరావత్ జానకి, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, డీసీపీ గిరిధర్, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉష రాణి, డీసీపీ అడ్మిన్ ఇందిరా, ఏసీపీ సీసీఆర్‌టీ సుమన్ కుమార్ పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్‌లోని నాగార్జున కాలనీ ప్రజల అభ్యర్థన మేరకు స్థానికంగా ఉన్న పార్క్‌లో నూతనంగా వేస్తున్న బోర్ పనులను స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.
-నవతెలంగాణ-కాప్రా

అడిషనల్ డీసీపీగా ఎన్. వెంకటరమణ



నవతెలంగాణ-కాప్రా

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మల్కాజిగిరి లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీగా ఎన్.వెంకటరమణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. దీంతో కుషాయిగూడ ఏసీపీ వై.వెంకట్ రెడ్డి, కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ బి.ప్రవీణ్ కుమార్, ఎస్ఐ ఉపేందర్ యాదవ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణను కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో లయన్ సభ్యులు జ్యోతిర్మయా చారి, మండా సురేష్, నవీన్‌కుమార్ నాయుడు, మేకల మిట్టపల్లి విజయ్ గౌడ్, బోదాసు రవి, విజయ హై స్కూల్ కరస్పాండెంట్ రాజేష్ కుమార్, శ్రీదేవి మక్కవరపు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతోనే జ్ఞానం : మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

గ్రంథాలయం జ్ఞాన భాండాగారమని మంత్రి మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం తూంకుంట మున్సిపాలీ దేవరయంజల్‌లో మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావుతో కలిసి గ్రంథాలయం భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాణీవీరారెడ్డి, కౌన్సిలర్లు కోనేరు నర్సింగ్ రావు, ఇడంబోయిన ఉమా శ్రీనివాస్ ముదిరాజ్, యాదమ్మ నర్సింగ్‌రావు, పి. నర్సింగ్‌రావు గౌడ్, మాజీ ఎంపీపీ నాలిక యాదగిరి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వీరారెడ్డి, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ పేదింటి ఆడపడుచులకు వరం



- ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం పేదింటి ఆడపడుచులకు వరం లాంటిదని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మార్వో వెంకట్ నరసింహ రెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్‌తో కలిసి షాదీముబారక్, కల్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేం దుకు కృషి చేస్తుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడబి డ్డలకు ఆర్థిక భరోసా ఇవ్వలేదని తెలిపారు. దేశంలో ఆడబిడ్డల పెం డ్లిలకు ఆర్థిక సాయం చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వ మేనన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ ముందుకు వెళ్తున్నారని చెప్పారు. కరోనా లాంటి సంక్షోభంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమానికే పెద్ద పీట వేశారని తెలిపారు. కార్యక్రమం లో సుధా, రెవెన్యూ సిబ్బంది, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షు లు వేముల సంతోష్ రెడ్డి, అరటికాయల భాస్కర్, లేతాకుల రఘుపతి రెడ్డి, తండా వాసుదేవ్ గౌడ్, రంగు ప్రసాద్ గౌడ్, చిన్న దుర్గయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

పనులలో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం రామంతాపూర్‌లోని ప్రగతి నగర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను జీహెచ్ఎంసీ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ సర్కిల్ డీఈ నాగమణి , ఏఈ శ్వేత, ప్రగతి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి , గరిక సుధాకర్, అరటికాయల భాస్కర్ ముదిరాజ్ లేతాకుల రఘుపతి రెడ్డి, కటిపల్లి రవీందర్ రెడ్డి, ఇతర నాయకులు బండారు వెంకట్‌రావు పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ సాయిరాం నగర్ కాలనీలో రూ.14లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ బన్నాల గీత, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే రూ. 60 కోట్లతో అభివృద్ధి పనులను చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ నిఖిల్‌రెడ్డి, ఏఈ రాజుకుమార్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామానుజం, ప్రవీణ్, శ్యామ్, బాలు తదితరులున్నారు.

జీహెచ్ఎంసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



- సీపీఐ(ఎం) ఉప్పల్ మండల కార్యదర్శి ఎర్రం. శ్రీనివాస్

నవతెలంగాణ-ఉప్పల్

ప్రభుత్వం జీహెచ్ఎంసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారికి తోడ్పాటు అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎర్రం.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో కార్మికులు చేపట్టిన ఆందోళనకు వారు మద్దతు తెలిపారు. ఉప్పల్ సర్కిల్‌లో పారిశుధ్య కార్మికులు శుక్రవారం ఉదయం నుంచి విధులను బహిష్కరించి జీహెచ్ఎంసీ ఉప్పల్ సర్కిల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ, అవుట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నా రు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు చెప్పిన విధంగా నాలుగు లేబర్ కోడ్‌లను ఎత్తెయాలని కోరారు. పారిశుధ్య సేవల్లో ప్రయివేటీకరణ చర్యలు ఆపాలన్నారు. కార్మికులకు సీపీఐ(ఎం) ఎల్లవేళ్లలా అండగా ఉంటుందన్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ పోస్టర్ ఆవిష్కరించిన డిప్యూటీ స్పీకర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ప్రభుత్వం నిరక్షరాస్యతను పెంచాలనే ముఖ్య ఉద్దేశంతో పాటు చదవాలని ఆశ ఉండి చదువుకు దూరమైన వారికోసం.. వివిధ కారణాలతో చదువుకోలేని వారికి ఓపెన్ స్కూల్ ద్వారా చదువుకునే అవకాశం కల్పిస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఉప సభాపతి టి. పద్మారావుగౌడ్ చేతులమీదుగా వారసిగుడలో గల సెయింట్ జాన్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ అంకం శ్రీకాంత్‌తో కలిసి ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ అంకం శ్రీకాంత్ మాట్లాడుతూ ఎవరైనా అడ్మిషన్ తీసుకోవాలన్నా.. మీకు తెలిసిన వారికి కావాలనుకున్నా వారసిగుడలోని సెయింట్ జాన్స్ హై స్కూల్‌లో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ 7801075589కు సంప్రదించాలని సూచించారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం



నవతెలంగాణ-ఉప్పల్

సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని మాజీ కార్పొరేటర్ గంధం జోష్న అన్నారు. రామంతపూర్‌లోని ఇందిరానగర్‌కు చెందిన అబీదా బేగంకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును మాజీ కార్పొరేటర్ గంధం జోష్న శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడిని ఆదుకుంటూ అండగా ఉంటుందని తెలిపారు. సీఎం సహాయనిధి ద్వారా ఎంతో మంది పేదలు లబ్ధి పొందుతున్నారని చెప్పారు.

'ప్లాస్టిక్ వాడకం మానవ వినాశకరం'

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్లాస్టిక్ వాడకం మానవ వినాశకరం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ రూపొందించిన 'పర్యావరణ నినాదాలు' అనే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తేనే భావితరం సురక్షితంగా ఉంటుందన్నారు.కాలుష్యాన్ని హరించే తారక మంత్రం చెట్లు నాటడమేనని సూచించారు. పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య, రిటైర్డ్ డీఎస్పీ గాంధీ నారాయణ, సౌత్ ఇండియన్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు కె.శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీనిధి విశ్వవిద్యాలయ యాజమాన్యంపై

కఠిన చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం

నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్న శ్రీనిధి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం పార్టీ జిల్లా కార్యదర్శి పి.సత్యం ఒక ప్రకటన విడుదల చేశారు. ఘట్కేసర్ మండలంలోని శ్రీనిధి యాజమాన్యం 287 మంది విద్యార్థుల జీవితాలను రోడ్డును పడేసే పరిస్థితికి తీసుకొచ్చిందని తెలిపారు. గతేడాది సెప్టెంబర్‌లో ప్రయివేటు వర్సిటీల బిల్లును అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్‌కు పంపగా.. ఆమోదం లభించని విషయం తెలిసిందే అన్నారు. అయినా ఈ ఏడాది విద్యార్థులను చేర్చుకుని వారి స్వార్థం కోసం విద్యార్థుల జీవితాలను బలి తీసుకున్నట్టు తెలిపారు. శ్రీనిధి వ్యవహారంపై గతంలో పలుసార్లు విద్యార్థి సంఘాలు ఆందోళన చేస్తే.. త్వరలోనే గుర్తింపు వస్తుందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మభ్యపెట్టి విద్యార్థులను చేర్చుకున్నట్టు తెలిపారు. గత నెల 31న విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే.. అప్పుడు యాజమాన్యం ఈ నెల 15వ తేదీలోగా గుర్తింపు వస్తుందని వారికి నచ్చజెప్పి పంపించినట్టు గుర్తు చేశారు. ఇప్పటి వరకు ఎలాంటి గుర్తింపు రాలేదని, ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల ఆత్మస్థైర్యం దెబ్బతిని ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి లేకపోలేదని అన్నారు. యాజమాన్యం ఇచ్చిన హామీ ప్రకారం ఈ నెల 15వ తేదీ వరకు ఎలాంటి అనుమతులు రాకపోవడంతో మళ్లీ కాలేజీ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టి గుర్తింపు వచ్చే వరకు



ఇక్కడే ఉంటామని కాలేజీ గేటు ముందే కూర్చున్నారని తెలిపారు. విషయం తెలుసుకున్న ఘట్‌కేసర్ సీఐ శ్రీనిధి యాజమాన్యం మీద కేసు నమోదు చేసినట్టు తెలిపారు. శ్రీనిధి వైస్ ఛాన్స్‌లర్ నరసింహారెడ్డిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తే.. ఈ నెల 23వ తేదీ వరకు అవకాశం ఇవ్వాలని వారు కోరినట్టు తెలిపారు. అందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అంగీకరించి రాత్రి 7 గంటల తర్వాత ఆందోళన విరమించారని గుర్తు చేశారు. ఈ నెల 23వ తేదీ తర్వాత కూడా గుర్తింపు రాకుండా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే విద్యార్థి సంఘాలతో కలిసి సీపీఐ(ఎం) పార్టీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని శ్రీనిధి యాజమాన్యాన్ని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీచ్ ఫర్ ఛేంజ్, వేణిరావు ఫౌండేషన్ భాగస్వామ్యంతో మణికొండలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో డిజిటల్ తరగతుల ను ప్రారంభించారు. ప్రముఖ సినీనటి లక్ష్మీ మంచు 2014లో స్థాపించిన టీచ్ ఫర్ ఛేంజ్ ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడులో కొనసాగుతుంది. ఈ సంస్థ ద్వారా మూడు రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 67,336 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుతుంది. జాతీయ విద్యావిధానం 2020కి అనుగుణంగా టీచ్ ఫర్ ఛేంజ్ ద్వారా ప్రభుత్వ పాఠశాల ల్లోని విద్యార్థులకు ప్రాథమిక భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది. ఇందులో భాగంగా నే ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల్లో ఒక గదిని ఎంపిక చేసి గోడలకు రంగులు వేసి, పిల్లలు చదువుకోవడానికి అనువైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా పిల్లల మానసిక ఉల్లాసం పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం తరగతి గదిని డిజిటల్ తరగతులుగా మార్చుతున్నాం. తరగతి గదిలో ఫ్లాట్ స్క్రీన్ ఏర్పాటు చేసిలో లైయింగ్ టేబుల్, కార్పెట్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రాథమిక పిల్లల ఫోనిక్స్, భాషా సామర్థ్యాలను పెంచేందుకు ఆడియో విజువల్ కరిక్యులం ద్వారా విద్యార్థులకు సులువైన రీతిలో, ఆసక్తికరంగా పాఠాలు బోధిస్తారు. రంగారెడ్డి జిల్లాలో తొలుతగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లున్నారు. ఇందుకోసం టీచ్ ఫర్ ఛేంజ్ సంస్థ వేణిరావు ఫౌండేషన్‌తో భాగస్వామ్య ఒప్పందం చేసుకొంది. ఇందుకు అనుగుణంగానే రంగారెడ్డి జిల్లాలోని ఎంపిక చేసిన దాదాపు 25 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ స్మార్ట్ డిజిటల్ తరగతులను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. వేణిరావు సంస్థ వీటి ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందిస్తుంది. మణికొండ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వేణిరావు, ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక ట్రస్టీ, చిరక్ స్కూల్ వ్యవస్థాపకురాలు రత్నారెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి పి.సుసీంద్రరావుతో కలిసి మంచు లక్ష్మీ పాల్గొన్నారు. వెనుకబడిన, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టుకు తమ ఆర్థిక సహకారాన్ని అందించినట్టు రత్నారెడ్డి తెలిపారు. ముమ్ముందు మరిన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు చేరువవుతామన్నారు. మంచు లక్ష్మీ మాట్లాడుతూ అక్షరాస్యతను పెంచడంతోపాటు నైపుణ్యాలను, ప్రాథమిక అక్షరాస్యతను మెరుగుపర్చడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినీనటి లక్ష్మీ మంచు, వేణిరావు ఫౌండేషన్ రత్నరెడ్డి, టీచ్ ఫర్ ఛేంజ్ సంస్థ నిర్వహకులు చైతన్య, సెక్టరీడల్ ఆఫీసర్ జావెద్, మనకొండ స్కూల్ మాన్య నాయక్, కౌన్సెకర్ రామకష్ణ రెడ్డి, రంగారెడ్డి నిర్జన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన

డీఎం అండ్ హెచ్‌వో

నవతెలంగాణ-సిటీబ్యూరో



నూతనంగా బాధ్యతలు చేపట్టిన అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్‌రెడ్డిని శుక్రవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు.

ఉప్పల్‌లో డబ్బులు ఇస్తేనే

'డబుల్' బెడ్ రూమ్ ఇండ్లు

- మాజీ ఎమ్మెల్యే ఎన్.వీ.ఎస్.ఎస్. ప్రభాకర్



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ నియోజకవర్గంలో పేదలకు బీఆర్ఎస్ నాయకులు డబ్బులు ఇస్తేనే డబుల్ బెడ్ రూమ్ ఇస్తామంటూ ప్రజల వద్ద డబ్బులు తీసుకుంటున్నారని, బీఆర్ఎస్ నాయకుల అనుచరులకే ఇండ్లు కేటాయిస్తున్నారని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వీ.ఎస్. ఎస్. ప్రభాకర్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ డబల్ బెడ్ రూమ్‌లు కేటాయించాలని కోరుతూ రామంతాపూర్ పబ్లిక్ స్కూల్ వద్ద నిర్వహించిన 48 గంటల దీక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో డబ్బులు ఇవ్వకుండా ఎలాంటి పనులు జరగట్లేదని ఆయన విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కినేని చేతన, జాజుల గౌరీ, శిల్పారెడ్డి, మంగ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై అవగాహన కోసం 5కే రన్

- నేడు హైదరాబాద్ జిల్లా పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకర్గ కేంద్రాల్లో రన్
- జీహెచ్ఎంసీ కమిషనర్, ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అర్హత గల వారందరినీ ఓటరుగా నమోదు, తప్పులు లేని ఓటరు జాబితా తయారు కోసం తప్పుల సవరణ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నేడు 19న ఉదయం 6 గంటలకు హైదరాబాద్ జిల్లా పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకర్గ కేంద్రాల్లో 5కే రన్ నిర్వహిస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్, ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ శుక్రవారం తెలిపారు. ఈ రన్ ల్లో 'ఐ ఓటు ఫర్ ష్యూర్' పేరుతో 5కే రన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేరకు రన్‌ను ఘనంగా నిర్వహించాలని ఈ.ఆర్.ఓలను ఆదేశించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేబీఆర్ పార్క్‌లో పెద్ద ఎత్తున నిర్వహించాలని ఈ.ఆర్.ఓ.ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, యువకులు, ఆసక్తి ఉన్నవారందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు.

పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- బీఆర్ఎస్ నాయకులు బండారు లక్ష్మారెడ్డి
- పలు చోట్ల ఘనంగా జయంతి వేడుకలు

నవతెలంగాణ-ఉప్పల్

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు బండారు లక్ష్మారెడ్డి అన్నారు. సర్వాయి పాపన్న 373వ జయంతిని చిల్కానగర్‌లో నిర్దం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జయంతికి తాడూరు శ్రీనివాస్‌తో కలిసి లక్ష్మారెడ్డి హాజరై పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భాస్కర్‌గౌడ్ మాట్లాడుతూ.. బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతిరూపంగా పాపన్నను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గజ్జల సత్యరాజ్, బూత్‌కూర్ నవీన్‌గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, తాడూరి శ్రీనివాస్, బన్నాల గీతా ప్రవీణ్, బోడుప్పల్ కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్, మేకల హనుమంత్ రెడ్డి, పుప్పాల వెంకటేశ్వర్లు, బజారు జగన్‌గౌడ్, రామరాజు గౌడ్, సంపత్ ఉన్నారు.

జవహర్‌నగర్‌లో..

విప్లవ వీరుడు సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను భావితరాలకు చాటి చెప్పాలని మేయర్ మేకల కావ్య అన్నారు. జవహర్‌నగర్ మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని అంబేద్కర్ నగర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లు హాజరై పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ..సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. భూస్వామ్య, పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్నగౌడ్ స్ఫూర్తితో ముందుకు



ఉప్పల్‌లో..

సాగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏకే. మురుగేష్, లావణ్యసతీష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, నాయకులు బాల్‌రాజ్, వెంకటేష్, పద్మారావు ముదిరాజ్, పరశురాం, బండకింది ప్రసాద్ గౌడ్, నర్సింహాగౌడ్, సుధాకర్, పాల్గొన్నారు.

కాప్రాలో..

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్నగౌడ్ చిత్రపటానికి బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిజాం నవాబ్‌ను ఎదురించిన ధీరుడు అని కొనియాడారు. ఛత్రపతి శివాజీకి సమకాలికుడని, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు అని తెలిపారు. దొరల అరాచకాలను, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించారని తెలిపారు. ఆయన అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో తొలి ఎంబీసీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ఆకుల మహేందర్, గుమ్మడి జంపాల్ రెడ్డి, మాస శేకర్, సత్యరాజ్ గౌడ్, నేర్దం భాస్కర్ గౌడ్, మల్లేశ్ గౌడ్, విష్ణు గౌడ్, పెద్దయ్య గౌడ్, రాజుగౌడ్, మోగులయ్య గౌడ్, సురేష్ గౌడ్, నవీన్ గౌడ్, ముకేష్‌గౌడ్ పాల్గొన్నారు.



జవహర్‌నగర్‌లో..

కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఫస్ట్ ఫేజ్ చౌరస్తా ప్రధాన కూడలిలోని సర్వాయి పాపన్న విగ్రహానికి కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. 21 కోటలు నిర్మించి, 30 ఏండ్లు పాలించి, ఏడున్నర నెలల పాటు గోల్కొండను ఏలిన పోరాట యోధుడని అన్నారు. కార్యక్రమంలో కౌండిన్య సంక్షేమ సంఘం, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ భజన్ మందిర్‌లో

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ భజన్ మందిర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోంశేఖర్ రెడ్డి, గౌడ హాస్టల్ ఎంసీ మెంబర్ పందాల శివకుమార్ గౌడ్ తదితరులు నివాళులర్పించారు.



కాప్రాలో.. నివాళులర్పిస్తున్న బండారి లక్ష్మారెడ్డి



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, తదితరులు



కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ భజన్ మందిర్‌లో

రూ. 25 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



వెంకటాపురం డివిజన్ పరిధిలోని రాజు వీకర్ సెక్షన్ ఇందిరానగర్ కాలనీలో శుక్రవారం రూ. 25 లక్షలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి కాలనీలో మౌలిక వసతులపై దృష్టి పెట్టామన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మోసిన్, టీవీ భాస్కర్, రఘునాథ్, లక్ష్మణ్ ముదిరాజ్, అమృత, స్వప్న, రమాదేవి పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నాయకులు వి.వెంకట నర్సయ్య, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులలకు ప్రభుత్వ పథకాలు అందేలా సత్వర చర్యలు

- గృహలక్ష్మి పథకం కింద నిబంధనల ప్రకారం లబ్దిదారుల ఎంపిక కట్టుదిట్టంగా చేయాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్
- వీఆర్ఏల సర్దుబాటు పట్ల కలెక్టర్‌కు సీఎస్ అభినందనలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

అర్హులకు ప్రభుత్వ పథకాలు అందజేలా సత్వర చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, ఇంటి పట్టాల పంపిణీ, జీఓ 59, నోటరీ భూముల క్రమబద్ధీకరణ, బీసీ, మైనారిటీలకు రూ.లక్ష ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ, కారుణ్య నియామకాలు వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో వీఆర్ఏలను సర్దుబాటు చేసినందుకు జిల్లా కలెక్టర్‌ను సీఎస్ అభినందించారు. జిల్లాలో అన్ని రంగాల్లో పురోగతి ఎంతో బాగుందని, ఇదే స్ఫూర్తితో మరింత అభివృద్ధి చేయాలని, ఈ విషయంలో కలెక్టర్ అమోయ్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కృషి చేస్తున్నారని సీఎస్ శాంతికుమారి తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు, సలహాలను పాటిస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని కార్యక్రమాలు ఎప్పటికప్పుడు అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా వ్యాప్తంగా కారుణ్య నియామకాలకు సంబంధించి 44 మందికి నేడు సాయంత్రం ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆసరా పెన్షన్లను, తెలంగాణకు హరితహారం కింద ఈనెల 26వ తేదీన జిల్లాలో 70 వేల మొక్కలు నాటేలా అవసరమైన చర్యలు చేపడుతున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఇందుకు ఇప్పటికే ప్రణాళిక రూపొందించామని వివరించారు. జిల్లా వ్యాప్తంగా డీడీలు చెల్లించిన లబ్దిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. బీసీ, మైనారిటీలకు ఆర్థిక మద్దతు పథకం కింద అర్హులైన వారికి వర్తింపచేసినట్టు కలెక్టర్ తెలిపారు. గహలక్ష్మీ కింద అప్లికేషన్లను స్వీకరించామని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేస్తామని తెలిపారు. రెండో దశ జీఓ 59 కింద దరఖాస్తుల ధ్రువీకరణపై శ్రద్ధ వహించి త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన 138 మంది లబ్దిదారులకు రూ. 1,38,16,008 విలువ చేసే కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ చింతల్‌లోని తన కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డల పెండ్లికి పెద్దన్నగా మారి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందిస్తూ కొండంత అండగా నిలుస్తున్నారని అన్నారు. ఆడబిడ్డ పెండ్లి చేయాలంటే పేదరికం వల్ల అప్పు చేయాల్సిన పరిస్థితులను బీఆర్ఎస్ ప్రభుత్వం తొలగించిందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రూ.1,00,116 అందించి పేదల కష్టాల్లో పాలుపంచుకుంటున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నూతన ఆలోచనలతో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కమలాకర్, మఖ్సూద్ అలీ, గౌసుద్దీన్, సిద్ధిక్, శ్రీశైలం, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి నల్లా కనెక్షన్ ఇప్పించాలని ఐద్వా మహిళల వినతి

నవతెలంగాణ-మల్కాజిగిరి



మంచినీటి సమస్యను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు శుక్రవారం ఐద్వా అధ్వర్యంలో వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఐద్వా మల్కాజిగిరి మండల కార్యదర్శి పి.మంగ మాట్లాడుతూ ఆర్టీసీ కాలనీలోని పిల్లి నర్సింగరావు బస్తీలో 30 ఇండ్లకు మంచినీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. వాటర్ వర్క్స్ మేనేజర్ ఇంటి టాక్స్ కడితేనే నల్లా కనెక్షన్ ఇస్తామని అంటున్నారు. గత 15 సంవత్సరాలుగా ఇక్కడ పక్కా ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని, 40 చ, గ, స్థలానికి ఇంటి టాక్స్ లేదని గతంలో చెప్పారన్నారు. ఇప్పుడు కట్టడం సాధ్యం కాదని, పై అధికారులతో మాట్లాడి ఇక్కడి ఇండ్లకు మంచినీటిని అందించాలన్నారు. గుట్టపై వున్న ఇండ్లకు నీరు రావడం లేదని ప్రెషర్ పెంచి, అన్ని ఇండ్లకు నీటిని సప్లై చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో పుష్ప, వజ్రమ్మ, రాజ్యలక్ష్మి, అనిత, సునీత, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికే ప్రాధాన్యత : ఎమ్మెల్యే



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

అభివృద్ధి, సంక్షేమానికే తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మౌలాలి డివిజన్ పరిధిలో సుమారు రూ. 3 కోట్ల 47 లక్షలతో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హనుమాన్ నగర్, ఆర్‌టీసీ కాలనీ, కిష్ణ నగర్, గోకుల్ నగర్ ఏరియాలలో సీసీ రోడ్డు పనులు, రాక్ కాలనీలో యుజీడి, షఫీ నగర్, సదుల్లా నగర్, నెహ్రూ నగర్, మారుతి నగర్‌లలో ఆర్ సీసీ పైప్ లైన్ పనులు, గాంధీ నగర్‌లో గ్రేవియర్డ్, సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజక వర్గంలోని అన్ని డివిజన్‌లను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనులు విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్‌కు అండగా నిలిచి వచ్చే ఎన్నికల్లో భారీ మెజారి టీతో గెలిపించాలని ఎమ్మెల్యే హన్మంతరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, డి.ఈ.మహేష్, ఎ.ఈ.మధురిమ, సతీష్ కుమార్, పిట్ల శ్రీనివాస్, అమినుద్దీన్, భాగ్యనంద్ రావు, సత్తయ్య, ఆదినారాయణ, శివాజీ పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : కార్పొరేటర్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



కాలనీ వాసులు కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని రాం నరేష్ నగర్‌లో నెలకొన్న పలు సమస్యలు వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జలమండలి అధికారులతో కాలనీ వాసులతో కలి సి ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాటాడుతూ ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు. సంతులిత, సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని కార్పొరేటర్ పేర్కొన్నారు. కాలనీ వాసులందరి సమిష్టి కృషితో ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దుతామన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీజీ ఎం.వెంకటేశ్వర్లు, మేనేజర్ ప్రశాంతి, డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్ , కాలనీ వాసులు నక్క శ్రీను, వెంకటేష్ యాదవ్, సత్యనారాయణ, రాజీ రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

అన్ని రకాల మౌలిక వసతుల ఏర్పాటు చేస్తాం



- ప్రభుత్వ విప్ అరికెపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శుభోదయ కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని, కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ప్రభుత్వ విప్ గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీలో పలు సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనుల పై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో రోడ్డు పునరుద్ధరించాలని, నిత్యం వాహనాలతో ట్రాఫిక్ సమస్యతో కాలనీ వాసులం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాం అని ఒక డివైడర్‌ను ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు ప్రభుత్వ విప్ గాంధీ కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని త్వరలోనే రోడ్డు పై డివైడర్‌ను ఏర్పాటు చేస్తామని, ట్రాఫిక్ రహిత సమాజం కోసం కృషి చేస్తామని తెలియచేసారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని ట్రాఫిక్ రోడ్డు సమస్యలకు శాశ్వత పరిష్కారం చేపట్టాలని అధికారులకు సూచించారు. శుభోదయ కాలనీలో రోడ్డు, డ్రయినేజీ వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు ఏ.ఈ. శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవికుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశినాథ్ యాదవ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నిలిపా.. మరోసారి ఆదరించండి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫతేనగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్‌తో 15 వ రోజు ఫతేనగర్ డివిజన్‌లోని శివశంకర్ నగర్, ఎల్బీఎస్ నగర్, ఇందిరా గాంధీ పురంలో పాదయాత్ర చేశారు. ఈ సం దర్భంగా డివిజన్‌లోని మారుమూల గల్లీలకు కూడా రోడ్లు, డ్రయినేజీ, మంచి నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించినందుకు కృతజ్ఞతగా మహిళలు పెద్ద ఎత్తున మంగళ హారతులతో స్వాగతం పలికారు. అలాగే కొంత మంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్లకు సంబంధించిన వినతి పత్రాలు ఆయనకు అందజేశారు. వెంటనే సంబంధిత అధికారులకు అందజేసి వారికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ వస్తుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని అన్నారు. శుక్రవారం గౌతంనగర్‌లో నిర్వహించిన ప్రగతి నివేదన సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీగా గెలిచిన తర్వాత కూకట్‌పల్లిలో ఏనాడు కనపడని రేవంత్ రెడ్డి మాయమాట లు తప్ప రాష్ట్రానికి ఏంచేశాడని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రశ్నించారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలుకు కేవలం ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తొస్తారని, ఈ నాలుగున్నర ఏండ్లలో ఎన్నిసార్లు వచ్చేరో ప్రజలే తేల్చుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీ రాష్ట్ర ప్రజల పాపం తగులుతుందని ఎద్దేవా చేశారు. కులాలకు, మతాలకు చిచ్చులు పెట్టే బీజేపీకి అలాగే మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీలను ప్రజలు తిరస్కరిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ప్రతి సంవత్సరం తన సొంత నిధులతో కూకట్ పల్లి నియోజ కవర్గంలోని 11 వేల మంది విద్యార్థులకు అందించే పుస్తకా లు, పెన్నులు, బ్యాగ్ కిట్లను ఇందిరా గాంధీపురం ప్రభుత్వ పాఠశాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ బాబూరావు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ వీరత్వానికి ప్రతీక సర్వాయి పాపన్న అని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి సందర్భంగా, ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయంలో, గౌడ్ సంఘం ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అని అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవ స్ఫూర్తిగా నిలిచిన సర్వాయి పాపన్న వీరగాథను పాపన్న జయంతి సందర్భంగా స్మరించుకున్నారన్నారు. ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా సబ్బండ వర్గాలను ఏకం చేసి, పాపన్న పోరాడిన తీరు గొప్పదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, గాంధీ సుబ్బారావు, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, అంజనేయ ప్రసాద్ గౌడ్, పోశెట్టిగౌడ్, రాధాకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి: పూర్వ కాలమే బహుజన రాజ్యాధికారానికి



బాటలు వేసిన సర్దార్ పాపన్న నేటి తరానికి ఆదర్శమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం సర్వాయి పాపన్న 373వ జయంతి గౌతమ్ నగర్ డివిజన్‌లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన పోరాట యోధుడు, సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350ఏండ్ల కిందనే కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. పాపన్న ఉమ్మడి వరంగల్ (జనగామ)జిల్లా రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించాడు. ఈ కార్యక్రమంలో జీడీ శ్రీనివాస్ గౌడ్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, నరేందర్ గౌడ్, మహేందర్ గౌడ్గేష్ గౌడ్, శంకర్ గౌడ్, జీడి సత్యనారాయణ, గౌడ్ గుత్తి రాంచందర్, ఎమ్మార్ శ్రీనివాస్ యాదవ్, పోతుల వినోద్ యాదవ్, సానాది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ



జయంతి సందర్భంగా, కూకట్‌పల్లి బర్జు వద్ద ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బహుజన, అనగారిన వర్గాలకు అండగా నిలుస్తూ, భూస్వాములకు ఎదురొడ్డి నిలిచి ప్రాణాలను సైతం అర్పించిన గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. నేటితరానికి పాపన్న గౌడ్ చరిత్ర తెలియాల్సిన అవశ్యకత ఎంతో ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, మాధవరం రంగారావు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం మూ



సాపేట డివిజన్‌లో శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాలకు హాజరైన టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆత్మాభిమానం కోసం, అట్టడుగువర్గాల మనుగడ కోసం తనకు తెలియకుండానే కత్తి పట్టిన వీరుడని, రాచరికపు వ్యవస్థలో శిస్తు కట్టించుకుని అణిచేయడమే తప్ప పరిపాలన అంటే ఏంటో తెలియని చీకటి రోజుల్లో అట్టడుగువర్గాల బానిస బతుకుల్లో వెలుగులు నింపేందుకు పోరాడిన యోధుడని కొనియడారు. మొగల్ సామ్రాజ్యంలో ప్రభువుల అండదండలు చూసుకుని అరాచకాలకు పాల్పడుతున్న జమీందార్లు, జాగీర్దార్ల పెత్తనానికి ఫుల్‌స్టాప్ పెట్టిన ఘనుడని అన్నారు. మంచి రాజుగా గుర్తింపు పొందిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను లండన్‌లోని కేంబ్రిడ్జి వర్సిటీ గుర్తించినా, ఇక్కడి పాలకులు ఇంకా గుర్తించకపోవడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, క్రిష్టారాజ్ పుత్, కేబుల్ శ్రీను, పాండు, కిరణ్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ: శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని



కాపాడిన వీరుడని జనసేన పార్టీ రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ అన్నారు. బహుజన విప్లవకారుడు శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 373 వ జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్‌లో ఆయన విగ్రహానికి శంకర్ గౌడ్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారాం రాజలింగం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ సర్దార్ పాపన్న గౌడ్ బహుజన రాజ్యాధికార పోరాడిన యోధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్ గడ్డం నాగరాజ కిషోర్, కొల్లా శంకర్, తుమ్మల మోహన్ కుమార్, వేముల మహేష్, నాగేంద్ర, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలి

- కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



గర్భిణులు తప్పని సరిగా పో షక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్ అన్నారు. శుక్రవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్‌లో కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అంగన్వాడి అనుబంధ పోషక ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాలింతలకు, ప్రెగ్నెంట్ మహిళలకు మూడు సంవత్సరాలు ఆ పైబడిన పిల్లలకు అనుబంధ పోషకాహార విలువలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అనిత. అంగన్వాడీ టీచర్స్ సౌజన్య ,శారద, రజిత, రమా, అరుణ, సారిక, హేమలత, మాధవి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ కాలనీలకు చెందిన సంక్షేమ సంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్‌ని తన నివాసం వద్ద కార్యాలయంలో కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్

సెయింట్ పీటర్స్ కళాశాలలో ఉచిత వైద్యం, రక్తదాన శిబిరం

నవతెలంగాణ-మేడ్చల్



మేడ్చల్ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజనీరింగ్ కళాశా లలో శుక్రవారం కళాశాల సెమినార్ హాల్‌లో హైదరాబాద్ ఎన్ఎస్ఎస్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్త దానం,ఉచిత వైద్య పరీక్షల శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో కళాశాలలోని అనేకమంది విద్యార్థులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు, కళాశాల సిబ్బందికి అవసరమైన వైద్య పరీక్ష నిర్వహించి కావలసిన వైద్యాన్ని, మందులను ఉచితంగా అందించా రు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ టివి రెడ్డి, డైరెక్టర్ సరోజ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీలత, పీఆర్ఓ రవి, సుధాకర్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.అసాం రాజేష్ అధ్యక్షతన నిర్వహించారు.

కాలనీలు, బస్తీలు, వార్డుల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శుక్రవారం ఈస్ట్ ఆనంద్ భాగ్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్‌లో 20 లక్షల తో సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్యా, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, బద్దం పరశురాం రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి, పిట్ల శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-మల్కాజిగిరి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన ప్రజలు,



పార్టీ శ్రేణులు ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని శుక్రవారం శంభీపూర్ కార్యాలయ ంలో కలిశారు.

నవతెలంగాణ-దుండిగల్

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాజీవ్ గాంధీ నగర్ చెందిన రేణుక కుమారుడు నవీన్ యాదవ్ మృతి చెందాడు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన సంతాప సభలో



అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

'ఎంఎల్ఆర్ఐటీ'లో ఇన్నోవేషన్ ఛాలెంజ్

నవతెలంగాణ-సిటీబ్యూరో



సీఐఈ, ఎంఎల్ఆర్ఐటీలో 'ఇన్నోవేషన్ ఛాలెంజ్'లో ఔత్సాహిక విద్యార్థులకు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే వినూత్న కార్యక్రమం నిర్వహించారు. మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు ఈ నెల 18, 19 తేదీల్లో ఇన్నోవేషన్ ఛాలెంజ్‌ను నిర్వహించారు. ఇన్నోవేషన్ ఛాలెంజ్ వినూత్న ఆలోచనల సష్టి, విస్తరణపై దష్టి పెడుతుంది. ఇది విద్యార్థులకు వారి ప్రతిభను, వ్యవస్థాపక ఆలోచనలను ప్రదర్శించడానికి ఒక వేదికను అందిస్తుంది. ఇది ఆవిష్కరణ, ఆలోచనల సష్టి ప్రక్రియను నేర్చుకోవడం, అర్థం చేసుకునే వేదికను అందిస్తుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల వ్యవస్థాపక నైపుణ్యాలు, వారి ఆలోచనలను సమర్థవంతంగా మార్కెట్ చేయడం, కమ్యూనికేట్ చేయడంలో వారి సామర్థ్యాన్ని ప్రదర్శించారు. విద్యార్థులు తమ వ్యవస్థాపక నైపుణ్యాలను పరీక్షించడానికి, వారి సజనాత్మకత, ఆవిష్కరణ, వ్యాపార చతురతను ప్రదర్శించడానికి ఇది ఒక ప్రత్యేకమైన అవకాశం. విద్యార్థులు వారి న్యాయమూర్తుల సహాయంతో ప్రాజెక్ట్‌ను ఎలా ప్రారంభించాలి, వారి లూప్ హెూల్స్‌లోని లోపాలను కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఆర్ఐటీ సెక్రెటరీ మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఏ ఎంటర్‌ప్రెన్యూర్ వెంచర్ విజయవంతమవాలన్నా ఎంతో కీలకమైన మార్కెటింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను విద్యార్థులు ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమం వేదికగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, డాక్టర్ రాధికా దేవి-డీన్ బలరాం, భాస్కర్, డాక్టర్ శిరీష, సాయి కష్ణ శుభాంగి రావు,, డాక్టర్ అచ్చిరెడ్డి, విభాగ అధిపతి, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్, తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని తెలుగు తల్లి నగర్ నూతనంగా చేపడుతున్న పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కె. పి వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధిలో ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మఖ్సూద్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మహిళా భవన్ పనుల పరిశీలన



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని, వెంకట్ రామ్ రెడ్డి నగర్ లో 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న మహిళా భవన్ పనులను స్థానికులతో కలిసి కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సతీష్ గట్టోజి, నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్లు, బస్తీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కార్మికుల మహాధర్నాను జయప్రదం చేయాలి



నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ వద్ద శనివారం జరిగే మున్సిపల్ కార్మికుల మహా ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు పి నాగేశ్వర్ కే జంగయ్య పిలుపునిచ్చారు. గురువారం గోషామహల్ యోజక వర్గంలో పలు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి కార్మికులకు కరపత్రాలను అందించారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ స్వీపింగ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న హామీ అమలు, నెలకు రూ. 24,000 వేతనం సాధనకై శనివారం జీ హెచ్ ఎం సి హెడ్ ఆఫీస్ (కమిషనర్) వద్ద మహా ధర్నా (సీఐటీయూ అనుబంధ సంఘం జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో) నిర్వహిస్తున్నామన్నారు. దీర్ఘ కాలంగా పెండింగ్ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, సమస్యల పరిష్కారానికి కార్మికులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ మోటూరి స్వర్ణ, W/o. Late నర్సింహ్మారావు, H.No. 4-197, Plot No.05, Street No.06, శ్రీ సత్యసాయి నగర్, జిల్లెలగూడ, మీర్‌పేట, రంగారెడ్డి జిల్లా. మీర్‌పేట ప్రాంతంలో స్టీరింగ్ ఆటోలో ప్రయాణం చేయుచుండగా ఆమె భర్త యొక్క స్థిరాస్తి పత్రాలు Doc.No. 8772/1999 గల ఒరిజినల్ ప్రతాలు పోగొట్టుకున్నారు. ఆ పత్రాలు ఎవరికైనా దొరికితే మాకు అందజేయండి.

K. Srinivas Chauhan
Advocate
Balu Law Chamber
9866222461

మహారాజశ్రీ మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (మొదటి అదనపు జిల్లా జడ్జి) వారి కోర్టు హనుమకొండ

MATOP NO. 974 / 2022

బిట్వీన్ :
1) కుమ్మరి రాజమని
2) కుమ్మరి @ ఎర్రా అనిత
3) కుమ్మరి @ బండ సరిత
4) కుమ్మరి @ చిలుమల వసంత
..పిటీషనర్స్

మరియు

1) బుర్రా దామోదర్ మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్

నోటీసు

R2 : కమిషనర్, హెల్త్ & ఫ్యామిలీ, DM&HS ఆఫీస్ క్యాంపస్, సుల్తాన్ బజార్, అబిడ్స్, హైదరాబాద్.

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్స్, రెస్పాండెంట్ నెం.2 అయిన మీపై మోటారు వాహన ప్రమాద నష్టపరిహారం కోరుతూ పైన తెలిపిన కోర్టు నందు దావాను దాఖలు చేసినారు. ఇట్టి దావా ది. 29-08-2023 న వాయిదా ఉన్నది. మీరు స్వయంగా గాని లేక మీ తరపు న్యాయవాది ద్వారా గాని ది. 29-08-2023 న ఉ. గం॥ 10-30 ని॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

// కోర్టు వారి అనుమతితో//

CH. సదానందం
హన్మకొండ న్యాయవాది, హన్మకొండ
ది.18-8-2023 సెల్:94405 22536

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE IBRAHIMPATNAM:R.R. DISTRICT AT: IBRAHIMPATNAM
OS.NO. 529 OF 2021

Between:
Podishetti Shobha
.....Plaintiff
AND
G.Vlayalaxml Others.
....Defendats

To,
D1.G.Vijayalaxmi w/o Koteshwar Rao (D/o. Late S. Jangaiah) Aged about 43 years,Occ: Hose-wife, R/o. #Flat.No.506,Ushodaya Residency,Rock Town Colony, L.B.Nagar,Hyderabad.

Notice

Please take notice that the above mentioned case plaintiff filed suit and separate possession the case is coming for your appearance i.e. Defendent No.1, the Hon.ble Court was directed me to serve Notice To D1, and your are hereby directed to appear before this hon'ble court at, 10,30am on 04.09.2023 otherwise the suit will be heard In your absence

(BY ORDER OF THE COURT)
M/S. MOHD GULAM HYDER
J.P.MAHENDER
ADVOCATE'S,
Plot.No.57,Thirumala hills Colony, Ihrahimpatnam Municipality, Ranga Reddy Distict-501506. (Cel: 9912546709).

PUBLIC NOTICE

The general public hereby informed that **M.KRUPA SHANKER S/O. M.RAMAKRISHNA RAO,** aged about 46 years, Occ:Teacher, R/o. H.No.1-8-719, Nallakunta, Veg. Market Road, hyderabad., has approached the Shriram Finance Ltd., Miyapur Branch, Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned **M.KRUPA SHANKER S/O. M.RAMAKRISHNA RAO** and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Piece and Parcel of the Plot No.21 Part, (South Side Portion), admeasuring 200.0 Sq.Yds., in Sy.No.765, Situated at Rampally Village & Gram Panchayat, Keesara Mandal, Ranga Reddy District and bounded by:
NORTH: Plot No.21/Part.
SOUTH: 25' Wide Road.
EAST : 20' Wide Road.
WEST : Neighbours Land.

R. VENKATESHWAR RAO
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramalayam Temple, Kukatpaly, Hyderabad - 72.
Cell.: 9391093566, 8519985749
Email : Venkateshwarraoadv@gmail.com

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ ఫ్లాట్ నెం.711 సదరన్ పార్క్‌లో 140 చదరపు అడుగులు లేదా 117 చదరపు మీటర్ల గల విస్తీర్ణం, బిల్ట్-అప్ ఏరియా 760చ.అ.ల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ & బిల్ట్‌అప్ ఏ రియాతో 790చ.అ.ల మొదటి అంతస్తులోని ఆదిబట్ల, ఇస్మాయిల్‌ఖాన్‌గూడ గ్రామం, రెవెన్యూ గ్రామం యొక్క లేఅవుట్ ప్లాన్‌లో సర్వేనెం. 2,(భాగం), 12(భాగం), 13(భాగం) మరియు 17లో మొత్తం బిల్ట్‌అప్ ఏరియా 1580 చ.అ.లకు వస్తుంది: ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఘట్‌కేసర్ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోవున్న సెమిఫర్నిష్డ్ రెసిడెన్షియల్ హౌస్‌ను కొనుగోలు చేయాలని భావిస్తున్నట్లు ఈ 'నోటీసు' ద్వారా ప్రజలకు తెలియజేయబడినది.

ఈ రెసిడెన్షియల్ హౌస్ శ్రీమతి పెద్దార్ల త్రివేణి భర్త పెద్దార్ల కరుణాకర్ రావు గారికి చెందినది. అమ్మకం, మార్ట్‌గేజ్, లీజు, లైసెన్స్, ట్రస్టు, తాత్కాలిక హక్కు, సౌలభ్యం, వారసత్వం, స్వాధీనం, అటాచ్‌మెంట్, తనఖా,చార్జీ, బహుమతి, లిస్పెండెన్స్ లేదా ఇతర మార్గాల ద్వారా పేర్కొన్న ఆస్తిలో ఏదైనా స్వభావం యొక్క ఏదైనా క్లైయిం కలిగివున్న అందరికీ లేదా ఎవరైనా దీని ద్వారా అభ్యర్థించబడతారు.

ఈరోజు నుండి 10 రోజులలోపు క్రింద పేర్కొన్న కార్యాలయ చిరునామాలో దిగువ సంతకంచేసిన వారికి అన్నిన సహాయక పత్రాలతో వ్రాత పూర్వకంగా తెలియజేయండి, లేనిపక్షంలో అటువంటి దావా ఉనికిలో లేదని మరియు అటువంటి దావా చట్టంలో ఉన్నప్పటికీ లేదా మరొక విధంగా ఉన్నట్లు భావించబడుతుంది. క్లైయిందారు/లు అటువంటి క్లైయిలను వదులుకున్నారని మరియు/లేదా అటువంటి క్లైయిమ్‌లనుఅమలుచేయడానికి దాని హక్కులను వదులుకున్నారని భావించ బడుతుంది మరియు అలాంటి దావా మా క్లయింట్ పై కట్టుబడి ఉండదు మరియు మా క్లయింట్ రిజిస్టర్ విక్రయ పత్రము అమలు చేయడంద్వారా పై పేర్కొన్న ఆస్తిని ప్రతిపాదిత కొనుగోలుతో కొనసాగిస్తారు.

స్థలం: హైదరాబాద్
తేది: 19-08-2023

బి.విష్ణురావు-న్యాయవాది,
గ్రౌండ్ ఫ్లోర్, SVSKL మాన్షన్స్,
3-6-369/ఏ/18, స్ట్రీట్ నెం. 1,
హిమాయత్‌నగర్,
హైదరాబాద్-500029
ఫోన్ నెంబరు: 8147072721

IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE MAHESHWARAM :: AT MAHESHWARAM
OS. NO 67 OF 2023

BETWEEN:
Sri. Gaddaguti Venkateh
.....Plaintiff
And
Sri. Gaddaguti Adivaiah and others .... Defendants

To.
M/s.Soundarya Real Estate Represented by Managing Director, Sri. MD.Fayyaz Yacoobi S/o. MD. Yacoobi Ali, Aged about 63 years, Occupation: Business, R/o. H.No.18-11-40/A/16, Jamal Banda, Barkas, Hyderabad - 500005.
....(Defendant No.6)

Take notice that the above suit is filed by the plaintiff for partition, separate possession and declaration of registered sale deed as null and void and has no binding effect on plaintiff and correction of revenue records in respect of suit schedule property. The Honourable Court was passed orders for substitute service of summons to the Defendant No.6. The case is posted to 11-09-2023 for your appearance. If you fail to appear in the above said Honourable Court on the above said day at 10-30 AM, in person or through Advocate, then the case will be decided in your absence as per law.

//BY ORDER OF THE COURT//
KASOJU SAIKIRAN
ADVOCATE
Office # H.No. 1-62, Chippalapally Village, Kandukur Mandal, Ranga Reddy District, Telangana State - 501359, Cell No. 8185070928 (Counsel for Plaintiff)

IN THE COURT OF THE HON'BLE III ADDL.SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT AT : L.B.NAGAR
I.P. No. 71 of 2013

Between :
Sri. B. Tirumal Reddy S/o. Sri. B. Narsimha Reddy, Aged 43 years Occ: Passenger Auto Driver, R/o. H. No. 5-116/3, Rajalxmi Nagar, B.N. Reddy Nagar, R.R.Dist.
...Petitioner
And
1. Sri. Krishna Reddy, So/. Not Known, Aged Major,Occ: Business Plot No. 112/4, Sree Venkateshwara Colony, Hastinapuram, Hyderabad -74
2. Sri. Srinivas, S/o. not Know, Aged Major, Occ: Not Know, H.No. 7-13-731, NTR Nagar, L. B. Nagar, R.R.Dist
...Respondent No.10 & 14

NOTICE

Please take notice that, Petitioner herein have filed the above Insolvency Petition to Declare him as insolvent and Hon'ble court has posted the case on 31-08-2023 and same is coming for your appearance. If you has any objections, make it convenient to appear on **31-08-2023 at 10.30 A.M.** before the above Hon'ble court either in person or through your advocate/s, failing which the matter will be decided as per law.

(By order of the court)
VIKAS MADHIKAR,
Advocate,
#Flat No.304, Balaji Estate, New Gaddiannaram, Dilsukhnagar, Hyd-60.
Cell : 9848063512

కోరు వారి ఉత్తర్వు మేరకు పత్రిక ప్రకటన
మహారాజ శ్రీ గౌరవ జూనియర్ సివిల్ జడ్జి నందు
దేవరకొండ
O. S. NO 99 OF 2921

బిట్వీన్:-
మైలారం వెంకటేశ్ ......వాది
మరియు
1) గోదేటి మైలారం లక్ష్మమ్మ
భర్త :- మల్లయ్య, వయసు 32 సం॥లు
వృత్తి: గృహిణీ, నివాసము -తక్కలపల్లి గ్రామము, చింతపల్లి మండలం, నల్గొండ జిల్లా
2). పల్లపు పద్మ, భర్త వెంకటేశ్ తండ్రి మల్లయ్య, వయసు 30 సం॥లు వృత్తి వ్యవసాయము, నివాసము కృష్ణరాయని పల్లి గ్రామము కుంపల్లి పోస్టు చింతపల్లి మండలము,నలగొండ జిల్లా
3) వంగూరి శ్యామల, భర్త యందగిరి, తండ్రి మల్లయ్య 33 సం॥లు వృత్తి వ్యవసాయము నివాసము 5-29, డి.యన్. ఆర్ కాలని జిల్లెలగూడ గ్రామము అస్తినాపురము, సరూర్ నగర్ మండలము, రంగారెడ్డి జిల్లా .... ప్రతి వాదులు

పైన తెలిపిన వాది, ప్రతివాదులగు మీపైన పైన తెలుపబడిన కోర్టు యందు ఆస్తి విభజన కొరకు మీపైన దావా నెం. 99 ఆఫ్ 2021 వేసి యున్నారు.పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు దావతో 1 నుండి 3 వరకు ప్రతివాదులు మీ హాజరు నిమిత్తము పై కోర్టు వారు తేది. మరియు తేది. 6-9-2023 కి పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు జారి కొరకు ఆర్డరు వేసి ఉన్నారు. కావున తేది 6-9-2023 కి మీరు స్వయముగా గాని, మీన్యాయవాది ద్వార గాని పై కోర్టులో అజరు పడి పై కేసు విశయమై మీకే మేని అక్షేపణలు ఉన్న యెడల కోర్టులో కోర్టువారికి తెలియజేసుకో గలరు లేనియడల కోర్టు వారు పై దావాను మీ పరోక్షములో విచారించి తరు తీర్మానము చేయుదురని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది

వాయిదా తేది 6-9-2023 ఉదయము 10గల 30 ని॥లకు

జి. చెంద్ర శేఖర్
కె. హరిత
అడ్వకేట్స్

IN THE COURT OF THE ADDL SENIOR CIVEL JUDGE (FTC) AT:GUDIVADA
I.A.No. 944/2022
IN
OS.NO.220/2018

Between:
Parvathaneni Gangaiah Chowdary
Petitioner / plaintiffs
VS
INDIAN Oil Corporation (to Southern Regional OFFICE CHENNAI,Rep by it's Regional officer and 3 others
...Respondents/Defendant 1 to 4

To,
4th Respondent Defenfant Paravathaneni Srena Venkata Chowdary is being Minor Rep by her mother. natural garden Paravathaneni Lavanya) w/o Gangaiah Chowdary, FLAT NO. 301,Sai Residency, Hydernagar miyapur, HYDERABAD

పై నెంబరు I.A.No. 944/2022 మరియు OSNO 220/ 2018 నందు 4వ రెస్పాండెంట్ / 4వ ప్రతివాది యొక్క హాజరు నిమిత్తం ది. 01-09-2023 వ తేదిన శ్రీ కోర్టు వారు వాయిదా వేసినారు ఉదయం 10:30 గం॥లకు పై తేదిన పై కోర్టు వారి ఎదుట హాజరై ఏమైన మీ అక్షేపణలు ఉన్న యెడల స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని తెలుపుకోనవలెను లేనియెడల సదరు I.A.No. 944/2022 మరియు OSNO 220/ 2018 నందు మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని యుండు మూలంగా తెలియపరచడమైనది.

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

ఇట్లు
మండవ రాజేష్
పిటీషనర్ల తరపు న్యాయవాది
9849065276

PUBLIC NOTICE

The general public are hereby informed that **1.Sri.Syed Fayaz S/o Late Syed Subhan 2. Sri Syed Ali S/o Late Syed Subhan** has approached M/s Shriram Finance Ltd, Chikkadpally Branch, Hyderabad, for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) days from today, failing which the loan amount will be sanctioned to **1.Sri.Syed Fayaz S/o Late Syed Subhan 2. Sri Syed Ali S/o Late Syed Subhan** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the part and parcel of open plot No.15, in Sy.No's. 14,15,146 & 147,admeasuring an area of 91.39Sq.Yds equivalent to 76.41 Sq. Mtrs (out of 278.0Sq.Yds) situated at Kothapet Village, Balapur Mandal (Previously under Saroor Nagar Mandal) under Jalpally Muncipality, Ranga Reddy District, Telangana State, and Bounded as follows:
NORTH : Neighbor's
SOUTH : Road 20'-0" Wide
EAST : Part of Plot No.15
WEST : Neighbor's

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE I ADDL DISTRICT AND SESSION JUDGE CUM METROPOLITAN SESSIONS JUDGE CUM ADDL FAMILY COURT MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : MALKAJGIRI
G.W.O.P. NO. 60 OF 2023

Between :
Rachakonda Shireesha and 2 others ... Petitioners
AND
All Concerned
... Respondents

To
All Concerned,

Whereas the Petitioners herein above have filed a petition under Guardian and Wards Act to appoint the Petitioner as a guardian of minor children namely Rachakonda Akshara (minor daughter), Rachakonda Aarav Rudra (minor son) and to permit the petitioner to sell minors interest in petition schedule property, Anyone having any objection has to appear either in person or through pleader with defense if any on **05.09.2023 at 10:30 am** on the above said date before the Hon'ble court, failing which petition will be heard and determined ex-parte and orders passed accordingly.

SCHEDULE OF PROPERTY

All that the residential Flat No.203, bearing municipal No.1-4-69/4/203, Second floor of "Om Sai Enclave" admeasuring 1030 Sq.Feet along with undivided share of 35.00 Sq.Yards out of 654 Sq.Yards, on Plot No.14, in Survey No.22, with super built up area 1030 Sq. Ft., including common area and car parking, situated at Om Sai Enclave, Brundavan Nagar, Habsiguda, covered under Ward No.1, Block No.4 of Uppal Municipal Circle, within the limits of GHMC, Uppal Mandal, Medchal-Malkajgiri District and bounded by:
Flat Boundaries:
North : Open to Sky
South : Open to Sky and Lift
East : Corridor
West : Open to Sky

(BY ORDER OF THE HON'BLE COURT)
(K. Yadagiri Rao)
Advocate
207 & 208, Aditya Tower, Vinayak Nagar, Neredmet, Secunderabad-56

IN THE COURT OF I ADDL. CHIEFJUDGE :CITY CIVIL COURT, AT:SECUNDERABAD
I.A.No. 2298 OF 2022
IN
A.S.SR.No. 3280 OF 2021

Between:
Nara Venkatesh
....Petitioner/ Appellant
AND
The Central Bank of India Seethafalmandi Branch &another
...Respondents/ Respondents
All concerned ..Repondent No.2

Please take notice that the above named Petitioner/Appellant has filed the above appeal against you and above Respondent No.1 there is delay of 570 days in filing the above appeal against judgment and decree passed in S.O.P.No. 34/2017 dated 15-10-2019 and the above section-5 limitation net petition & posted to 14-9-2023 for objections of the Respondent No.2. If any person or persons have any objections on behalf of the Respondent No.2 may appear before the above mentioned court on 14-09-2023 at 10:30 A.M. through Person or their advocate otherwise the Hon'ble Court may be pleased to pass on appropriate order in the above Case,

(BY ORDER OF THE COURT)
P. KAMALAKAR,
Advocate.
1-4475/2/ Gandhinagar, New Bakaram, Hyderabad.
CELL No .9885043415

PUBLIC NOTICE

The general public are hereby informed that **MOHD.OMER , S/O LATE.MOHAMMED IBRAHIM**, R/o H-No: 20-7-44/28, QAZIPURA, HYDERABAD, TELANGANA STATE, has approached M/s Shriram Finance Ltd , Attapur Branch Hyderabad for depositing her title deeds by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to MOHD.OMER, S/o.LATE. MOHAMMED IBRAHIM, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that theHOUSE BEARING MUNICIPAL NO.18-13-8/M/584/1, ON PLOT NO.584, admeasuring 100.00 Sq.Yards or equivalent to 83.61 Sq.Meters, Situated at Mohammed Nagar, Bandlaguda, Hyderabad. T.S and bounded by:
Boundaries of property:
NORTH : Neighbour's
SOUTH : 20 Feet Wide Road;
EAST : Neighbour's H.NO.18-13-8/M/584;
WEST : Neighbour's H.NO.18-13-8/M/587;

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

Summons
IN THE COURT OF THE HONBLE XII ADDL. JUNIOR CIVIL JUDGE AT :: RAJENDERA NAGAR
O.S.. No. 529 of 2022

Between: -
Sri Bijarapu Babaih and others
.... Petitioners/Respondents.
AND
1. MRO Shamshabad
2. All Concerned
..... Respondents/Petitioners

Please take notice that the above named petitioner filed petition for set aside the Experty orders passed in O.S.. No. 529 of 2022pending on the file of HON-BLE XII ADDL. JUNIOR CIVIL JUDGE AT :: RAJENDERA NAGAR and same is posted on 22-08-2023 at 10.30 A.M for your appearance and counter, Therefore you are hereby requested to make your appearance either in person or through advocate duly instructed on 22-08-2023 at 10.30 A.M.before the above said hon'ble court and file your counter if any ,failing which the matter will be heard in your absence.

By order of the court
Sri N. RANJITH KUMAR,
Advocates
Chambers at 2-48 Narkuda ShamShabad Ranga Reddy dist
8247529716

IN THE COURT OF LIONTLE VII SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD
E. P. NO. 129 OF 2022
IN
O.S. NO. 940 OF 2017

BETWEEN:
SMT. A. VIJETH A @ SUNITHA W/o A. Laxma Reddy, R/o. H.No. 2-2-283, BagAmberpet, Hyd
...Decree Holder/Plaintiff
AND
P. RAGHAVENDRA REDDY S/o Late Sudharshan Reddy, R/o H.No. 6-7-63/82 (plot no 82), Saptagiri Colony, Mansurabad, Ranga Reddy District
...Judgment Debtor/Defendant

Take Notice that Hon'ble VII Addl. Senior Civil Judge, CCC, Hyderabad ordered sale of scheduled property mentioned below for proclamation of sale of property on 06.09.2023 as judgment debtor failed to pay E.P amount of Rs.16,43,105.5/-. Said scheduled property is free from all statutory encumbrances. Market value of said is Rs.18,45,600/-, Intending purchasers may approach lion'ble Court with proposal to purchase said property on 06.09.2023 at 10:30AM. Intending purchasers may check documents relating to said property. Property is under attachment before judgment by order of Hon'ble Court dated 08.09.2017 at instance of decree holder. Property is under possession of judgment debtor through tenants. Judgment Debtor is registered owner and possessor of schedule of property by virtue of execution and registration of gift deed no. 6810/2000 dated 30.12.2000

SCHEDULE OF PROPERTY

All that the western side portion of ground and first floor residential house baring no. 23-88/10 situated at Ramakrishria Nagar Colony, Malkajgiri Mandal, R.R. District and bounded by
EAST : Remaining portion of house no. 23-88/10, WEST : 66 feet wide road. NORTH : H. No. 23-88/11 SOUTH : 100 feet wide road

(BY THE ORDER OF THE HON'BLE, COURT)
M/s.
A. SANJEEVA REDDY
BANDARI PRASHANTH
RAMESH NEELAKANTAM
Advocates
Office # 2-2-185/3/C/I Bagh Amberpet, Hyderabad-13
Cell:7569545040&9502450101

IN THE COURT OF THE HON'BLE AJCJ CUM VII AMM, RANGA REDDY DISTRICT, AT.HAYATNAGAR
O.S. NO. 631 OF 2023

BETWEEN:
1. K.Narasimha, S/o.Late.K.Hanumanthu, Aged:90 Years, Occ:Agriculture.
2. K.Hanumanthu, S/o. K.Narasimha Aged: 47 Years, Occ:Car Driver.
3. K.Venkatesh, S/o. K.Narasimha Aged: 45 Years, Occ:Business.
4. A.Alivelu, C/o. A.Venkataramana Aged: 40 Years, Occ:Housewife.
5. K.Bharathi, D/o. K.Narasimha Aged: 37 Years, Occ:Housewife.
(ALL ARE R/O.H.NO.9-294, M K KALA NAGAR, MEERPET, SAROORNAGAR, R.R -500097)
...PLAINTIFFS.
AND
1. THE THAHASILDAR, ABDULLAPURMET MANDAL
2. ALL CONCERNED.
... DEFENDANTS.

Whereas the Plaintiffs above named field the case against the Defendants Suit for Declaration TO DECLARE THEM AS LEGAL HEIRS OF Smt.Late.K.Yadamma, and the same was posted to 29/08//2023. The "ALL CONCERNED" are therefore directed to appear before the above court either in person or through your pleader with your defense if any at 10.30 AM on the above said date, failing which the above suit will be heard and determined ex-parte.

//BY ORDER OF THE HON'BLE COURT//
J.VENKAT RAM REDDY
ADVOCATE
Flat No.301,Veenusvilla Apts,,Srilaxminagar,LB Nagar,Hyderabad -68
Mobile: 9849702358
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE M.A.C.T. CUM I[st] ADDL. DISTRICT JUDGE, AT: KAMAREDDY
O.P.No. 33 of 2022

Between:
Badavath Sushila & others
...Petitioners
And
Gaddam Saidi Reddy & another
...Respondents

To, Respondent No.1
Gaddam Saidi Reddy S/o Narsi Reddy, aged about (57) years, Caste: Reddy, Occ: Govt. Employee as Chief Planning Officer, Planning Department and Driver cum Regd. Owner of Car bearing No.TS-07-FR- 3218, R/o H.No.1-8-702/45/2, Padma Colony, Nallakunta, near Ushodaya Park, Hyderabad.

Take notice that the petitioner has filed the above O.P against you and others and notices sent to you several times; same were unserved as unclaimed. The above case is posted on **28-08-2023** for your appearance in the above court. You respondent No.1 is hereby informed to appear in the above court on **28-08-2023** at 10.30 am in person or through Advocate, failing which the matter will be heard and decided in exparte.

//By order of the Court//

KANUGANTI DEVARAJ
Advocate
Kamareddy,
Cell: 9989258306

IN THE COURT OF THE HON'BLE XI ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT, HYDERABAD
E.P.NO.1795 OF 2019
IN
I.A.OP NO.732 OF 2013

In the matter of
Ch.Buddhavataram Raju & others
....Decree Holder
Versus
The Special Deputy Collector, Land Aqcuisition, GHMC, Hyderabad, ...Judgement Debtor
To.
The Public at large

The Public at large is hereby informed that the following properties belonging to the above Judgement Debtor will be sold in Public Action at 10.30 a.m. onwards on 31.08.2023, in the premises of the City Civil Court, Hyderabad.

The interrested parties may participate in the above said Auction. More particulars can be ascertained from the Central Nazarath, City Civil Court, Hyderabad, or from the Advocate undermentioned during working hopurs on all working days.

LIST OF ARTICLES PROPOSED TO BE SOLD IN PUBLIC AUCTION

1. Computer Monitos - HP Company With CPU -4 Nos.
2. DELL Company Monitors with CPU - 4 Nos.
3. Steel Almirahs - 10Nos.
4. Cieling Fans - 10Nos.
5. Office Charis - 20Nos.
6. Executive Chairs with Executive Table -1 No.
7. Cooler-2 Nos.
8. Plastic Chairs - 10No.
9. Xerox Machine - Canon Company -1 No.
10. Canon printers -2 Nos.
11. HP Printer -1 No.
12. Voltas Company Ac-1 No.

//BY ORDER OF THE HON'BLE COURT//
(V.L.N. Chary)
Advocate
3-5-1097, 1st Floor, Opp.Blood Bank, Narayanguda, Hyderabad
Ph: 9848076543

THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE MAHESHWARAM :: AT MAHESHWARAM
IA. NO 392 OF 2023
IN
O.S. NO 67 OF 2023

BETWEEN:
Sri. Gaddaguti Venkatesh
....Petitioner/Plaintiff
And
Sri.Gaddaguti Adivaiah and others
....Respondents/Defendants

To.
M/s Soundarya Real Estate Re presented by Managing Director, Sri. MD. Fayyaz Yacoobi S/o. MD. Yacoobi Ali Aged about 63 years, Occupation: Business, R/o. H.No.18-11-40/A/16, Jamal Banda, Barkas, Hyderabad - 500005.
....Respondent No.6/ Defendant No.6)

Take notice that the above petition is filed by the Petitioner/Plaintiff praying that the Honourable Court may be pleased to grant AD-INTERIM INJUCTION ORDER restraining the Respondents/ Defendants, their GPA Holders from alienating or creating any kind of charge or encumbrance over the PETITION SCHEDULE PROPERTY to the third parties till the disposal of the suit, pending disposal of main suit. The Honourable Court was passed orders for substitute service of Notice to the Respondent No.6/ Defendant No.6. The case is posted to 11-09-2023 for your appearance. If you fail to appear in the above said Honourable Court on the above said day at 10-30 AM, in person or through Advocate, then the case will be decided in your absence as per law.

//BY ORDER OF THE COURT//
KASOJU SAIKIRAN
ADVOCATE
Office # H.No. 1-62, Chippalapally Village, Kandukur Mandal, Ranga Reddy District, Telangana State - 501359, Cell No. 8185070928 (Counsel for Plaintiff)

IN THE COURT OF THE HON,BLE ADDL JUNIOR CIVIL JUDGE CUM VII METROPOLITION MAGISTRATE RR DISTRICT HAYATH NAGAR
I.A.No. 748 0F 2021
IN
OS.No.370 OF 2021

Between:
N. Janga Reddy
...Petitioner/Plaintiff
AND
Ch Thirupathi Reddy & anthers
...Respondent/Defendants

To
1.Ch Thirupathi Reddy S/o Malla Reddy Aged 45 years Occ Business
2.J Urmila W/o Not known Aged 42 years Occ: Business Both are R/o H.No 9-7-92/ 1,Durgam bavi Nagar Colony Champapet,R.R District.

NOTICE

Please do take notice that the Plaintiff filed the I A No 748/2021 in Suit O S No. 370/2021 for perpetual injunction against you before Hon'ble Court, the Hon'ble Court posted the above, suit on 24-08-2023 for Your appearance, and counter thereof failing which the matter will be heard In your absence and decide according with law.

(BY THE ORDER OF THE HON'BLE, COURT)
Mohd.Mumtaz Pasha
ADVOCATE-HIGH COURT
9-179/ UPPal Hyderabad
Ph:9848161551

PUBLIC NOTICE

The general public hereby informed that to **JUPALLY RAYAGIRI S/O. JUPALLI BHUMAIAH** Aged about 58 years, Occ: Business, R/o. House No.4-33-92, Venkateswara Nagar, Near Government School, Asbestas Colony, Kukatpally, Medchal-Malkajgiri District. has approached the Shriram Finance Ltd., Nizampet Branch., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to JUPALLY RAYAGIRI S/O. JUPALLI BHUMAIAH, and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Eastern Part of bearing House No.4-33-91 (PTIN No.1140402355), Consistng of 350 Sft., (ACC), admeasuring 50 Sq. Yds., (out of 100 Sq.Yds), Situated at Venkateswara Nagar, Kukatpally Village, Kukatpally Mandal, and Municipality, Medchal-Malkajgiri District., and bounded by:
BOUNDARIES OF EASTERN PART OF BEARING HOUSE NO.4-33-91: NORTH : 20' Feet Wide Road. **SOUTH** : Neighbours (Ravi Sagar) House No.4-33-88. **EAST** : Neighbours (Ramu Sagar) House No.4-33-95. **WEST** : Western Part of House No.4-33-91.

By
R. VENKATESHWAR RAO
Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.
5-3-29, Near Ramalayam Temple, Kukatpaly, Hyderabad - 72.
Cell.: 9391093566, 8519985749
Email : Venkateshwarraoadv@gmail.com

మహరాజ్య శ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
కల్వకుర్తి,నాగర్‌కర్నూల్ జిల్లా
ఒ.యస్.నం.341 of 2021

మధ్యన :-
గోలి నర్సింహ్మ రెడ్డి
......పిటీషనర్/ వాది.
మరియు
గోలి శారద మరియు ఇతరులు
......రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టూ..
1.గోలి యశ్వంత్ రెడ్డి **S/o** లేట్ శేఖర్ రెడ్డి వయస్సు: 25 సం॥లు,వృత్తి;స్టుడెంట్
2.గోలి నిషిత **D/o** లేట్ శేఖర్ రెడ్డి,వయస్సు ; 23సం॥ లు,వృత్తి;విద్యార్థి ఇద్దరి గ్రామము.ఇంటి నెంబర్ 45/4 95/1, ప్రశాంత్‌నగర్,అపొసింట్ కమ్యూనిటి హాల్, మల్కా జ్‌గిరి,హైదరాబాద్.గార్ల పైన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కల్వకుర్తిలో గోలి నర్సింహ్మరెడ్డి**S/o late G**.మెహ న్ రెడ్డి **Age;64**సం॥లు,వృత్తి;వ్యవసాయం గ్రామము ఇంటి నెం.44-12 రామ ఎన్‌క్లేవ్-4 బండగ్‌పేట్, రంగారెడ్డి జిల్లా గారు బాగపరిష్కారం కొరకు సర్వేనెంబర్ 676/**EE** విస్తీర్ణం ఎ 05-14 గుంటలు చెర్యేర్ గ్రామ శివారులో గల భూమిపై దావా వేయడం జరిగింది.అట్టి దావా నెం.ఒ.యస్.నం. 341/2021 జూనియర్ సివిల్ జడ్జి కల్వకుర్తి నుండి ఎన్ని సార్లు మీకు సమన్ పంపినా తీసుకోవడం లేదు.కావున మీరు గాని మీ తరుపున న్యాయవాది తో గాని మీరు తేది.22-08-2023 నాడు ఉదయం 10;30 గంటలకు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కల్వకుర్తిలో హాజరు కాగలరు.లేని యెడల మీ పైన వ్యతిరేకంగా కల్వకుర్తి కోర్టు వారు మీపైన పరోక్షంగా తీర్పు ఇవ్వబడును.

"కోర్టు ఉత్తర్వు ప్రకారం"

ఇట్లు
S.MALLESH
B.Com.,LL.B
ADVOCATE
KALWAKURTHY-509324.
Cell No;9948706089

PUBLIC NOTICE

The General Public is hereby informed that Sri.K.Sabari Girish & Smt. Padmasri S Iyer, R/o. H.No.7-2-1669, Flat No. B-712, on 7 th Floor, Eden-B Wing, building known as 'CASA PARADISO' admeasuring flat area aggregate 1377 Sft (Carpet Area 1020 Sq.ft) together with undivided share of land equivalent to 46.63 Sq. Yds out of total 2581 Sq. Yds, land in Sy. No. 44, 45, 54, 55, 56/1/P & 59/P, situated at Fathenagar, now Sanathnagar, Hyderabad – 500 018 and bounded by: North: Unit No. 710, South: Unit No. 714, East: Open to Sky 4.5mtrs Lodha Internal Road & West: Unit No. 711, had purchased from Sanathnagar Enterprises Ltd., Rep by its Authorized Signatory Sri Umesh Chandra Lunkar and executed a Sale Deed Regd. as Doc. No. 2478/2016, dt. 28.12.2016 in the O/O SRO/S.R.Nagar. He had availed the Housing Loan from the SBI Kohinoor Banjara Branch, Hyderabad for purchase of the above said Apartment on 08.12.2016 and the said file was migrated to RACPC Madhapur and subsequently to RACPC Banjara Hills. At the time of availing the Housing Loan, he offered the same as collateral security and the said original Sale Deed is to be deposited in the bank to create an equitable mortgage. Whereas, the Builder had received the said original Sale Deed on behalf of the Vendee from the SRO/S.R.Nagar to hand over the same to the bank, but the said Original Sale Deed was either misplaced in transit or not traceable. On 17.03.2023, Sri.K.Sabari Girish had closed his Housing Loan A/c No. 36301056343 and approached the bank for release of his Original Sale Deed Document. As such, the SBI RACPC Banjara Hills had lodged a complaint with the P.S. Banjara Hills, Hyderabad to investigate and issue a FIR for non-traceable certificate of the said document to avoid any future legal complications for transfer of property in the name of any third party. In case, if any person has found or any objection or claim in respect of the above said property, they may contact the undersigned within 7 (SEVEN) days from the date of publication of this notice, failing which any claim thereafter will not be entertained under any circumstances.

CH.GOVARDHAN RAO
M.A, LL.B. MBA, CAIIB, PGDCA, PGDIRPM, DBCL.
ADVOCATE
H. No. 4-190/42, Phase-1, Bhaskar Rao Nagar Colony, Sainikpuri, Secunderabad-500 094. (T.S)
Mob.No. 9441300650

మహరాజ్య శ్రీ ప్రథమ శ్రేణి
న్యాయమూర్తి,కమ్
జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
కల్వకుర్తి,నాగర్‌కర్నూల్ జిల్లా
STC NI No.16 of 2021

మధ్యన :-
నక్క వెంకట విషాల్ రెడ్డి
......పిటీషనర్
మరియు
సత్యకిరణ్ షశాంక్‌మరియు ఇతరులు
......రెస్పాండెంట్లు/నేరాస్థులు

టూ..
1.ఎస్.సత్య కిరణ్ షశాంక్ **S/o**రాజా శ్రీధర్,వయస్సు;23సం॥లు,వృత్తి; వ్యాపారం**R/o H.No.344,**సెకండ్ ఫ్లోర్ వసంత్‌నగర్,కూకట్‌పల్లి,రంగారెడ్డి జిల్లా.
2.ఎస్ రాజ శ్రీధర్ **S/o**సత్య నారాయణ, వయస్సు;50 సం॥వృత్తి; వ్యాపారం,నివాసము **R/o H.No.344,** సెం కడ్ ఫ్లోర్,వసంత్ నగర్,కూకట్‌పల్లి,రంగారెడ్డి జిల్లా.గార్ల పై శ్రీ నక్క వెంకట విశాల్ **S/o**శ్రీధర్ రేడ్డి,వృత్తి;సాఫ్ట్‌వేర్ ఇంజనీర్,**R/o H.No.1-1189-5B,NGO** కాలని, కాదిరి టౌన్,అనంతపూర్ జిల్లా,ప్రస్తుత నివాసము ఇంట °నం.129,**ARGYLE** అవెన్యు **Hounslow** లండన్, యూనైటేడ్ కింద్ డౌన్,రిప్రాజెంటేడ్ స్పెషల్ పావర్ ఆఫ్ అటార్నీ అతని తండ్రి నక్క శ్రీధర్ రెడ్డి**S/o**నక్కలక్ష్మారెడ్డి వయస్సు;55సం॥లు,వృత్తి;సినియర్ ప్రాజెక్టు మెనేజర్ **KCVR**ఇన్‌ఫ్రా ప్రాజెక్టు,లిమిటేడ్ (ప్రస్తుత నివాసము విద్యానగర్,కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా.గారు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి-కమ్-జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కల్వకుర్తిలో 80రూ॥లు 2,50,000/- కొరకు కేసు వేయడం జరిగినది.ఇట్టి కేస్ నంబర్ **STC NI 16** ఆఫ్ 2021 ఇట్టి కేసు మీ హాజరు కొరకు ఉన్నది.మీకు ఎన్ని సార్లు కోర్టు నుండి నోటిస్ పంపినా మీరు తీసుకోవటం లేదు.కావున మీరు తేది.21-08-2023 నాడు ఉద యం,10;30 గంటలకు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి -కమ్-జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కల్వకుర్తిలో మీరు గాని మీ తరుపున న్యాయవాదితో గాని హజరుకాగలరు .లేని యోడల మీకు పరోక్షంగా తీర్పు ఇవ్వడం జరుగు తుంది.

"కోర్టు ఉత్తర్వు ప్రకారంగా"

ఇట్లు
C.KRISHNAIAH
B.COM,BL
ADVOCATE
KALWAKURTHY
NAGARKURNOOL Dist.
S.MALLESH
B.Com.,LL.B
ADVOCATE
KALWAKURTHY-509324.
Cell No;9948706089

తిలక్‌నగర్‌లో బోర్ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-అంబర్‌పేట

నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళు తున్నానని, డివిజన్ అభివృద్ధికోసం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. ఈ సందర్భంగా తన సొంత నిధులతో బోరు పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం నల్లకుంట డివిజన్‌పరిధిలోని తిలక్‌నగర్‌లో స్థానికుల భ్యర్థుల కోరిక తిలక్‌నగర్‌లోని కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో బోర్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తిలక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ రాజేష్ సోమని, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ కులకర్ణి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రెసిడెంట్ మేడి ప్రసాద్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య పరిశ్రమలు ఒకటైన బంగారు డైమండ్ రిటైల్ వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ సోమాజిగూడ షోరూంలో బ్రైడల్ జువెలరీ షోను ప్రారంభించింది. ఈ సందర్భంగా మొదటి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని స్టోర్ హెడ్ మహమ్మద్ అలీ రిజై, జీజేశ్లు కలిసి ఈ షో ఈ నెల 18 నుండి సెప్టెంబర్ 2 వరకు కొనసాగుతుందని, నగరంలోని ప్రజలతోపాటు జిల్లాలకు చెందిన తెలంగాణ, ఆంధ్ర తెలుగు రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

ట్రాఫిక్ కష్టాలు తొలగించడానికే నూతన బ్రిడ్జిల నిర్మాణం

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ప్రజల ట్రాఫిక్ కష్టాలను తొలగించడం కోసం ప్రభుత్వం నగరంలో నూతన బ్రిడ్జిలను నిర్మిస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. నూతనంగా ఇందిరా పార్క్ నుంచి వీఎస్‌టీ వరకు రూ.450 కోట్ల వ్యయం తో నిర్మించిన స్టీల్ బ్రిడ్జిని శనివారం మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించనున్నట్లు శుక్రవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ బ్రిడ్జిని ఎమ్మెల్యే ముఠా గోపాల్, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఇతర అధికారులతో కలిసి బ్రిడ్జి ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఇందిరా పార్క్, ఆర్‌టీసీ క్రాస్ రోడ్డు, వీఎస్‌టీ జంక్షన్‌లలో వాహనాల రద్దీతో నిరంతరం ట్రాఫిక్ స్తంభించి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల ట్రాఫిక్ కష్టాలను దూరం చేయాలనే ఆలోచనతోనే మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చొరవతో 2.62 కిలోమీటర్ల మేర స్టీల్ బ్రిడ్జిని నిర్మించినట్లు తెలిపారు. ఈ బ్రిడ్జి శనివారం నుండి ప్రజలకు వినియోగంలోకి వస్తుందని, దీంతో వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయన్నారు. ఈ బ్రిడ్జికి మాజీ మంత్రి స్టీల్ బ్రిడ్జికి మాజీమంత్రి నాయిని నర్సింహారెడ్డి నామకరణం చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. త్వరలోనే మూసీ నది అభివృద్ధి పనులు ప్రారంభించనున్నట్లు, మూసీ నది వెంట ఇండ్లను నిర్మించుకొని నివసిస్తున్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించి పునరావాసం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, సుమారు 10 వేల మంది వరకు ఉంటారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు లక్ష్యం మేరకు ప్రభుత్వం నగరంలో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మిస్తుందన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణం కోసం 9.50 లక్షల వరకు ఖర్చు చేస్తుందని వివరించారు. జీహెచ్ఎంసీ నార్త్ జోన్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, ప్రాజెక్ట్ సీయీ దయానంద్, ఎస్‌ఈ రవీందర్ తదితరులు ఉన్నారు.

కార్మికులందరిని రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, అవుట్‌సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేసి కార్మికులందరిని రెగ్యులరైజ్ చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ట్స్ కాలేజ్ ఎదురుగా ధర్నా నిర్వహించారు. ఆల్‌యూనివర్సిటీస్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ (సీఐ టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో కార్మికులు దాదాపుగా 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కనీస వేతనాలు అమలు కాకపోవడం బాధాకరమని, వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్. మూర్తి మాట్లాడుతూ. అవుట్ సోర్సిం గ్ కార్మికులకు కనీసం జీతాలు పెంచాలని పలుమార్లు కోరామని ఇంతవరకు పెంచలేదని, కుక్స్, జూనియర్ కుక్స్‌కి, హెడ్ వైటర్స్‌కి దాదాపు 4 సంవత్సరాలనుండి జీతాలు పెంచకపోవటం దుర్మార్గమన్నారు. కార్మికులకు సమాన పనికి సమానవేతనం ఇవ్వాలి కానీ ,అది అమలు కాలేదన్నారు. మీరు చేసే న్యాయమైన పోరాటానికి ఎస్ఎఫ్ఐయ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఓయూ కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాలకి అనుగుణంగా కనీస వేతనం ఐన అమలుచేయాలని, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కార్మికుకందరిని పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కార్మికుల పీఎఫ్ డబ్బులు జమచేయాలని, లేనిపక్షంలో చట్ట పంమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం చేయాలని లేనియెడల కార్మికులందరిని సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సీతారాం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు, అనసూయ శ్యామల, నరేష్, నాగరాజు, లక్ష్మణ్ గౌడ్, సహాయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లలపై నిలబడి నిరసన

ఉస్మానియా యూనివర్సిటీ లో ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు తమను రెగ్యులరైజ్ చేయాలని మోకాళ్లపై నిలబడి విజ్ఞప్తి చేశారు. ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కట్టా.వెంకటేష్, సూర్యచందర్, ఎడ్ల అంజయ్య మాట్లాడుతూ గత 25సంవత్సరాలనుండి అతి తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకుం టున్నామని, రాష్ట్రంలోని ఇతర శాఖలలో ఏవిధంగా అయితే రెగ్యులరైజ్ చేశారో మమ్మలిని కూడా రెగ్యులరైజ్ చేసి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. డాక్టర్. వీరేశం, అభిలాష్, సంతోష్, సి.శ్రీనివాస్, సతీష్, మల్లికార్జున్, అరుణ్, అక్బర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు బేగంపేట డివిజన్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్ర

- బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరి

నవతెలంగాణ-బేగంపేట్



ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజే యడం తోపాటు ప్రజాసమస్యలను, తెలుసుకునేందుకు ఈనెల19వ తేదీ నుండి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బేగంపేట డివిజన్లో పాదయాత్ర చేపట్టనున్నట్లు బేగంపేట డివిజన్ కార్పొరేటర్ టి.మహేశ్వరి తెలియజేశారు. శుక్రవారం బేగంపేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజక వర్గం బేగంపేట డివిజన్‌లోని 5రోజులపాటు చేపట్టే పాద యాత్ర ప్రకాశ్ నగర్‌లోని రామలింగేశ్వర స్వామి దేవా లయం నుండి ఉదయం 8గంటల నుండి ప్రారంభమ వుతుందన్నారు. ప్రకాశనగర్ నుండి ప్రారంభమై ప్రకాశ నగర్ కాలనీ, వికార్ నగర్లోని కాలనీ, బస్తీల గూండా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమా పథకాలను ఎమ్మెల్యే కృష్ణారావు ఇంటింటికి వివరిస్తారని, అదే విధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను తెలుసుకొని వాటిని పరిష్కారిస్తార న్నారు. డివిజన్‌లోని ఇప్పటికే సీసీ రోడ్లు, వీధి దీపాలు, డ్రయినేజీ, మంచినిటీ నూతనంగా వేయించామన్నారు. ఎమ్మెల్యేకు పెద్ద ఎత్తున్న స్వాగతం పలికేందుకు కార్య కర్తలతో పాటు ప్రజలు సైతం సిద్ధంగా ఉన్నారన్నారు. 24వ తేదీన సాయంత్రం 5గంటలకు బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ సభ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీని వాసయాదవ్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరు కానున్నట్లు తెలిపారు.

వర్ధమాన క్రీడాకారులను ప్రోత్సాహించాలి : సాయిబాబా



నవతెలంగాణ-ఓయూ

వర్ధమాన క్రీడకారులను మరింత ప్రోత్సహించాలి వివిధ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి తెలంగాణ ఖ్యాతిని విశ్వవినువీధిలో ఇనుమడింపజేస్తున్న వర్ధమాన క్రీడకారులను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రముఖ సంఘసేవకుడు, కాంగ్రెస్ సీనియర్ లీడర్ నాగులూరి సాయిబాబా అన్నారు. చిలకలగూడ నాగులూరి వెల్ఫేర్ అసోషియేషన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సంయుక్త భారతీయ ఖేల్ ఫౌండేషన్ (ఎస్‌బీకేఎఫ్) ఆధ్వర్యంలో దుబాయ్‌లో ఇటీవల జరిగిన బాక్సింగ్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన సికింద్రాబాద్ నామాలగుండుకు చెందిన మామిడి దేవానందనంకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతు సికింద్రాబాద్‌లో పలు క్రీడలకు చెందిన వర్ధమాన క్రీడకారులు ఉన్నారని, వారిని అన్నివిధాల ప్రోత్సహిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు. తనవంతుగా ఆర్థికసాయం అందించారు. దుబాయ్‌లో జరిగిన బాక్సింగ్ పోటీల్లో 79 కిలోల విభాగంలో పాల్గొని థాయిలాండ్, శ్రీలంక, యుఏఈ, క్యూబా, దక్షణాఫ్రిక దేశాలకు చెందిన బాక్సర్‌లతో తలపడి బంగారు పతకం సాధించడం ఎంతో ఆనందంగా ఉందని విజేత దేవానందనం అన్నారు. కార్యక్రమంలో అసోషియేషన్ ప్రతినిధులు సతీష్, ఆంజనేయులు, ప్రమోద్, మిత్రులు మధు, సోను, అమ్రేష్, సంతోష్, పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌర సదస్సును విజయవంతం చేయండి
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్



నవతెలంగాణ-అడిక్‌మెట్

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్య క్షులు చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి రాష్ట్ర అధ్య క్షులు చీమా శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఉద్యమాలతో సాధించుకున్న రాష్ట్రంలో గత పది సంవత్సరాలలో తెలం గాణ ఉద్యమకారులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, రాష్ట్రం కోసం త్యాగం చేసిన ఉద్యమకారుల కుటుంబాలు కష్టంగా జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి ఉద్య మకారులను ఆదుకోవాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల తమ మేనిఫెస్టోలో చేర్చాలన్నారు. తెలంగాణ ఉద్యమ కారులను తెలంగాణ స్వతంత్ర సమరయోధులుగా గుర్తిం చాలని, ప్రతి ఉద్యమకారునికి పెన్షన్ ఉచిత బస్ పాస్ ఆరోగ్య కార్డులు సంక్షేమ పథకాల్లో 20శాతం కోటా కేటాయించాల న్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్య మకారుల ఫోరం ఉపాధ్యక్షులు పరిధుల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి సురేందర్, కన్వీనర్ జంగా సుదర్శన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి







- సర్వాయి పాపన్న చరిత్రను పల్లె పల్లెకు తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరుస్తాం
- తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-అడిక్‌మెట్

సర్దార్ సర్వాయి పాపన్న చరిత్రను పల్లె పల్లెకు తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరుస్తామని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు భూపతి వెంకటేశ్వర్లు, సీనియర్ నేత రఘుపాల్, తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యం.వి రమణలు హాజరై పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆధిపత్యంపై ఆయుధమై దేశంలో తొలి తిరుగుబాటు జెండాను ఎగరేసిన తొలి ధిక్కార ఎజెండా సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. మూడున్నర శతాబ్దాల క్రితం ఈ పేరు ఒక సంచలనం అని, ప్రపంచంలో సోషలిజం పుట్టకముందే, మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్, మావోల తిరుగుబాటు ఇజాలు రాక ముందే పీడిత వర్గం శంఖం ఊది వర్గ పోరు నడిపినవారు పాపన్న అని అన్నారు. సీనియర్ నేత రఘుపాల్ మాట్లాడుతూ పాపన్న స్ఫూర్తితో మరిన్ని పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి. రమణ మాట్లాడుతూ పూలే కంటే ముందే సామాజిక న్యాయం ప్రపంచానికి అందించినవారు పాపన్న అన్నారు. పావన్న చరిత్రను పల్లె పల్లె కు తీసుకుపోయి చైతన్య పరచడం కోసం ఆయన చరిత్రను జీవత పోరాట చిత్రాల ప్రదర్శనగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని ఆర్ట్ ఎగ్జిబిషన్ ఐలమ్మఆర్ట్ గ్యాలరీలో ఏర్పాటు చేశామని తెలిపారు. ఎగ్జిబిషన్ చూసిన ప్రతి ఒక్కరూ ఉత్తేజం పొందుతున్నారన్నారు ఈ కార్యక్రమానికి చేతివత్తుల నాయకులు పైళ్ల ఆశయ్య, గిరిజన సంఘం శ్రీరాం నాయక్, వత్తి సంఘాల నాయకులు గుమ్మడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులు

పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే ఎం.గోపాల్

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి అని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాంనగర్ గౌడ సంఘం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమ సుందరం సంయుక్త ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సభ శుక్రవారం జరిగింది. రాంనగర్ చౌరస్తాలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూసర్వాయి పాపన్న చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని, అన్నిమార్గాలకు ఆదర్శమైన మహోన్నత నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమ సుందరం, యాదగిరి గౌడ్, బాలరాజు గౌడ్, మహేష్ గౌడ్, సుదర్శన్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, అశోక్ గౌడ్, శివ, శ్రీనివాస్ గౌడ్ లతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జై సింహ, బిక్షపతి యాదవ్, కొండా సహదేవ్, దోమల రాజు నేత, సదా,పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకి నడుద్దాం : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట

బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ అని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా గోల్నాకా అలీకేఫ్ సెంటర్‌లో ప్రేమ్‌నగర్, పటేల్‌నగర్ గోల్నాక గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గౌడ వృత్తిని స్వీకరించినా, తెలంగాణ పౌరుషాన్ని, సామాజిక న్యాయ సూత్రాలను అణువణువునా నింపుకున్న మహాశక్తిగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ని అభివర్ణించారు.ఈ సందర్భంగా అక్కడే ఉన్న మహాత్మా ఫూలే విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఎన్ గౌతమ్ రావు, మాజీ అధ్యక్షులు బి.వెంకట్ రెడ్డి, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, స్థానిక నాయకులు గంధమాల ఆనంద్ గౌడ్, బి లింగం గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

బహుజనుల పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్-టీఆర్ఎస్ ఎడ్ల సుధాకర్ రెడ్డి

బహుజనుల పోరాటయోధుడు బహుజన హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప మహానుభావుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అంబర్ పేట నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారంసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లింగం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలికేఫ్ చౌరస్తాలో పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం పాపన్న గారు చేసిన పోరాటాలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు గరిగంటి రమేష్ ,మాజీ కార్పొరేటర్ పులి జగన్, యువ నాయకులు నాగేష్ గౌడ్ రాష్ట్ర మహిళా నాయకురాలు దేవిరెడ్డి విజిత రెడ్డి, మురళీకృష్ణ, ఉద్యమ నాయకులు జీవన్ గౌడ్. కోట్ల రాము,జనార్దన్, పాల్గొన్నారు.



గౌడ సంక్షేమ సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మిస్తా: క్రిశాంక్

నవతెలంగాణ-కంటోన్మెంట్



గౌడ్ సంక్షేమ సంఘం కమ్యూనిటీ భవనానికి నా వంతు సహకారం అందిస్తా నని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిశాంక్ అన్నా రు. శుక్రవారం బోయిన పల్లి లో గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సంక్షేమ సంఘానికి కమ్యూనిటీ హాల్‌ని సొంత నిధులతో సమకూరుస్తానని, నావంతు సహకారం అందిస్తానన్నారు. బోయిన పల్లి గౌడ్ సంక్షేమ సంఘం చైర్మన్ కృష్ణ గౌడ్ అధ్యక్షుడు కళ్యాణ్ గౌడ్,జనరల్ సెక్రటరీ రాజు, శ్రీనివాస్ గౌడ్- జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంక్షేమ సంఘం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటిని సరఫరా చేస్తున్నాం

- బేగంబజార్ జలమండలి మేనేజర్ బి.సందీప్ కుమార్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజలకు పరిశుభ్రతతో కూడిన తాగు నీటిని అం దిస్తు న్నామని బేగంబజార్ జల మండలి మేనేజర్ బి.సందీప్ కుమార్ చెప్పారు. శుక్రవారం అఫ్జల్ గంజ్ లోని జలమండలి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత మంచినీటి పథకం ద్వారా 20 వేలలీటర్లు ఉచితంగా ప్రజలకు తాగునీరు అందిస్తుందని, ఈ పథ కానికి నల్లా కనెక్షన్ వాటర్ మీటర్ ఉన్న వారు ఆధార్ నెంబర్ అను సంధానం చేసుకోవాలని సూచించారు. 20 వేల లీటర్లు మంచినీరు అనంతరం వాడే మంచినీటికి నల్లా బిల్లులు చెల్లించాలన్నారు. ఉచిత మంచినీటి పథకంకు ఎవరైనా అర్హులు ఉంటే ఇప్ప టికైనా ఆధార్ కార్డుతో ఆఫీసులో నమోదు చేసుకుని ఈ పథకాన్ని వినియో గించుకోవాలని సూచించారు. నల్ల మీటర్లు ప్రతి ఒక్కరూ తమ నల్లకనెక్ష న్లుకు అమర్చుకోవాలని,ఎవరైనా అక్రమంగా మీటర్ లేకుండా మంచినీటిని వాడితే చట్టపరంగా చర్యలు ఉంటాయని, పెండింగ్ మంచినీటి బిల్లులను వినియోగ దారులు వెంటనే చెల్లించాలని కోరారు.

ఇన్నోవేటర్స్‌ను అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఇంటింటా ఇన్నోవేటర్ పోటీల్లో విజేతలుగా నిలిచిన నలుగురు ఆవిష్కర్తలను 77వ స్వాతంత్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి అభినందించారు. సృజ నాత్మకతను ప్రోత్సహించడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతన ఆవిష్కరణలకు అవకాశం ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. జిల్లా నుంచి ఎంపికైనా నలుగురు ఇన్నోవేటర్స్‌ను మంగళవారం లక్డీకాపూల్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ప్రశం సా పత్రాలు, జ్ఞాపికలతో సత్కా రించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్ర మం కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సహాయం తీసుకుని తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. జిల్లా సైన్స్ అధికారి సి.ధర్మేందర్ రావ్, ఈడీఎం రజిత పాల్గొన్నారు.

విజేతలు వారి ఆవిష్కరణలు.. (1) నితిన్ రాజేష్ - మినీ పోర్టబుల్ సోలార్ పంప్, (2) గౌతమ్- టెక్ రెడ్, (3) డాక్టర్ పి.ఝాన్సీ లక్ష్మి- క్రాప్ ప్రొటెక్ట్ ఆంబిరెళ్ల, (4) రఘునందన్- వరల్డ్ చీపేస్ట్ మినీ లైబ్రరీ.

గోల్డ్‌లోన్ వ్యాపారాభివృద్ధిలో బ్యాంక్ఆఫ్ బరోడా

బ్యాంక్ ఆఫ్ బరోడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ కె.ఖురానా

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

గోల్డ్‌లోన్ వ్యాపార అభివృద్ధిలో బ్యాంక్ ఆఫ్ బరోడా ఎప్పుడు ముందుంటుందని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ కె.ఖురానా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రముఖ పబ్లిక్ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా దేశవ్యాప్తంగా కొత్తగా 251 గోల్డ్ లోన్ దుకాణాలను ప్రారంభించిందన్నారు.గోల్డ్ లోన్ వినియోగదారులకు బంగారంపై అతి తక్కువ రుణాలను అందిస్తుందన్నారు. తమ గోల్డ్‌లోన్ దుకాణాలు వినియోగదారులకు వ్యక్తిగతీకరించిన విధానంతో త్వరిత సేవలను అందిస్తుందని తెలిపారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



- విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలి
- రాష్ట్ర అధ్యక్షులు పి.మహేష్, ప్రధాన కార్యదర్శి ఎస్ వి.శ్రీకాంత్

నవతెలంగాణ-అడిక్ మెట్

విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ)రాష్ట్ర అధ్య క్షులు పి.మహేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్‌లు అన్నారు. పీడీఎస్‌యూ) రాష్ట్ర వర్క్ షాప్ విద్యానగర్ మార్క్స్ భవన్‌లో జరిగింది.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమ స్యలను పరిష్కరించడంలో విఫలమయ్యాయన్నారు. ప్రభుత్వాలు విద్యను మరింత సరుకుగా మార్చి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తొమ్మిది ఏండ్ల మోడీ ప్రభుత్వంలో దేశంలో ఏ ఒక్క ప్రభుత్వ యూనివర్సిటీ గాని, రీసెర్చ్ సెంటర్‌ను గానీ ఏర్పాటు చేయలేదన్నారు. ప్రయివేట్, కార్పొరేట్ యూనివర్సిటీలకు అనుమతులు ఇచ్చి దేశ ఉన్నత విద్యారంగాన్ని కార్పొరేట్ చేతుల్లో తా కట్టు పెట్టిందన్నారు. విద్యార్థులకు జాతీయ స్థాయిలో ఇవ్వవలసిన ఫెలోషిప్, స్కాలర్షిప్ లకు భారీగా కోతలు విధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లెల శ్రీకాంత్,కిరణ్, గడ్డం శ్యామ్, రాజేశ్వర్,రాష్ట్ర సహాయ కార్యదర్శిలు తిరుపతి,మస్తాన్, చరణ్ ,రాష్ట్ర నాయకులు రాజేష్, దేవేందర్, పవన్, సంతోష్, శ్రీను, క్రాంతి, కళ్యాణ్, రాణా ప్రతాప్,సింహాద్రి , దేవిక, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అమరులు అనుకున్న లక్ష్యం నెరవేర లేదు : ప్రొ.కోదండరాం

నవతెలంగాణ-ఓయు



మనఅభివృద్ధి-మనమేనిఫెస్టో అన్ని రాజకీయ పార్టీలకు మన మేనిఫెస్టోను అం దిద్దాం అనే నినాదంతో తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ ఆధ్వ ర్యంలో శుక్రవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల లో ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో ప్రొ. కోదండరాం అన్నారు. తెలంగాణ ఉద్య మంలో అనుకున్న ఆశయాలు నెరవేరలేదని అభిప్రా యపడ్డారు.రాష్ట్రంలో ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటు అయిందో పాలకులు దానిని విస్మరించిన్నట్లు చెప్పారు. సౌత్ ఇండియా జేఏసీ చైర్మన్ ప్రొ.వినోద్‌కుమార్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ అన్నింటికీ పరిష్కార మార్గాలు చూపిస్తుందని అభిప్రాయపడ్డారు. తెలం గాణ విటల్ మాట్లాడుతూ మరోసారి విద్యార్థి యువత ప్రత్యక్ష రాజకీయాలకు వచ్చి భూమిపుత్రులకు హక్కులు సాధించుకునే దిశగా ప్రణాళిక ఉండా లన్నారు. డా.రియాజ్‌సార్ మాట్లాడుతూ విద్యార్థి నిరుద్యోగ యువత సరైన లక్ష్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. డా.పృథ్వీరాజ్ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో త్యాగాలు చేసిన వాళ్ల రేపు రాష్ట్రాన్ని ఏలుకునే దిశగా సంఘటితం కావాలని చెప్పారు. ప్రొ. ముత్యయ తెలంగాణలో అన్ని వర్గాలకి సమాన వనరుల పంపిణీ రాజకీయ ప్రాతినిథ్యం కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని అభిప్రాయపడడం జరిగింది. ఆదిశగా విద్యార్థి యువత తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సమావేశంలో జేఏసీ చైర్మన్ చంద్రశేఖర్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ జనరల్ సెక్రెటరీ వంశీ నాయక్ విద్యార్థి నాయకులు దర్శన్ వెంకట్ నాయక్ వేణుగోపాల్ సత్య రెడ్డి శీను అంబేద్కర్ ప్రశాంత్ శశిగౌడ్ జి నవీన్ అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచాలి

- మంచి పౌష్టికాహారం అందించాలి : ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆశోక్ రెడ్డి
- డిగ్రీ, జూనియర్, ప్రభుత్వ బడుల్లో సమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఎఫ్ఐ నాయకులు
- రెండవ రోజూ కొనసాగిన ఎస్ఎఫ్ఐ మహా పాదయాత్ర



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదని, మరింత నాణ్యత పెంచి విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలని ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కె.ఆశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలు, సంక్షేమ హాస్టళ్లలో ఉన్న సమస్యల అధ్యయనానికి ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన పాదయాత్రకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ఆయా విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకుల దృష్టికి తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో రెండవ రోజైన శుక్రవారం విద్యానగర్ నుంచి నాంపల్లి, సికింద్రాబాద్ మీదుగా బోయిన్‌పల్లి వరకు దిగ్విజయంగా యాత్ర కొనసాగింది. ఇందులో భాగంగా వివేకానంద జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ్, ఎస్వీఎస్ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఇతర సమస్యలపై అధ్యయనం చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో స్కూలు ప్రారంభమైనప్పటికీ ఇప్పటికీ పుస్తకాలు, యూనిఫాంలు ఇంకా విద్యార్థులకు అందలేదని జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మరుగుదొడ్లు, మరిన్ని సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ గత మూడేండ్లుగా విడుదల చేయకపోవడం వల్ల ఎం తోమంది విద్యార్థులు చదువులు నష్టపోతున్నారని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో విద్యార్థు లందరినీ ఏకం చేసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా, నాగేందర్, వీరేందర్, సునీల్, సహన, పవిత్ర, దాసు తదితరులు పాల్గొన్నారు.

వింత చేష్టలు.. పిచ్చి ఆలోచనలు

ఐద్వా అదాలత్



కొన్ని బంధుత్వాలు పుట్టుకతో ఏర్పడతాయి. అవి సహజంగా ఏర్పడిన బంధాలు. వీటిని మనం మార్చలేం. కొన్ని బంధాలను మనం ఏర్పరచుకుంటాం. భార్యాభర్తల సంబంధం, స్నేహితులు అలాంటి బంధాలే. అయితే ఒకసారి ఏర్పడిన బంధాన్ని ఉంచుకోవడం, తుంచుకోవడం మన ప్రవర్తనలోనే ఉంటుంది. బంధాలు ఏర్పరచుకోవడం ఎంత సులభమో, వాటిని నిలుపుకోవడం అంత కష్టం. ప్రపంచంలో ప్రతి ఒక్కరూ ఎవరో ఒకరి తోడు కోరుకుంటారు. అయితే ఆ కోరుకున్న బంధాలు కొన్ని సందర్భాలు మనకు ప్రతిబంధకాలుగా మారతాయి. అలాంటి కేసు వివరాలే ఈ వారం ఐద్వా అదాలత్‌లో...

సుమతికి ముగ్గురు అమ్మాయిలు. భర్తకు తాగే అలవాటు ఉండేది. తాగి ఎక్కడ పడితే అక్కడ పడిపోయేవాడు. భార్యా పిల్లల్ని పట్టించుకునేవాడు కాదు. సుమతి మామయ్యనే ఇంట్లోకి సరుకులు తెచ్చి ఇచ్చేవాడు. ఆయన చనిపోయిన తర్వాత పరిస్థితి దారుణంగా తయారయింది. తప్పనిసరి పరిస్థితుల్లో సుమతి ఉద్యోగంలో చేరింది.

సుమతి చిన్న కూతురు 16 ఏండ్లకే ఒక అబ్బాయిని ప్రేమించి పెండ్లి చేసుకుని వెళ్ళిపోయింది. అప్పుడు కూడా అందరూ సుమతినే తిట్టారు. ఆమె భర్తను మాత్రం ఎవ్వరూ ఒక్క మాట అనలేదు. కొన్నేండ్లకు రెండో కూతురు కూడా కాలేజీలో ఎవరినో ప్రేమించానని చెప్పింది. దానికి సుమతి ఒప్పుకోలేదు. 'చిన్నదానిలా నేనూ ఇంట్లో నుండి వెళ్ళిపోకూడదనుకుంటే నాకు నీవే పెండ్లి చెయ్యి లేకుంటే నేనూ వెళ్ళిపోతాను' అని కూతురు బెదిరించింది. దాంతో బంధువులందరినీ కూర్చోబెట్టి మాట్లాడి ఆ అబ్బాయి గురించి ఆరా తీస్తే మంచి అబ్బాయి అని తెలిసింది. కానీ వాళ్ళ అమ్మానాన్న 'మీది వేరే కులం. ఈ పెండ్లి తర్వాత మేము ఎప్పుడూ మీ ఇంటికి రాము' అని షరతు పెట్టారు. పెండ్లి తర్వాత పరిస్థితి మారుతుందిలే అని ఒప్పుకుని పెండ్లి చేసారు.

సుమతి భర్త ఆరోగ్యం బాగా క్షీణించింది. అన్ని ఆమే దగ్గరుండే చూసుకోవాలి. ఆయనకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నీ ఏర్పాటు చేసి ఉద్యోగానికి వెళ్ళేది. ఇటువంటి సమయంలో ఆమెకు ఉద్యోగం చేసే దగ్గర వేరే అతనితో పరిచయమయింది. అతనితో సుమతి చాలా చనువుగా ఉండేది. పిల్లలకు భర్తకు ఈ విషయం తెలిసింది. కానీ ఎవ్వరూ ఏమీ అనలేదు. 'నేను ఇప్పుడు మంచంలోనే పడున్నాను. ఎటూ కదలలేని పరిస్థితి నాది. ఇలాంటి సమయంలో ఆమే ఒక తోడు వెతుక్కుంది. దయచేసి ఎవరూ ఆమెను ఏమీ అనకండి' అని భర్త కుటుంబ సభ్యుల దగ్గర మాట తీసుకున్నాడు. ఇక మూడో కూతురు కూడా ఓ అబ్బాయిని ప్రేమిస్తే అందరి సమక్షంలో ఒప్పించి పెండ్లి చేశారు. ఆ పెండ్లి అయిన నెలకి సుమతి భర్త చనిపోయాడు. ఆ సమయంలో ముగ్గురు కూతుళ్ళు, అల్లుళ్ళు అందరూ నెల రోజుల పాటు సుమతితోనే ఉన్నారు. అల్లుళ్ళు అందరూ చాలా మంచివాళ్ళు. ఆమెను సొంత తల్లిలా చూసుకునే వారు. రెండో అల్లుడైతే ఆమెతో చాలా ఆప్యాయంగా ఉండేవాడు. ఆమె కూడా అతన్ని బాగా చూసుకునేది.


భార్యతో కంటే ఆమెతోనే ఎక్కువ సమయం గడిపేవాడు. భార్య లేకపోయినా అతనే అత్తగారింటికి వచ్చేవాడు. ఆమెకు కావాల్సినవన్నీ చూసుకునేవాడు. అలా ఆరు నెలలు గడిచింది. పిల్లలు వాళ్ళ అమ్మకు ఆఫీసు దగ్గర పరిచయం అయిన వ్యక్తికిచ్చి పెండ్లి చేయాలనుకున్నారు. కానీ దానికి ఆమె ఒప్పుకోలేదు. 'అతనికి భార్యా పిల్లలు ఉన్నారు. నా స్వార్థం కోసం వాళ్ళకు అన్యాయం చేయలేను' అంది. చేసేది లేక తల్లి మాటకు పిల్లలు సరే అన్నారు. అప్పటి నుండి రెండో అల్లుడి ప్రవర్తనలో తేడాను గమనించింది సుమతి. ఈ విషయం కూతురితో చెబితే బాధ పడుతుందని చెప్పలేకపోయింది. కానీ అతనికి మాత్రం కచ్చితంగా చెప్పింది.

'నీ ప్రవర్తన మంచిది కాదు. అల్లుడు అంటే కొడుకుతో సమానం. నేను నీకు తల్లిలాంటి దాన్ని. నీవు నా గురించి కొడుకులాగా ఆమెకు తోడుగా ఉండలేదా?' అన్నాము. ఇక అల్లుడు మాట్లాడుతూ 'మొదట్లో మా అత్తయ్యపైన నాకు జాలి ఉండేది. అది ఎప్పుడు ప్రేమగా మారిందో నాకే తెలియదు. ఇప్పుడు నేను ఆమెను చూడకుండా ఉండలేను. ఆమె నాపైన చూపించే ప్రేమ, ఆప్యాయత, అనురాగం నాకు బాగా అనిపిస్తాయి. నాకు నా భార్యతో కంటే ఆమెతో ఉండటమే చాలా ఇష్టం. అందుకే ఎప్పుడూ ఏదో ఒక వంకతో మా అత్తగారింటికి వెళ్ళి వస్తుంటాను. నేను ఇలా ప్రవర్తించడం వల్ల నాభార్య వేరే వ్యక్తికి దగ్గరయింది. ఇప్పుడేం చేయాలో అర్థం కావడం లేదు' అన్నాడు.

ఇలా ఆలోచించడం బాగోలేదు. ఇక నువ్వు మా ఇంటికి రావాల్సిన అవసరం లేదు. నా కూతురితో సంతోషంగా ఉండు' అని చెప్పింది. కానీ భర్త తనని చాలా రోజుల నుండి పట్టించుకోపోయే సరికి అక్కడ రెండో కూతురు వేరే అబ్బాయికి దగ్గరైంది. ఆమెకు ఇద్దరు పిల్లలున్నారు. ఈ విషయం సుమతికి తెలిసి కూతురి జీవితం నిలబెట్టమంటూ పరిష్కారం కోసం మా దగ్గరకు వచ్చింది.

మేము అల్లుడికి, కూతురికి ఫోన్ చేసి పిలిపించాం. కూతురు మాట్లాడుతూ 'మా అమ్మకు ఒక తోడు కావాలి. మా ఆయనకు మా అమ్మ అంటే చాలా ఇష్టం. అందుకే నేను వేరే వ్యక్తితో సంబంధం పెట్టుకుని వెళ్ళిపోతే మా అమ్మ నా భర్త నా ఇద్దరు పిల్లలను చూసుకుంటూ ఉంటారు. నేను ఉంటే మా అమ్మ అతన్ని దగ్గరకు రానియ్యదు. అదే నేను లేకపోతే అతనికి కూడా తోడు అవసరమని ఏమీ అనదు. కాబట్టి నేను ఇలా నిర్ణయం తీసుకున్నాను' అంది. అమె మాటలు మాకు చాలా వింతగా అనిపించాయి.

'తోడు అంటే కేవలం శారీరక సంబంధమేనా. అల్లుడూ,



> 'సుమతితో నా సంబంధం గురించి మా ఇంట్లో తెలుసు. నా భార్య ఆరోగ్యం బాగోదు. అందుకే ఆమె కూడా మా సంబంధానికి ఒప్పుకుంది. అయితే ఈ మధ్యనే ఆమె చనిపోయింది. నా పిల్లలు కూడా సుమతిని నన్ను పెండ్లి చేసుకోమంటున్నారు. కానీ సుమతి మాత్రం ఒప్పుకోవడం లేదు. ఈ వయసులో పెండ్లి చేసుకుంటే అందరూ ఏమనుకుంటారో అని భయపడుతుంది'

ఒక వ్యక్తిపై ప్రేమ చూపించడానికి శారీరక సంబంధం అవసరం లేదు. మనం ఇంట్లో ఉండే ప్రతి ఒక్కరిపై ప్రేమ చూపిస్తాము. అందులో తల్లి, పిల్లలు, భర్త, భార్య, అత్తమామలు, ఆడపడుచు, బావ, తోడికోడళ్ల ఇలా ఎందరో ఉంటారు. అందులో అల్లుడు కూడా ఉంటాడు. కోడళ్ళు కూడా ఉంటారు. కోడళ్ళను ప్రేమగా చూసుకుంటే కొడుకు జీవితం బాగుంటుందని ఓ అత్త భావించి కోడలని ప్రేమగా చూసుకుంటుంది. అలాగే అల్లుడిని మర్యాదగా, అభిమానంగా చూసుకుంటే కూతురు జీవితం బాగుంటుందని భావిస్తుంది తల్లి. అలాంటి బంధాలను కూడా ఇలా ఆలోచిస్తే ఎలా? అసలు బంధాలకు విలువే లేకుండా పోతుంది. నీకు అత్త ప్రేమకు, భార్య ప్రేమకు తేడా తెలియడం లేదు. ముందు అది తెలుసుకో" అని అతనికి చెప్పి

సుమతి కూతురితో 'మీ పిల్లలకు మీరు ఏం నేర్పిస్తున్నారు. నీ భర్త చెడు మార్గంలో నడుస్తుంటే నువ్వు నీ దారి చూసుకుంటున్నావు. పైగా మా అమ్మకు ఓ తోడు కావాలంటున్నావు. పరాయి వ్యక్తిని పెండ్లి చేసుకోమంటేనే అతనికి భార్యా పిల్లలు ఉన్నారని పెండ్లికి నిరాకరించిన నీ తల్లి నీ భర్తను ఎలా పెండ్లి చేసుకుంటుందనుకున్నావు. ఆ మాత్రం అవగాహన లేకపోతే ఎలా? నీ పిల్లలు ఎదిగిన తర్వాత తండ్రి, అమ్మమ్మ కలిసి ఉండడం చూసి ఎలా అర్థం చేసుకుంటారు. మనతో పాటు ఓ సమాజం ఉంది. అది మీకు గుర్తుందో లేదో. మనతో పాటుగా కుటుంబ విలువలకు కూడా మనం కాపాడాలి. ఇలాంటి వింత చేష్టల వల్ల సమస్యలు తప్ప మంచి జరగదు' అని గట్టిగా చెప్పారు. భార్యా భర్తలు ఇద్దరూ తమ తప్పును అంగీకరించారు. మళ్ళీ అలాంటి పొరపాటు చేయమని చెప్పారు.

సుమతికి పరిచయం ఉన్న వ్యక్తిని కూడా పిలిచి మాట్లాడితే 'సుమతితో నా సంబంధం గురించి మా ఇంట్లో తెలుసు. నా భార్య ఆరోగ్యం బాగోదు. అందుకే ఆమె కూడా మా సంబంధానికి ఒప్పుకుంది. అయితే ఈ మధ్యనే ఆమె చనిపోయింది. నా పిల్లలు కూడా సుమతిని నన్ను పెండ్లి చేసుకోమంటున్నారు. కానీ సుమతి మాత్రం ఒప్పుకోవడం లేదు. ఈ వయసులో పెండ్లి చేసుకుంటే అందరూ ఏమనుకుంటారో అని భయపడుతుంది' అన్నాడు.

'నీ భర్త చనిపోయాడు, అతని భార్య చనిపోయింది. మీ ఇద్దరికీ ఓ తోడు కావాలి. మీరు పెండ్లి చేసుకుంటే తప్పేం లేదు. మీ పిల్లలే మీ పెండ్లికి ఒప్పుకున్నారు. ఇక మీకేంటి సమస్య. కావాలంటే మీ బంధువులతో మేము మాట్లాడతాము. మీ ఇద్దరి పెండ్లి వల్ల చాలా సమస్యలు పరిష్కారం అవుతాయి' అన్నాము. దానికి సుమతి కూడా ఒప్పుకుంది. ఇప్పుడు వారిద్దరూ పెండ్లి చేసుకుని సంతోషంగా ఉంటున్నారు. అల్లుడు, కూతురిలో కూడా మార్పు వచ్చింది.

- వై. వరలక్ష్మి, 9948794051

బోడకాకర కాయల సీజన్ ప్రారంభమైంది. రెండు నెలలు మాత్రమే లభించే ఈ బోడ కాకర కాయల్లో అనేక పోషక విలువలున్నాయి. కండ్లకు మంచిది. రోగనిరోధక వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. ఇలా చెప్పకుంటూపోతే దీనితో లాభాలు చాలానే ఉన్నాయి. అవేంటంటే..

బోడకాకరతో భలే ఉపయోగాలు

- బోడకాకరలో ఫోలేట్స్ అధికశాతం ఉంటాయి. దీని వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- డయాబెటిక్ పేషంట్లకు బోడకాకర ఎంతో మంచిది. రక్తంలోని చక్కెర నిల్వలను తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుంది.
- ఇందులో పీచు పదార్థాలు పుష్కలంగా ఉంటాయి.
- యాంటీ ఆక్సిడెంట్లు అధిక మోతాదులో ఉంటాయి. దీనివల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. అలాగే క్యాన్సర్, ఇతర ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా కూడా కాపాడుతుంది.
- ఇందులోని కెరోటినాయడ్స్ కంటి సంబంధిత వ్యాధుల నివారణకు ఉపకరిస్తుంది. ఇందులోని ఫ్లేవనాయిడ్లు వయసు పెరగడం వల్ల వచ్చే ముడతలను నియంత్రిస్తాయి. అందుకే బోడకాకరతో పులుసు, ఫ్రై, పొడి చేసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుంది.
- అధికంగా ఉండే ఫోలేట్స్ వల్ల గర్భస్థ శిశువు ఎదుగుదల బాగుంటుంది. ఇందులోని కెరోటినాయడ్స్ కంటి సంబంధిత వ్యాధుల నివారణకు ఉపకరిస్తుంది.



225 మంది రాజ్యసభ సభ్యుల్లో 75 మందిపై క్రిమినల్ కేసులు..

న్యూఢిల్లీ : రాజ్యసభలోని మొత్తం 225 మంది సిట్టింగ్ ఎంపీల్లో 75 మందిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయని, మహిళలకు వ్యతిరేకంగా నేరాలపై నలుగురు ఎంపీలు విచారణను ఎదుర్కొంటున్నారని, వీరిలో అత్యధికంగా బీజేపీ ఎంపీలు ఉన్నారని ఓ నివేదిక తెలిపింది. 233 మంది రాజ్యసభ సభ్యుల్లో 225 మంది నేర వివరాలను విశ్లేషించి, అప్‌డేట్ చేసినట్టు అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫామ్స్ (ఏడీఆర్) మరియు నేషనల్ ఎలక్షన్ వాచ్ (న్యూ)లు శుక్రవారం విడుదల చేసిన నివేదికలో పేర్కొన్నాయి. ప్రస్తుతం రాజ్యసభలో ఒక స్థానం ఖాళీగా ఉండగా, మరో ముగ్గురు ఎంపీల వివరాలు అందుబాటులో లేవని తెలిపింది. నాలుగు జమ్ముకాశ్మీర్ స్థానాలపై అనిశ్చితి నెలకొందని వివరించింది. మొత్తం 225 మంది రాజ్యసభ ఎంపీల్లో 75 మంది వివరాలను విశ్లేషించగా.. 33 శాతం మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నట్టు తెలిపింది. రాజ్యసభ సిట్టింగ్ ఎంపీల్లో 18 శాతం మంది (41 మంది) తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయనీ, ఇద్దరు ఎంపీలపై హత్య కేసులు (ఐపీసీ 302) కూడా ఉన్నాయని పేర్కొంది. నలుగురు ఎంపీలపై మహిళలకు సంబంధించిన క్రిమినల్ కేసుల్లో విచారణను ఎదుర్కొంటున్నారు. వీరిలో అత్యధికంగా 23 మంది బీజేపీ ఎంపీలు ఉన్నట్టు నివేదిక వెల్లడించింది.మహారాష్ట్రకు చెందిన 19 మంది ఎంపీల్లో 12 మంది (63శాతం), బీహార్ నుంచి 16 మందిలో పది మంది (63శాతం), యూపీ నుంచి 30 మందిలో ఏడుగురు (23 శాతం), తమిళనాడుకు చెందిన 18 మందిలో (33 శాతం), కేరళకు చెందిన తొమ్మిది మందిలో ఆరుగురు (67 శాతం), పశ్చిమబెంగాల్‌కు చెందిన 16 మందిలో ఐదుగురు (31శాతం) తమ అఫిడవిట్‌లలో తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్టు ప్రకటించారు.

అడ్డగోలు అదనపు చార్జీలు వద్దు : ఆర్‌బీఐ

న్యూఢిల్లీ : పలు కారణాలతో రుణాలు చెల్లించలేక, దివాలా తీసిన వారిపై బ్యాంక్‌లు భారీగా విధించే అదనపు ఛార్జీలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆందోళన వ్యక్తం చేసింది. బ్యాంక్‌లు, బ్యాంకింగేతర విత్త సంస్థలు (ఎన్‌బీఎఫ్‌సీ)లు అడ్డగోలుగా ఛార్జీలు వసూలు చేయకుండా కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. విత్త సంస్థలు, రుణదాతలు, రెగ్యులేటేడ్ సంస్థలు (ఆర్‌ఈ) జరిమానా రూపంలో వసూలు చేసే వడ్డీ విషయంలో సహేతుకంగా, పారదర్శకంగా ఉండాలని సూచించింది. రుణగ్రహీతలు చెల్లించలేని సమయంలో చాలా సంస్థలు నిబంధనలు ఆసరాగా చేసుకొని జరిమానా వడ్డీ రేట్లను సాధారణంగా కంటే అధికంగా వసూలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చినట్టు ఆర్‌బీఐ తెలిపింది. జరిమానా రూపంలో ఆదాయం పెంచుకొనే సాధనాలను వాడకూడదని పేర్కొంది. రుణ చెల్లింపులు చేయలేకపోతే జరిమానాను ఛార్జీల రూపంలో మాత్రమే విధించాలని ఆదేశించింది. దీనిని ఆదాయ మార్గంగా మార్చుకోకూడదని సూచించింది. వడ్డీకి మరే ఇతర అదనపు భారాలను జోడించకూడదని స్పష్టం చేసింది. జరిమానా వడ్డీ, ఇతర ఛార్జీల విధానాలను తయారు చేసేందుకు ఓ బోర్డును ఏర్పాటు చేయనున్నట్టు ఆర్‌బీఐ తెలిపింది.

ఫిక్స్‌డ్ వడ్డీ రేట్లకు మారొచ్చు..

రుణ గ్రహీతలు ఫిక్స్‌డ్ వడ్డీ రేట్లకు మారేలా బ్యాంక్‌లు, విత్త సంస్థలు అవకాశం కల్పించాలని ఆర్‌బీఐ ఆదేశాలు జారీ చేసింది. అదే విధంగా ఈఎంఐ, కాల వ్యవధి రెండూ పెంచుకునే అవకాశం సైతం కల్పించాలని సూచించింది. దీనిపై ఆర్‌బీఐ తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. అలాగే.. రుణ కాలవ్యవధిలో ఎన్నిసార్లు వడ్డీ రేట్లకు మారేందుకు అవకాశం ఉంటుందో కూడా రుణగ్రహీతలకు ముందే స్పష్టం చేయాలని తెలిపింది.

ఇట్నుంచి అటు.. అట్నుంచి ఇటు..

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం. ఈ విషయం తెలిసి... రేఖా నాయక్ పార్టీ మారేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. తన భర్త శ్యామ్ నాయక్‌తో కలిసి ఆమె ఇప్పటికే పీసీసీ చీఫ్ రేవంత్‌తో భేటీ అయినట్టు తెలిసింది. ఈ క్రమంలో తనకు ఖానాపూర్ ఎమ్మెల్యే లేదా ఆదిలాబాద్ ఎంపీ సీటును కేటాయించాలని రేవంత్‌ను కోరారు. ఈ విషయమై ఏఐసీసీతో సంప్రదించి, నిర్ణయం చెబుతానంటూ పీసీసీ చీఫ్ వారికి హామీనిచ్చినట్టు తెలిసింది.

పోటీ కోసం దరఖాస్తు ప్రక్రియ షురూ...

(మొదటిపేజీ తరువాయి)

ఉపయోగిస్తామనిదని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుములు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, పార్టీ నేతలు మధుయాష్కీగౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, సంపత్‌కుమార్, చల్లా వంశీచంద్‌రెడ్డి, బెల్లయ్యనాయక్, మానవతారాయ్, మెట్టు సాయికుమార్‌తో కలిసి రేవంత్ దరఖాస్తు ఫారాన్ని విడుదల చేశారు. దరఖాస్తుల కార్యక్రమం శుక్రవారం మొదలైందని వెల్లడించారు. అన్ని దరఖాస్తులను ఎలక్షన్ కమిటీ, స్ర్కీనింగ్ కమిటీ పరిశీలిస్తుందని వివరించారు. పార్టీకి చేసిన సేవలు, సర్వేలు, గెలుపు ప్రాతిపదికన అభ్యర్థుల నివేదిక తయారు చేస్తామని తెలిపారు. ఏఐసీసీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ నిర్ధారించాకే అభ్యర్థులను ఫైనల్ చేస్తారని వెల్లడించారు. అప్పటివరకు తామే అభ్యర్థులమంటూ ఎవరైనా చర్చించుకున్నా...అవి ఊహాగానాలే అవుతాయని చెప్పారు. అభ్యర్థుల జాబితా ఫైనల్ అయినట్టు మీడియాలో వచ్చే కథనాలు నమ్మొద్దని కోరారు. గతంలో టికెట్ హామీ ఇచ్చారంటూ జరిగే ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే పార్టీ నేతలెవరైనా దరఖాస్తు చేసుకోవాల్సిందేనన్నారు.

కోర్టు చెప్పినా ప్రభుత్వం నాకు భద్రత కల్పించడం లేదు : ఇష్టాగోష్ఠిలో రేవంత్ ఆవేదన

హైకోర్టు కోర్టు చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం తనకు భద్రత కల్పించడం లేదని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీగా, జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న తనకు సెక్యూరిటీని తొలగిస్తారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్‌కు కావాల్సినంత భద్రతను కల్పించామని గుర్తు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన ఇష్టాగోష్ఠిగా విలేకర్లతో మాట్లాడారు. 'నేను ప్రజల మనిషిని. నాకు సెక్యూరిటీతో పనిలేదు.అది లేకుండా ఎక్కడికైనా వస్తాను. సెక్యూరిటీ లేకుండా ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలకు కేసీఆర్ రాగలరా? నన్ను ఓడించేందుకు పోలీసులను కేసీఆర్ వాడుకున్నారు. సెక్యూరిటీ విషయంలో నన్ను భయపెట్టాలని చూస్తే భయపడేవాడ్ని కాదు. లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు నా సైన్యం. నా సెక్యూరిటీ వాళ్ళే. కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ, మైనార్టీ అనే తేడా ఉండదు. కాంగ్రెస్‌లో మైనార్టీలు చాలా పెద్ద స్థాయిలో ఉన్నారు' అని పేర్కొన్నారు. అధికార బీఆర్‌ఎస్ మైనార్టీల కోసం ఏం చేయలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లలో ఒక్క పర్సెంట్ కూడా మైనార్టీలకు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి ఓటేసినట్టేనన్నారు. సీఎం కేసీఆర్ మైనార్టీ ఓట్లను బీజేపీకి అమ్ముకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ వేరువేరు కాదన్నారు. బీజేపీ వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతున్నదని చెప్పారు. బీజేపీపై బీఆర్‌ఎస్ పోరాడుతున్నట్టు ఆ పార్టీ నాయకులు చెప్పగలరా? అని సవాల్ విసిరారు. ప్రభుత్వానికి తొత్తులుగా పని చేసే అధికారుల పేర్లను తప్పకుండా రెడ్‌బుక్‌లో రాస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టే వాళ్ళను వదిలి పెట్టబోమని హెచ్చరించారు. ప్రభాకర్‌రావు, రాధ కిషన్‌రావు, భుజంగరావు, నర్సింగ్‌రావు లాంటి అధికారుల నుద్దేశించి తాను వ్యాఖ్యలు చేసినట్టు తెలిపారు. ప్రజల కోసం పనిచేసే అధికారులపై నాకెప్పుడూ గౌరవం ఉంటుందని రేవంత్ పునరుద్ఘాటించారు.

సర్వాయి పాపన్నది ఆత్మగౌరవ పోరాటం

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆత్మగౌరవ పోరాటం చేశారని, ఆయనలాగే ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు పోరాటం చేసి గోల్కొండ కోటపై జాతీయ జెండా ఎగరవేశారని ఐటీ పురపాలకశాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాల కూడలిలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని శుక్రవారం ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి కేటీఆర్ ఆవిష్కరించారు. మధ్య మానేరులో బోటింగ్ ప్రారంభించారు. అనంతరం పద్మనాయక కల్యాణ మండపంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆత్మగౌరవ పోరాటం చేశారన్నారు. వచ్చే నెలలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మల్కాపేట రిజర్వాయర్‌ను ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రారంభించనున్నారని తెలిపారు. గౌడ కుల సంఘ భవన నిర్మాణానికి రెండెకరాల స్థలంతోపాటు రెండు కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒక కులానికో, మతానికి సంబంధించిన వ్యక్తి కాదని మన రాష్ట్రానికి పోరాటం చేసిన శక్తి అన్నారు. గ్రామాల్లో గిరక తాళ్లతోపాటు ఈత తాటి వనాలను పెంచేందుకు ప్రభుత్వ ఖాళీ స్థలాలను కేటాయించనున్నట్టు వెల్లడించారు. సిరిసిల్ల గౌడన్నలకు తెలంగాణలోనే అందరికంటే ముందు సేఫ్టీ మోకులు అందజేస్తామని చెప్పారు. సిరిసిల్ల జిల్లాలో త్వరలోనే నీరా కేఫ్ ఏర్పాటు చేస్తామని, మల్కాపేట జలాశయం నుంచి సింగసముద్రం బట్టల చెరువు మీదుగా నర్మాల జలాశయాన్ని నింపుతామని చెప్పారు. ఇప్పటికే నర్మాలను మల్లన్న సాగర్ ప్రాజెక్టు ద్వారా నింపుతున్నామన్నారు.ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ నేతన్నకు.. గీతన్నకు సిరిసిల్లలో అవినాభావ సంబంధం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతన్న. గీతన్నలకు సంక్షేమ ఫలాలు అందిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 70వేల మంది గీత కార్మికులకు పెన్షన్ ఇస్తోందని, మద్యం దుకాణాలలో 15శాతం రిజర్వేషన్లను కేటాయించిందని వివరించారు. హైదరాబాదులోని ట్యాంక్ బాండ్‌పై రూ.3కోట్లతో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి గౌడన్నలు అండగా ఉండాలని కోరారు.

చంద్రుడిపై బిలాలు !

(మొదటిపేజీ తరువాయి)

మాడ్యూల్ కక్ష్యని చంద్రుని ఉపరితలానికి మరింత దగ్గరగా 113కిమీ-157కిమీ. కి తగ్గించినట్లు ఇస్రో ఎక్స్ (పూర్వపు ట్విటర్) వేదికగా ప్రకటించింది. తిరిగి 20వ తేదీన తెల్లవారు జామున 2గంటలకు రెండో డీ బూస్టింగ్ ఆపరేషన్‌ను నిర్వహించనున్నట్లు ఇస్రో తెలిపింది. 23వ తేదీన సాయంత్రం 5.47గంటల సమయంలో చంద్రుని ఉపరితలంపై ల్యాండర్ దిగే అవకాశం వుందని భావిస్తున్నట్లు ఇస్రో పేర్కొంది. గురువారం ప్రొపల్షన్ మాడ్యూల్, ల్యాండర్ మాడ్యూల్ రెండు విజయవంతంగా విడిపోయి తమ తమ నిర్దేశిత ప్రయాణాలు ఆరంభించాయి. ఇస్రో ప్రయోగించిన ల్యాండర్, రోవర్‌ల జీవిత కాలం 14రోజులు కాగా ప్రొపల్షన్ మాడ్యూల్ మాత్రం మూడు నుండి ఆరు మాసాల పాటు పనిచేస్తుంది. చంద్రయాన్-3 పంపించిన చంద్రునిపై రెండు వీడియోలను ఇస్రో శుక్రవారం విడుదల చేసింది. ల్యాండర్ పొజిషన్ డిటెక్షన్ కెమెరా (ఎల్‌పిడిసి)తో ఈ నెల 15న మొదటి వీడియోను తీసింది.17వ తేదీన ప్రొపల్షన్ మాడ్యూల్ నుండి ల్యాండర్ విడిపోయిన వెంటనే ల్యాండర్ ఇమేజర్ కెమెరా-1 చంద్రుడి వీడియో ఒకటి తీసి పంపింది. ఇందులో చంద్రుడి ఉపరితలాన్ని, బిలాలను స్పష్టంగా చూపిస్తున్న పలు విజువల్స్ వున్నాయి. ఆ ఫోటోల్లో కనిపించే బిలాలను ఫాబ్రీ, గార్డనో బ్రూనో, హర్కెబీ జె పేర్లతో ఇస్రో పేర్కొంది. చంద్రయాన్-3ని ప్రయోగించిన తర్వాత ఇస్రో ఇప్పటివరకు మూడు వీడియోలను విడుదల చేసింది.

లూనా-25వ మొదటి ఫోటో

రష్యా పంపిన ఆటోమేటిక్ ఇంటర్‌ప్లానెటరీ స్టేషన్ లూనా-25 చంద్రుని ఆవల వైపున గల ధృవ బిలాన్ని ఫోటోలు తీసి భూమికి పంపించిందని రష్యా అంతరిక్ష సంస్థ గురువారం వెల్లడించింది.

మణిపూర్‌లో మరో ఘాతుకం

ఇంఫాల్ : మణిపూర్‌లో మరో ఘాతుకం చోటుచేసుకుంది. డబుల్ ఇంజన్ ప్రభుత్వాల వైఫల్యంతో మే 3న రాష్ట్రంలో ప్రారంభమైన హింసాకాండ రోజురోజుకూ విస్తరిస్తోంది. కొత్త ప్రాంతాల్లోనూ దాడులు జరుగుతున్నాయి. తాజాగా నాగా ఆధిపత్య జిల్లా ఉఖ్రూల్‌లో శుక్రవారం తెల్లవారుజామున ముగ్గురు కుకీలను దారుణంగా హత్య చేశారు. హింసాకాండ ప్రారంభమైన తరువాత నాగా ఆధిపత్య జిల్లాలో ఇలాంటి దాడి జరగడం ఇదే మొదటిసారి. థవై కుకీ గ్రామంపై ఉదయం 4.30 గంటల సమయంలో గుర్తు తెలియని కొంతమంది సాయుధ దుండగులు దాడి చేశారు. ముగ్గురు గ్రామ వాలంటీర్లను దారుణంగా హత్య చేసి, మృతదేహాలను ఛిద్రం చేశారు. మృతదేహాలపై బుల్లెట్ గాయాలతోపాటు పదునైన ఆయుధాలతో దాడి చేసిన గుర్తులు కూడా ఉన్నాయి. మృతుల్ని థంగ్కోకై హాకిప్ (31), జాంఖోగిన్ హాకిప్ (35), హోలెన్‌సన్ బైతె (20)గా గుర్తించారు. హంతకుల్ని ఇంకా గుర్తించలేదని, మెయితీలే ఈ దాడికి పాల్పడినట్లు అనుమానిస్తున్నామని ఉఖ్రూల్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నింగ్‌షెమ్ వాషమ్ మీడియాకు తెలిపారు. కాల్పులు జరిగిన వెంటనే ఆర్మీ, పోలీసు బలగాలు ఆ ప్రాంతానికి వెళ్లి గాలింపు చర్యలు చేపట్టాయని చెప్పారు.

కొద్దిమందికే శిక్ష ఎలా తగ్గిస్తారు ?

న్యూఢిల్లీ : గోద్రా అల్లర్ల సమయంలో సామూహిక అత్యాచారానికి గురైన బిల్కిస్ బానో కేసులోని 11మంది దోషులను ముందుగానే విడుదల చేయడంలో గుజరాత్ ప్రభుత్వం అనుసరించిన 'ఎంపిక' విధానాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఇది 'చాలా సున్నితమైన, ముప్పుతో కూడిన పరిస్థితి' అని హెచ్చరించింది. 'ఎంపిక చేసిన కొద్దిమందికే శిక్ష తగ్గింపు విధానాన్ని ఎందుకు అమలు చేశారు? జైల్లోని వారికి ఈ చట్టాన్ని ఎలా వర్తింపచేస్తారు? మన జైళ్ళు ఎందుకు కిక్కిరిసి వున్నాయి? ముఖ్యంగా అండర్ ట్రయల్స్ విషయంలో?" అని జస్టిస్ బి.వి.నాగరత్న ప్రశ్నించారు. బిల్కిస్ బానోపై లైంగికదాడి జరిపి, వారి కుటుంబాన్ని చంపేసిన వారిని ఇలా అకాలంలో విడుదల చేయడంపై దాఖలైన పిటిషన్లను జస్టిస్ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన బెంచ్ విచారించింది. 11మంది దోషుల విడుదలను గుజరాత్ ప్రభుత్వం సమర్థిస్తోంది. హేయమైన నేరానికి పాల్పడిన వ్యక్తి తనను తాను సంస్కరించుకోవడానికి అవకాశం ఇవ్వద్దా అంటూ గుజరాత్ ప్రభుత్వం ప్రశ్నించిన నేపథ్యంలో బెంచ్ పై ప్రశ్నలు సంధించింది. 'అసలు ఈ శిక్ష తగ్గింపు ప్రయోజనమేమిటి?' అని రాష్ట్ర ప్రభుత్వం తరపున వాదిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజుని బెంచ్ ప్రశ్నించింది. దోషులు 14 ఏండ్ల పాటు కఠినమైన శిక్షను పూర్తి చేసుకున్నారని, అది సరిపోతుందని ఏఎస్‌జీ వాదించారు. పైగా సుదీర్ఘమైన ఆ శిక్షా కాలంలో నేరం చేసిన వ్యక్తిలో సంస్కరణ రావడానికి అవకాశం వుంటుందని రాజు పేర్కొన్నారు. పైగా జైల్లో వారి ప్రవర్తన, బెయిల్‌పై బయటకు వచ్చినప్పటి వ్యవహార శైలి ఇవన్నీ చూసినట్లైతే తాము చేసింది తప్పని సదరు దోషులు గ్రహించారని రుజువు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఎంపిక చేసిన కొద్దిమందికే ఈ విధానాన్ని ఎందుకు వర్తింపచేస్తున్నారని బెంచ్ ప్రశ్నించగా, దీనికి సమాధానం ఇవ్వడం కష్టమని రాజు అంగీకరించారు." కేసు సంబంధించిన వాస్తవాల ప్రాతిపదికన సమాధానమివ్వగలను.రాష్ట్రాలవారీగా గణాంకాలు మీకు ఇవ్వాల్సి వుంది. కేవలం కొద్దిమంది ఖైదీలే కాదు, ప్రతి ఖైదీకి మారేందుకు అవకాశం ఇవ్వడుతుందన్నారు.

బ్రిక్స్ సదస్సుకు జిన్‌పింగ్, మోడీ

బీజింగ్ : దక్షిణాఫ్రికాలో జరగనున్న 15వ బ్రిక్స్ సదస్సుకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరుకానున్నారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా ఆహ్వానం మేరకు జోహెన్స్‌బర్గ్‌లో జరగనున్న 15వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి జిన్‌పింగ్ హాజరవుతారని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి హువా చున్యింగ్ శుక్రవారం ప్రకటించారు. ఈ నెల 21 నుంచి 24 వరకు దక్షిణాఫ్రికాలో పర్యటిస్తారని తెలిపారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బ్రిక్స్ సదస్సులో పాల్గొననున్నారు. సదస్సుకు హాజరవుతున్న మోడీ, జిన్‌పింగ్ భేటీ అవుతారా అనే అంశంపై ఇప్పటివరకూ స్పష్టత లేదు.

మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించటం అమానుషం : ఐద్వా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఓ మహిళను అక్రమంగా అరెస్టు చేసి, థర్డ్ డిగ్రీ ప్రయోగించి శారీరక హింసకు గురి చేసిన పోలీసులు పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎల్‌బీ నగర్ పోలీసు స్టేషన్‌లో మహిళను అరెస్ట్ చేసి ఎటువంటి కేసు నమోదు చేయకుండా, రాత్రి మొత్తం స్టేషన్లో ఉంచటమేంటని ప్రశ్నించారు. ఇది చట్ట వ్యతిరేకమైందనీ, ఇందుకు బాధ్యులైన పోలీసులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేస్తూ నోటీసు ఇస్తే సరిపోదని పేర్కొన్నారు.

ఉత్తర తెలంగాణలో విస్తారంగా వాన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో శుక్రవారం విస్తారంగా వాన పడింది. పలు చోట్ల భారీ వర్షం కురిసింది. శుక్రవవారం రాత్రి 9 :00 గంటల వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా గన్పూర్ మండలం చెల్పూర్‌లో అత్యధికంగా 8.03 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేటలో 7.8 సెంటీమీటర్ల వాన పడింది. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. శనివారం నాడు కూడా రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

ఇషా సింగ్ పసిడి గురి

- శివతో కలిసి మిక్స్‌డ్ పసిడి సొంతం
- ఐఎస్‌ఎస్‌ఎఫ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్

బాకు (అజర్‌బైజాన్)



ఐఎస్‌ఎస్‌ఎఫ్ షూటింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో హైదరాబాదీ గన్ ఘనంగా పేలింది. హైదరాబాదీ స్టార్ షూటర్ ఇషా సింగ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో పసిడి పతకం సొంతం చేసుకుంది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ విభాగంలో శివ నర్వాల్‌తో కలిసి అదరగొట్టిన ఇషా సింగ్.. స్వర్ణ పతకం అందుకుంది. పసిడి షూటౌట్‌లో టర్కీ జోడీ టర్హాన్, యూసుఫ్‌లపై 16-10తో పైచేయి సాధించిన ఇషా సింగ్, శివ నర్వాల్‌లు ప్రపంచ చాంపియన్లుగా అవతరించారు. 65 జోడీలు పోటీపడిన మిక్స్‌డ్ ఈవెంట్‌లో 583/600 పాయింట్లతో అర్హత రౌండ్‌లో ఇషా, శివలు అగ్రస్థానంలో నిలిచారు. తొలి రోజు పోటీల్లో జట్టు విభాగంలో కాంస్యం సాధించిన శివ నర్వాల్‌కు పోటీల్లో ఇది రెండో పతకం కావటం విశేషం. భారత్ నుంచి పోటీపడిన మరో జోడీ దివ్య టిఎస్, సరబ్‌జ్యోత్ సింగ్‌లు 574 పాయింట్లతో 22వ స్థానంలో నిలిచింది. మిక్స్‌డ్ ఎయిర్ రైఫిల్ విభాగంలో మెహూలీ ఘోష్, ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్‌లు 630.2 స్కోరుతో పతక పోరుకు 1.2 పాయింట్ల దూరంలో నిలిచారు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ విభాగంలో ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన హైదరాబాదీ షూటర్ ఇషా సింగ్, శివ నర్వాల్‌కు తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజేయ గౌడ్ అభినందనలు తెలిపారు.

స్క్వాష్ పోటీలు ఆరంభం

హైదరాబాద్ : తెలంగాణ స్క్వాష్ క్లోజ్డ్ చాంపియన్‌షిప్స్ శుక్రవారం ఆరంభమయ్యాయి. హైదరాబాద్‌లోని హైటెక్ ఎరీనా గేమ్‌పాయింట్‌లో జరుగుతున్న ఈ పోటీల్లో ఎనిమిది విభాగాల్లో 100 మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు. తెలంగాణ స్క్వాష్ రాకెట్స్ సంఘం నిర్వహిస్తున్న ఈ టోర్నీలో జూనియర్ ప్లేయర్లు తనుజ్ రెడ్డి, అర్నా ద్వివేది, సాన్వి శ్రీ సహా టాప్ ర్యాంకర్లు రోహన్ ఆర్యగోండి, ఐశ్వర్య పయ్యన్‌లు బరిలో నిలిచారు.

మనోళ్లు మెరిసేనా?

- నేటి నుంచి ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్
- భారత్ నుంచి బరిలో 27 మంది అథ్లెట్లు

బుదాపెస్ట్ (హంగరీ)



భారత ట్రాక్ అండ్ ఫీల్డ్ స్టార్ అథ్లెట్లు ప్రపంచ సవాల్‌కు సిద్ధమయ్యారు. 2022 ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో ఒకే పతకం సాధించిన టీమ్ ఇండియా.. ఈ సారి బుదాపెస్ట్‌లో ఆ సంఖ్యను పెంచాలనే పట్టుదలతో కనిపిస్తుంది. 2023 ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ హంగరీలోని బుదాపెస్ట్‌లో నేటి నుంచి ఆరంభం కానుండగా.. భారత్ నుంచి 27 మంది అథ్లెట్లు బరిలోకి దిగుతున్నారు. ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో ఈ ఏడాది కాలంలో అత్యుత్తమ ప్రతిభ చూపించి, ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో కనీసం టాప్-8లో నిలువగల సత్తా కలిగిన అథ్లెట్లను మాత్రమే ఈసారి పోటీలకు పంపుతున్నారు. దీంతో ఒలింపిక్ చాంపియన్ నీరజ్ చోప్రాకు తోడు మరికొందరు బుదాపెస్ట్ నుంచి పతకాలతో స్వదేశానికి వస్తారనే అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ఆగస్టు 19 నుంచి 27 వరకు ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ జరుగుతాయి.

టార్గెట్ 90మీ : భారత సూపర్‌స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా. ఒలింపిక్స్, ఆసియా, కామన్‌వెల్త్, డైమండ్ లీగ్ చాంపియన్‌గా కొనసాగుతున్న 25 ఏండ్ల నీరజ్ చోప్రా.. కెరీర్‌లో కీలక మైలురాయిని అందుకునేందుకు చెమటోడ్చుతున్నాడు. అసమాన విజయాలు నీరజ్ ఖాతాలో ఉన్నప్పటికీ.. అతడు ఇంకా 90 మీటర్లకు దూరంగానే ఉండిపోయాడు. టోక్యో ఒలింపిక్స్ ఫైనల్స్ ముంగిట తుది ప్రాక్టీస్ సెషన్లో నీరజ్ చోప్రా 90 మీటర్లకు పైగా బల్లెంను విసిరాడని కోచ్ బార్టినేజ్ తెలిపినా.. ఆ సమయంలో ఎటువంటి కెమెరా లేదు. జూనియర్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో 86.48 మీటర్లతో పసిడి సాధించిన నీరజ్.. 2018 ఆసియా గేమ్స్‌లో 88.07 మీ, టోక్యో ఒలింపిక్స్‌లో 87.88 మీటర్లతో చారిత్రక పసిడి, డైమండ్ లీగ్‌లో 89.94 మీటర్లు సంధించాడు. నిరుడు ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో 88.39 మీటర్ల త్రోతో సిల్వర్ మెడల్ సొంతం చేసుకున్నాడు. ఇటీవల డైమండ్ లీగ్‌లో 90 మీటర్లకు అత్యంత చేరువగా వచ్చినా.. తృటిలో 89.94 మీటర్ల వద్ద ఆగిపోయాడు. కెరీర్‌లో తొలిసారి 90 మీటర్ల దాటేందుకు సిద్ధమవుతున్న నీరజ్ చోప్రా.. ఈసారి వరల్డ్ చాంపియన్‌గా నిలిచేందుకు సైతం రంగం సిద్ధం చేసుకున్నాడు.

నీరజ్ చోప్రాతో పాటు ఈసారి పతక రేసులో మరికొందరు అథ్లెట్లు సైతం నిలిచారు. స్టీపుల్‌ఛేజర్ అవినాశ్ సబ్లె అంచనాల మేరకు రాణిస్తే మెడల్ పోడియంపై నిలువటం లాంఛనమే. లాంగ్ జంపర్ శ్రీశంకర్, జెస్విన్, ట్రిపుల్ జంపర్ ప్రవీణ్‌లు పతక వేటలో ఫేవరేట్లుగా నిలిచారు. ఇక తెలుగు తేజం జ్యోతి ఎర్రాజి తొలిసారి ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో పోటీపడుతుంది. మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో జ్యోతి ఎర్రాజి పతకంపై కన్నేసింది.

బ్యాడ్మింటన్ హబ్‌గా తెలంగాణ

- యువ షట్లర్లకు శాట్స్ చైర్మెన్ అభినందనలు



హైదరాబాద్ : బ్యాడ్మింటన్‌కు తెలంగాణ హబ్‌గా మారింది. ప్రపంచ వేదికపై మన క్రీడాకారులు సాధిస్తున్న విజయాలు, యువతలో పెంపొందుతున్న ఆసక్తి ఇందుకు నిదర్శనమని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. ఆల్ ఇంగ్లాండ్ జూనియర్ చాంపియన్‌షిప్స్‌లో సత్తా చాటిన హైదరాబాద్ క్రీడాకారులు రక్ష కందస్వామి, స్థితప్రజ్ఞ, అభిషేక్‌లను శుక్రవారం ఎల్బీ స్టేడియంలోని తన కార్యాలయంలో చైర్మెన్ అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో అసమాన ఫలితాలు సాధించిన రక్ష కందస్వామి, అభిషేక్, స్థితప్రజ్ఞలకులు రానున్న కాలంలో అత్యున్నత విజయాలు సాధించాలని ఆంజనేయ గౌడ్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, క్రీడా రంగానికి ఆకర్షణీయ ప్రోత్సాహకాలతో యువత క్రీడల పట్ల ఆసక్తి చూపిస్తుందని ఆంజనేయ గౌడ్ అన్నారు.

ఉత్సాహంగా మైండ్‌స్పేస్, స్లాన్ చెస్ టోర్నీ



హైదరాబాద్ : మైండ్‌స్పేస్, స్లాన్ ఇంటర్ కార్పొరేట్ చెస్ టోర్నీ ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. మాదాపూర్‌లోని మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్‌లో శుక్రవారం జరిగిన పోటీల్లో 100 మందికి పైగా ఐటీ ఉద్యోగులు పోటీపడ్డారు. ఐదు రౌండ్ల పోటీల అనంతరం హేమంత్ ఈశ్వర్ (క్యాప్‌జెమిని), కొరడ గురునాథ్ (టెలిపర్‌ఫార్మెన్స్), మనోజ్ కుమార్ (వెరిజన్) విజేతలుగా నిలిచారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన ముగ్గురు ఈ నెల 25 నుంచి యూసుఫ్‌గూడ ఇండోర్ స్టేడియంలో జరుగనున్న స్లాన్ బిలో 1600 చెస్ టోర్నమెంట్‌కు అర్హత సాధించారు. స్లాన్ స్పోర్ట్స్ సీఓఓ నవీన్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

సత్తా చాటిన ఫెన్సర్లు

జాతీయ అండర్-20 పోటీలకు జట్టు ఎంపిక



హైదరాబాద్ : 4వ జాతీయ ఫెన్సింగ్ అండర్-20 చాంపియన్‌షిప్స్‌కు తెలంగాణ రాష్ట్ర జట్టును శుక్రవారం ఎంపిక చేశారు. గచ్చిబౌలిలోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన అంతర్ జిల్లాల అండర్-20 పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా పోటీపడిన ఫెన్సర్లు సత్తా చాటారు. నాలుగు విభాగాల్లో 64 మంది ఫెన్సర్లు పోటీపడగా..ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఫెన్సర్లను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. తనిష్క్ జాదవ్, మణికంఠ, ఎలియసుద్దీన్, నిఖిలేశ్ (మెన్ ఫాయిల్), మురళీ, లోకేశ్, వర్షిత్, సంజయ్ (మెన్ ఈపీ), ఇమ్రాన్, ఈషన్, శివ, శ్రావణ్ (మెన్ సబ్రె) సహా ఉమెన్స్ విభాగంలో 12 మంది ఫెన్సర్లు ఎంపికయ్యారు.

వరుణుడు అడ్డొచ్చినా..!



- డక్‌వర్త్ పద్ధతిలో భారత్ గెలుపు
- రీ ఎంట్రీలో బుమ్రా బూమ్ బూమ్ షో
- 1-0తో సిరీస్‌లో భారత్ ఆధిక్యం

నవతెలంగాణ-డబ్లిన్

పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా (2/24) పునరాగమనంలో సూపర్ షో చేసిన వేళ ఐర్లాండ్‌తో తొలి టీ20లో భారత్ గెలుపొందింది. వర్షం అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో 140 పరుగుల ఛేదనలో టీమ్ ఇండియా 47/2తో ఉండగా.. మ్యాచ్ ముందుకు సాగలేదు. దీంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో భారత్ 2 పరుగుల తేడాతో పైచేయి సాధించింది. మూడు మ్యాచుల టీ20 సిరీస్‌లో 1-0 ఆధిక్యం దక్కించుకుంది. గాయం నుంచి కోలుకుని తొలి మ్యాచ్ ఆడుతున్న బుమ్రా 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. అంతకుముందు, తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 139 పరుగులు చేసింది. బారీ మెక్‌కార్తీ (51 నాటౌట్, 33 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), కర్టిస్ కాంపెర్ (39, 33 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్)లు మెరుపు ఇన్నింగ్స్‌లతో ఐర్లాండ్‌కు మంచి స్కోరు అందించారు.

బుమ్రా జోరు : టాస్ నెగ్గిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. కెప్టెన్ జస్‌ప్రీత్ బుమ్రా పునరాగమనాన్ని కొత్త బంతితో చాటాడు. తొలి బంతికి బౌండరీ కోల్పోయినా.. ఆ తర్వాత ఆండీ బల్‌బిర్నె (4), లార్కాన్ టక్కర్ (0)లను అవుట్ చేశాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే రెండు వికెట్లు పడగొట్టిన బుమ్రా కండ్లుచెదిరే బంతులతో ఆకట్టుకున్నాడు. మరో పేసర్ ప్రసిద్ కృష్ణ సైతం మెరవటంతో ఐర్లాండ్ కష్టాల్లో కూరుకుంది. పాల్ స్టిర్లింగ్ (11), హ్యారీ టెక్టర్ (9), జార్జ్ డాక్‌రెల్ (1)లను స్వల్ప స్కోర్లకే నిష్క్రమించారు. దీంతో ఐర్లాండ్ 59 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో ఆతిథ్య జట్టు వంద పరుగులు చేసినా అద్భుతమే అనిపించింది. కానీ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ కర్టిస్ కాంపెర్ (39), బారీ మెక్‌కార్తీ (51 నాటౌట్) అద్భుత ఇన్నింగ్స్‌లు నమోదు చేశారు. మెక్‌కార్తీ చివరి ఓవర్లో అర్షదీప్ సింగ్‌పై రెండు సిక్సర్లు, ఓ బౌండరీ సంధించాడు. నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 33 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేశాడు.

ఇక ఛేదనలో భారత్ పవర్‌ప్లేలో ఆకట్టుకుంది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్ (19 నాటౌట్) తొలి వికెట్‌కు 45 పరుగులు జోడించారు. యశస్వి (24), తిలక్ (0) ఒకే ఓవర్లో నిష్క్రమించగా 6.5 ఓవర్లలో భారత్ 47/2తో నిలిచింది. వర్షంతో ఆట నిలిచిపోగా.. డక్‌వర్త్ పద్ధతిలో భారత్ విజయం సాధించింది. రెండో టీ20 ఆదివారం డబ్లిన్‌లోనే జరుగనుంది.

నవచిత్రం

ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసే గాండీవధారి అర్జున




వరుణ్ తేజ్

వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటించిన యాక్షన్ ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'. ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహించిన ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా ఈనెల 25న గ్రాండ్ రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇటీవల రిలీజైన ట్రైలర్, సాంగ్‌కి వచ్చిన రెస్పాన్స్ తర్వాత సినిమాపై ఎక్స్‌పెక్టేషన్స్ పెరిగాయి. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికేట్‌ను పొందింది. 2 గంటల 18 నిమిషాలుగా మేకర్స్ ఈ సినిమా రన్‌టైమ్‌ను లాక్ చేశారు. సినిమాను చూసిన సెన్సార్ సభ్యులు చిత్ర యూనిట్‌ను అభినందించారు. ఆకట్టుకునే యాక్షన్ సీక్వెన్స్‌లతో పాటు సినిమాలోని మంచి మెసేజ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు.

వరుణ్ తేజ్ సరసన సాక్షి వైద్య హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో నాజర్, విమలా రామన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నటీనటులు నటన, సాంకేతిక నిపుణుల ప్రతిభ ప్రేక్షకులకు ఓ అమేజింగ్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందిస్తుంది. యూనిక్ స్టోరీలతో సినిమాలను డైరెక్ట్ చేసే బ్రిలియంట్ ఫిల్మ్ మేకర్ ప్రవీణ్ సత్తారు తనదైన పంథాలో ఈ సినిమాను ఎంటర్‌టైనింగ్‌గానే కాకుండా ప్రేక్షకులపై మంచి ప్రభావాన్ని చూపేలా తెరకెక్కించారు.

శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. మిక్కీ జె.మేయర్ సంగీతం అందించిన ఈ సినిమాకు ముఖేష్ సినిమాటోగ్రాఫర్‌గా, అవినాస్ కొల్ల ఆర్ట్ డైరెక్టర్‌గా వర్క్ చేశారు.

భారీ స్థాయిలో స్వయంభు



నిఖిల్

హీరో నిఖిల్ తన 20వ సినిమా కోసం దర్శకుడు భరత్ కృష్ణమాచారితో జతకట్టారు. 'స్వయంభు' టైటిల్‌తో ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ పతాకంపై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. నిఖిల్‌ను ఫెరోషియస్ వారియర్‌గా చూపించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.

శ్రావణ శుక్రవారం పర్వదినం సందర్భంగా మేకర్స్ గ్రాండ్ లాంచింగ్ వేడుకను నిర్వహించారు.

చిత్రబృందం, ప్రత్యేక అతిథుల సమక్షంలో ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. దిల్ రాజు కెమెరా స్విచాన్ చేయగా, అల్లు అరవింద్ క్లాప్ కొట్టారు. గీత రచయిత రామజోగయ్య శాస్త్రి తొలి షాట్‌కి దర్శకత్వం వహించారు. చదలవాడ శ్రీనివాసరావు స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందజేశారు. ఈ కార్యక్రమానికి నిర్మాతలు అభిషేక్ అగర్వాల్, సితార నాగవంశీ, దామోదర్ ప్రసాద్ హాజరయ్యారు. సినిమా రెగ్యులర్ షూటింగ్ కూడా ఈ రోజు నుంచి ప్రారంభం కానుంది. నిఖిల్ యోధుడిగా గుర్రపు స్వారీ చేస్తూ డ్రాగన్‌పై బాణం వేస్తున్నట్లు కనిపించిన పోస్టర్‌తో ఈ సినిమా అనౌన్స్‌మెంట్ చేశారు.

ఫస్ట్‌లుక్ పోస్టర్‌లాగే ఈ కొత్త పోస్టర్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటూ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. నిఖిల్ కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ మూవీలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, డీవోపీ: మనోజ్ పరమహంస, డైలాగ్స్: వాసుదేవ్ మునెప్పగారి, ప్రొడక్షన్ డిజైనర్: ఎం ప్రభాహరన్, సహ నిర్మాతలు: విజయ్ కామిశెట్టి, జీటీ ఆనంద్.

నవంబర్ 10న రిలీజ్



పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా నటిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఆదికేశవ'. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీకాంత్ ఎన్ రెడ్డి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీలీలతో పాటు జోజు జార్జ్, అపర్ణాదాస్ ఇందులో ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ఈనెల 18 నుంచి నవంబర్ 10కి వాయిదా వేస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ ప్యారిస్‌లో జరిగింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. జి.వి.ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి మొదటి పాటను త్వరలో విడుదల చేయబోతున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

భక్త కన్నప్పగా మంచు విష్ణు



మంచు విష్ణు తాజా చిత్రం 'కన్నప్ప'ని శుక్రవారం శ్రీ కాళహస్తిలో పూజ కార్యక్రమాలతో ప్రారంభించారు. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి స్టార్ ప్లస్‌లో మహాభారత సిరీస్‌కి దర్శకత్వం వహించిన ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించనున్నారు. కృతి సనన్ సోదరి నుపుర్ సనన్ విష్ణు సరసన హీరోయిన్‌గా కనిపించనున్నారు. పరుచూరి గోపాలకృష్ణ, బుర్ర సాయి మాధవ్, తోట ప్రసాద్ ఈ చిత్ర కథకి ప్రధాన ఆకర్షణలను చేర్చారు. మణిశర్మ, స్టీఫెన్ దేవాసి మ్యూజిక్ సమకూరుస్తున్నారు. 'అత్యంత భారీబడ్జెట్‌తో, హై టెక్నికల్ స్టాండర్డ్స్‌తో రూపొందుతున్న ఈ సినిమాతో భక్త కన్నప్ప భక్తి, గొప్పతనాన్ని ఈ తరానికి కూడా తెలియజేస్తాం. త్వరలో చిత్రీకరణ మొదలుపెట్టి సింగిల్ షెడ్యూల్‌లో ఈ సినిమా మొత్తం కంప్లీట్ చేస్తాం. భారతీయ చిత్ర పరిశ్రమ నుండి టాప్ నటీనటులు ఈ సినిమాలో నటించనున్నారు' అని మంచు విష్ణు తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

సీసీఈ అమలు విప్లవాత్మక మార్పు

రూ.144 కోట్లతో మౌలిక వసతుల కల్పన

- సీఎస్ఆర్ కింద రూ.20 కోట్లు : ఓయూ వీసీ రవీందర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) అమలైతే ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో విప్లవాత్మక మార్పులొస్తాయని ఆ వర్సిటీ ఉపకులపతి (వీసీ) డి రవీందర్ చెప్పారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసేలా సీసీఈని అమలు చేయనున్నట్టు వివరించారు. శుక్రవారం హైదరాబాద్‌లో తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు. ఉన్నత విద్యామండలి, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) అధ్యయనం చేసి రూపొందించిన నివేదిక ప్రకారం ఓయూ కాన్‌స్టిట్యూయెంట్ కాలేజీల్లోని పీజీ కోర్సుల్లో ఈ విధానాన్ని ప్రవేశపెడతామని అన్నారు. ఇందులో ప్రాజెక్టులు, అసైన్‌మెంట్లు, స్లిప్‌టెస్టులు, బృంద చర్చలుంటాయనీ, వాటికి ఎప్పటికప్పుడు మార్కులను నిర్ణయించి గ్రేడ్లను కేటాయిస్తామని వివరించారు. సెమిస్టర్ పరీక్షల ద్వారా విద్యార్థుల జ్ఞాపకశక్తిని మాత్రమే పరీక్షిస్తున్నామనీ, దానివల్ల వారిలోని సంపూర్ణ జ్ఞానాన్ని పూర్తిగా పరీక్షించడానికి వీలు కావడం లేదని చెప్పారు. అందులో భాగంగానే ఓయూలో సీసీఈ అమలుకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు. ఇప్పటికే ప్రొఫెసర్లతో దీనిపై అధ్యయనం చేసి అభిప్రాయాలను సేకరిస్తున్నామని చెప్పారు. త్వరలోనే అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటామన్నారు. సెమిస్టర్ ఫలితాల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన అవసరం లేదని అన్నారు. సీసీఈలో పరీక్షలను నిర్వహించిన వెంటనే మార్కులను కేటాయిస్తామని చెప్పారు. దానివల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వివరించారు. ఓయూ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ఈ రెండేండ్ల కాలంలో రూ.144 కోట్లు కేటాయించామని చెప్పారు. కొత్త హాస్టళ్లు, ఉన్న వాటి మరమ్మత్తులు, శతాబ్ది ఉత్సవాల పైలాన్ వంటి నిర్మాణాలు చేపట్టామని అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) కింద మరో రూ.20 కోట్ల వరకు సమీకరించామన్నారు. వాటికి సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ఓయూ అల్యూమ్ని ద్వారా నిధుల సేకరణతోపాటు వర్సిటీలో చదివే విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. ఓయూ అల్యూమ్నిలో ఉండి తెలంగాణలో పరిశ్రమలను స్థాపించిన వారి సహకారాన్ని తీసుకుంటామని అన్నారు. సివిల్ సర్వీసెస్ అకాడమి ద్వారా గ్రూప్-1, గ్రూప్-2, యూపీఎస్సీ నిర్వహించే సివిల్స్ పరీక్షలకు సంబంధించిన కోచింగ్ ఇస్తున్నామని చెప్పారు. అయితే పరిశోధనల్లో నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్ఐఆర్ఎఫ్‌లో ర్యాంకును మెరుగుపర్చుకునేందుకు ప్రయత్నిస్తామన్నారు.



మాణికేశ్వర్‌నగర్‌లో వందపడకల ఆస్పత్రి

ఓయూలో పనిచేస్తున్న అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులతోపాటు విద్యార్థుల కోసం మాణికేశ్వర్‌నగర్‌లో వంద పడకల ఆస్పత్రిని నెలకొల్పనున్నట్టు రవీందర్ చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంటామని అన్నారు. దానికోసం ఎకరం స్థలం అందుబాటులో ఉందని వివరించారు. ఇటీవలే వర్సిటీలో ఓ విద్యార్థికి పాము కాటేస్తే గాంధీ ఆస్పత్రికి తరలించామని చెప్పారు. అత్యవసర పరిస్థితి వచ్చినపుడు ఎక్కువ దూరం వెళ్లాల్సి వస్తున్నదనీ, దానివల్ల ఉద్యోగులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందుకే వర్సిటీ దగ్గరలో ఆస్పత్రి ఉంటే మెరుగైన సేవలు పొందడానికి అవకాశముంటుందని వివరించారు. ఇందులో స్థానిక ప్రజలకూ సేవలందుతాయని చెప్పారు. అయితే వర్సిటీ ఉద్యోగులు, విద్యార్థులకు ప్రత్యేకంగా బెడ్లు అందుబాటులో ఉంటాయన్నారు. అడిక్‌మెట్ నుంచి శివం రోడ్డు వరకు రూ.16 కోట్లతో లింకు రోడ్డు మంజూరైందని అన్నారు. త్వరలోనే టెండర్లను పిలుస్తామన్నారు. ఆ రోడ్డు పూర్తయ్యాక వర్సిటీలోకి అందరికీ ప్రవేశం ఉండబోదని స్పష్టం చేశారు. విద్యార్థులు, ఉద్యోగులు ఎవరైనా గుర్తింపు కార్డు ఉంటేనే లోపలికి అనుమతి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలకు విద్యుత్ బస్సుల సేకరణ అవకాశం ఇవ్వండి

- పీపీపీ విధానంతో ఎస్టీయూల మూసివేత
- కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ లేఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దేశంలోని రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఎస్‌టీయూ)లకు విద్యుత్ బస్సుల సేకరణ, నిర్వహణ అవకాశాలు కల్పించాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి లేఖ రాసింది. ఇటీవలి కేంద్ర మంత్రిమండలిలో ప్రధాన మంత్రి ఈ-బస్ సేవా పథకం కింద 169 నగరాల్లో రూ. 57,613 కోట్ల వ్యయంతో పదివేల ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం (పీపీపీ)లో నడపాలని తీసుకున్న నిర్ణయాన్ని లేఖలో ప్రస్తావించారు. దీనిలో కేంద్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్లు అందిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 37,613 కోట్లు సమాకూర్చాలని ప్రతిపాదించారని ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మయ్య తెలిపారు. అయితే దేశంలోని ప్రజలకు అతితక్కువ ఖర్చుతో, ప్రజారవాణాను అందిస్తున్న రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థల్ని కాదని, ప్రయివేటు, కార్పొరేట్ సంస్థలకు పెద్ద మొత్తంలో సబ్సిడీలు ఇస్తూ పీపీపీ పద్ధతితో అనుమతులు ఇవ్వడాన్ని ఆ లేఖలో తప్పుపట్టారు. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలకు (ఎస్టీయూ) కూడా ఈ-బస్సుల సేకరణ, నిర్వహణకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనివల్ల రూల్ ఆఫ్ రిజర్వేషన్ కింద దేశంలోని నిరుద్యోగ యువతీ యువకులకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయనీ, ప్రజలకూ మెరుగైన, చౌకైన ప్రజారవాణా లభిస్తుందని విశ్లేషించారు. ఇప్పటికే ఎఫ్ఏఎమ్ఈ-1,2 స్కీంల క్రింద ఎలక్ట్రిక్ బస్సులు జీసీసీ మోడల్‌లో నడపబడుతున్నాయనీ, ఫలితంగా ఇవి ఎస్టీయూలకు తెల్లఏనుగులుగా మారిన అనుభవాలు ఉన్నాయని తెలిపారు. 1950 ఆర్టీసీ చట్టం ప్రకారం రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాలచే ఏర్పాటు చేయబడ్డాయనీ. పట్టణ, గ్రామీణ, కొండ మరియు అంతర్గత గ్రామాలు సహా అన్ని ప్రాంతాల ప్రజలకు సరసమైన టిక్కెట్ ఛార్జీలతో బస్సు సేవలను అందిస్తున్నాయని వివరించారు. అదే సమయంలో నిబంధనల ప్రకారం అన్ని పన్నులను ఖజానాకు చెల్లిస్తున్నాయని పేర్కొన్నారు. తక్కువ ప్రమాద రేటు, తక్కువ చమురు వినియోగం ఎస్టీయూలో ఉన్నదన్నారు. ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఈ రోడ్డు రవాణా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇచ్చి, బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పీపీపీ విధానంలో ఎలక్ట్రిక్ బస్సుల్ని నడపాలనే కేంద్ర మంత్రివర్గ నిర్ణయంతో ఎస్టీయూలు ఆర్థికంగా మరింత దిగజారుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించాలని ఆ లేఖలో కోరారు.

ఆ పిటిషన్‌కు నెంబర్ కేటాయించండి

- రిజిష్ట్రీకి జస్టిస్ లక్ష్మణ్ ఆదేశాలు

నవతెలంగాణ-హైదరాబాద్

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ తప్పుడు చార్జిషీట్ దాఖలు చేసిందంటూ ఏపీ ప్రభుత్వ సలహాదారు అజేయకల్లం దాఖలు చేసిన పిటిషన్‌కు నెంబర్ కేటాయించాలని రిజిష్ట్రీకి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ శుక్రవారం ఆదేశించారు. నెంబర్ కేటాయించేందుకు రిజిష్ట్రీ లేవనెత్తిన అభ్యంతరాలను తోసిపుచ్చారు. 2023, ఏప్రిల్ 29న సీఆర్‌పీసీ 161 కింద అజేయ కల్లం వాంగ్మూలాన్ని సీబీఐ విచారణాధికారి వికాస్‌కుమార్ రికార్డు చేశారు. అయితే చార్జిషీట్‌లో ముఖేశ్ శర్మ పేరుతో ఉంది. తాను చెప్పని విషయాలను చెప్పినట్టుగా నమోదు చేశారని కల్లాం వాదన. దీనిపై దాఖలు చేసిన పిటిషన్‌కు రిజిష్ట్రీ నెంబర్ కేటాయించకపోవడంపై జరిగిన వాదనల తర్వాత న్యాయమూర్తి పైవిధంగా ఉత్తర్వులు జారీ చేశారు. పిటిషన్‌ను విచారిస్తామని చెప్పారు

మాకు బెయిలు ఇవ్వండి

వైఎస్ వివేకా హత్య కేసులో నిందితులుగా 5 నెలలు జైలులో ఉన్నామని, తమకు బెయిల్ ఇవ్వాలని వైఎస్ భాస్కర్‌రెడ్డి, గజ్జల ఉదయ్ కుమార్‌రెడ్డిలు హైకోర్టును కోరారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం బెయిల్ పిటిషన్లను సత్వరమే పరిష్కరించాలని, తమ పిటిషన్లపై విచారణ పూర్తి చేసి బెయిల్ ఇవ్వాలని కోరారు. వారి పిటిషన్లను జస్టిస్ కె.లక్ష్మణ్ శుక్రవారం విచారణ చేపట్టారు. విచారణ వచ్చే గురువారానికి వాయిదా పడింది.

చెప్పకుండ వెళ్లినందుకే లుక్‌ఔట్ నోటీసులు



హైకోర్టులో ఏపీ సీఐడీ అధికారులు

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రయివేట్ లిమిటెడ్ నగదు మళ్లింపు కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆ సంస్థ ఎమ్‌డీ సీహెచ్.శైలజ దర్యాప్తు అధికారులకు ఏ సమాచారం లేకుండానే విదేశాలు వెళ్లిన కారణంగా ఆమె కోసం తాము లుక్‌ఔట్ నోటీస్ జారీ చేశామని ఏపీ సీఐడీ హైకోర్టుకు చెప్పారు. మార్చి 21న హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో కఠిన చర్యలు తీసుకోవద్దని చెప్పిందని, అయితే శైలజ చెప్పకుండా విదేశాలకు వెళ్లిన కారణంగా ఇచ్చిన లుక్‌ఔట్ నోటీసు కోర్టుధిక్కరణ కిందకు రాదని సీఐడీ చెప్పింది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ లుక్‌ఔట్ నోటీసు ఇచ్చారంటూ మార్గదర్శి ఎమ్‌డీ శైలజ వేసిన పిటిషన్లను శుక్రవారం జస్టిస్ సురేందర్ విచారించారు. విచారణకు ఏపీ సీఐడీ ఎఎస్పీలు రాజశేఖర్‌రావు, రవికుమార్ హాజరయ్యారు. అదనపు డీజీపీ ఎన్.సంజయ్, ఏపీ హోంశాఖ ముఖ్యకార్యదర్శి హరీశ్ హాజరుకాలేదు. విచారణ సెప్టెంబర్ 15కు వాయిదా వేశారు.

ఆ ఉత్తర్వులు యథాతథం హైకోర్టు ఆదేశాలు

రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యులుగా కాత్యాయిని, రాజిరెడ్డిలను నియమిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో అమలును యథాతథంగా ఉంచాలని హైకోర్టు శుక్రవారం ఆదేశించింది. జీవో 23ను కె.సరిత సవాల్ చేసిన పిటిషన్‌ను జస్టిస్ మాధవీదేవి విచారించి మధ్యంతర ఆదేశాలిచ్చారు. నియామక నిబంధనలు మార్చాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమలు చేయలేదని పిటిషనర్ వాదన. విచారణ 31కి వాయిదా వేశారు.

కౌంటర్ దాఖలు చేయండి
శంషాబాద్ మున్సిపాలిటీ అధికారులకు హైకోర్టు ఆదేశం

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సంగిగూడలోని వివిధ సర్వే నెంబర్లల్లో సుమారు 440 ఎకరాలు కబ్జా అవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని దాఖలైన పిల్‌ను చీఫ్ జస్టిస్ అలోక్‌అరధే, జస్టిస్ టి.వినోద్‌కుమార్‌లతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం విచారించింది. బి.మల్లేష్‌యాదవ్ దాఖలు చేసిన పిల్‌లో కౌంటర్ దాఖలు చేయాలని శంషాబాద్ మున్సిపాలిటీ అధికారులను ఆదేశించింది. మున్సిపల్ అధికారులకు రెండు లేఖలు రాస్తే చర్యలు ల్లేవని, ఆఖరికి సీసీఎల్ఏ కమిషనర్ చర్యలు తీసుకోవాలని మార్చి నెలలో శంషాబాద్ మున్సిపాలిటీ, చిన్న గోల్కొండ పంచాయతీలను ఆదేశిస్తూ లేఖలు రాసినా ఫలితం లేదని పిటిషనర్ వాదన. విచారణ వచ్చే నెల 15కి వాయిదా వేశారు.

25న ముదిరాజ్ ప్లీనరీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లో ఈనెల 25న నిర్వహించతలపెట్టిన ముదిరాజ్ ప్లీనరీని జయప్రదం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ముదిరాజ్‌ల జనాభా ఎక్కువగా ఉన్నందున ఆయా జిల్లాల్లో రెండేసి అసెంబ్లీ సీట్ల చొప్పున కేటాయించాలని ఒక ప్రకటనలో ఆయన అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏ కేటగిరీకి మార్చాలని కోరారు. మత్స్య పరిరక్షణ చట్టాన్ని తీసుకు రావాలనీ, ముదిరాజ్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, రూ.వెయ్యి కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రూ.3 వేల కోట్లను కేటాయించటం ద్వారా మత్స్యకారులకు రుణాలనివ్వాలనీ, ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో ముదిరాజ్‌లకు తగిన ప్రాధాన్యతనివ్వాలని కోరారు.

ఖాదీ అభివద్ధి చెందుతున్న పరిశ్రమ

- కేవీఐసీ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ మనోజ్‌లాంక్
- ఎఫ్‌టీసీసీఐలో హ్యాండ్లూమ్ ఎక్స్‌పో
- అన్ని బస్టాండ్‌లలో చేనేత స్టాల్స్ : చేనేత,జౌళి శాఖ డిప్యూటీ డైరెక్టర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఖాదీ అభివృద్ధి చెందుతున్న పరిశ్రమని(ది ఖాదీ మరియు విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్(కేవీఐసీ) రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ మనోజ్‌లాంక్ అన్నారు. హైదరాబాద్‌లోని ఎఫ్‌టీసీసీఐలో శుక్రవారం హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్, ఎన్‌లైటెన్‌మెంట్ సెషన్‌ను నిర్వహించారు. ఎగ్జిబిషన్‌లో 20 మంది నేత కార్మికులు తమ మాస్టర్ క్రాఫ్ట్‌లను ప్రదర్శించారు. పరిశ్రమ, అకాడెమియా, వీవర్స్ ద్వారా నాలెడ్జి సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మనోజ్‌లాంక్ మాట్లాడుతూ కేవీఐసీ పార్లమెంట్ చట్టం ద్వారా స్థాపించబడిన చట్టబద్ధమైన సంస్థ అని అన్నారు. భారతదేశంలో ఖాదీ పరిశ్రమ అభివృద్ధి చెందుతున్నదని అన్నారు.ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ఉత్పత్తుల టర్నోవర్ రూ.1.34 లక్షల కోట్లను దాటిందని తెలిపారు. తొమ్మిదేండ్లల్లో గ్రామీణ ప్రాంతాల్లోని చేతివృత్తుల వారు తయారు చేసిన దేశీయ ఖాదీ ఉత్పత్తుల విక్రయంలో అపూర్వమైన 332శాతం వృద్ధి నమోదైందన్నారు. చేతివృత్తుల వారు అందజేస్తున్న యంత్రాలు, టూల్‌కిట్‌లను సద్వినియోగం చేసుకుని వీలైనంత ఎక్కువ ఉపాధి అవకాశాలను కల్పించి స్వావలంబనకు సహకరించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్/రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఎం. వెంకటేష్ మాట్లాడుతూ టెక్స్‌టైల్స్, చేనేత ఉత్పత్తులకు తెలంగాణ గొప్ప హబ్‌గా మారిందన్నారు. తెలంగాణ టెక్స్‌టైల్స్, అపెరల్ పాలసీ గొప్ప పెట్టుబడులను ఆకర్షించిందని తెలిపారు. భారతదేశంలోని ప్రముఖ టెక్స్‌టైల్ కంపెనీల్లో ఒకటైన వెల్‌స్పన్ రాష్ట్రంలో రూ.2,000 కోట్లు పెట్టుబడి పెట్టిందని చెప్పారు. త్వరలోనే రాష్ట్రంలోని అన్ని బస్టాండ్‌లలో చేనేత స్టాల్స్ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

ఫైన్ ఆర్ట్స్ వర్సిటీలో కొత్తగా మాస్టర్స్ కోర్సు

- 20 మంది విద్యార్థులకే ప్రవేశం
- ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం : జేఎన్ఏఎఫ్ఏయూ వీసీ కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం (జేఎన్ఏఎఫ్ఏయూ) స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో కొత్తగా మాస్టర్స్ కోర్సును ప్రారంభిస్తున్నట్టు ఆ వర్సిటీ ఉపకులపతి ఎన్ కవితా దర్యాణిరావు చెప్పారు. ఎంటెక్ (శక్తి (ఎనర్జీ) స్థిరమైన నిర్మిత పర్యావరణం) కోర్సుకు సంబంధించి వచ్చేనెల లేదా అక్టోబరులో తరగతులు ప్రారంభమవుతాయని అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో జేఎన్ఏఎఫ్ఏయూలో ఆ కోర్సును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఈ కోర్సును ప్రవేశపెట్టిన తొలి విద్యాసంస్థ ఇదేనని చెప్పారు. ఈ కోర్సును ప్రవేశపెట్టడం నేటి అవసరమని అన్నారు. ఇది పరిశ్రమ, సబ్జెక్ట్ నిపుణుల సహకారంతో అందించబడుతుందన్నారు. ఇందులో 20 మంది విద్యార్థులకే ప్రవేశం ఉంటుందని స్పష్టం చేశారు. బీటెక్, బీ డిజైన్, బీఆర్క్ పూర్తి చేసిన విద్యార్థులే అర్హులని చెప్పారు. అభ్యర్థులు పోస్టు గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (పీజీసెట్) అర్హత కలిగి ఉండాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు షషష.యఅఖటఋబ.ఖఎ.అఅ వెబ్‌సైట్‌ను సంప్రదించి దరఖాస్తు చేయాలని కోరారు. శక్తి, నిర్మిత పర్యావరణం, స్థిరమైన అభివృద్ధి సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన పరిజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని విద్యార్థులకు అందిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్, టెర్రా విరిడీస్ సస్టెయినబులిటీ కన్సల్టెంట్స్ డైరెక్టర్ స్వాతి పుచ్చలపల్లి, ముంబయి సస్టెయినబులిటీ సర్వీసెస్ అసోసియేట్ జీవన్ మోహన్, ఐజీబీసీ ప్రిన్సిపల్ కౌన్సిలర్ ప్రవీణ్ సోమ, ఆర్కిటెక్చర్ అండ్ డిజైన్ ఫౌండేషన్ ఇండియా ఫౌండర్ శ్రీనివాస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల జీవితాలతో గంగవరం పోర్టు యాజమాన్యం చెలగాటం

- కార్మికులకు అన్నివిధాల అండగా ఉంటాం
- కార్మిక చట్టాలమలయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలి : తోట చంద్రశేఖర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గంగవరం పోర్టు కార్మికులకు కనీస వేతనం చెల్లించకుండా వారి జీవితాలతో యాజమాన్యం చెలగాటం ఆడుతున్నదని భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ విమర్శించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అదాని గంగవరం పోర్టులో పనిచేస్తున్న కార్మికులను యాజమాన్యం అక్రమంగా తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. కార్మికులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. పోర్టు నిర్మాణంతో వేటకు దూరమైన మత్స్యకారుల కుటుంబాలు ఇప్పటికే రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోర్టులో కార్మిక చట్టలను అమలు చేయాలని ప్రశ్నించిన 29 మంది కార్మికులను లక్ష్యంగా చేసుకొని యాజమాన్యం వారిని ఉద్యోగాల నుంచి తొలగించడం దారుణమని పేర్కొన్నారు. కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పోర్టు యాజమాన్యం వ్యవహరించడం దుర్మార్గమని తెలిపారు. విధుల నుంచి తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

బీసీల అభ్యున్నతికే ఆత్మగౌరవ భవనాలు

- మ్యాట్ చైర్మెన్ అల్లం నారాయణ

నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాదులో శుక్రవారం జరిగిన రాష్ట్ర పెరిక సంఘం సమావేశంలో అల్లం నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 27న తెలంగాణ పెరికకుల ఆత్మగౌరవ భవనానికి భూమి పూజ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తన్నీరు హరీష్ రావు, గంగుల కమలాకర్ , తలసాని శ్రీనివాస్ యాదవ్, వి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని చెప్పారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల కోసం ఆత్మగౌరవ భవనాలను నిర్మించాలని ముఖ్యమంత్రి నిర్ణయం చాలా గొప్పదని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల వికాసానికి ఆత్మగౌరవ భవనాలు ఎంతగానో తోడ్పడతాయని ఆయన చెప్పారు.

జీఓ నెం.154పై నిర్ణయం తీసుకోవాలి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ప్రజారోగ్య విభాగం, వైద్య విధాన పరిషత్‌లలో పనిచేస్తున్న పీజీ పూర్తయిన వైద్యుల సమావేశం శుక్రవారం జరిగింది. పీజీ పూర్తయిన తర్వాత వారిని డీఎంఈ బోధన విభాగంలోకి జీవో నెంబర్ 154 ప్రకారం తీసుకోవాలని ఉన్నా, ఇప్పటి వరకు దీని మీద ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని సమావేశంలో చర్చించారు. ఈనెల 31వ తేదిలోపు దీనిపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న మరొకమారు సమావేశమై ప్రభుత్వ వైద్యుల సమస్యలపై చర్చించనున్నట్లు ప్రభుత్వ వైద్య సంఘం ప్రతినిధుల బందం తెలిపింది.

పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులను సహించం : డీజీపీ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

పని ప్రదేశాల్లో మహిళలపై లైంగికవేధింపులను ఏ మాత్రమూ సహించబోమనీ, ఈ విషయంలో జీరో టాలరెన్స్‌తో వ్యవహరిస్తామని రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్ హెచ్చరించారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధానికి సంబంధించి డీజీపీ కార్యాలయంలో రాష్ట్ర మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యాన జరిగిన ఒక్కరోజు వర్క్‌షాప్‌ను శుక్రవారం అంజనీకుమార్ ప్రారంభించారు. ఈ వర్క్‌షాప్‌లో రాష్ట్రవ్యాప్తంగా 54 యూనిట్ల నుంచి 108 మంది మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజనీకుమార్ మాట్లాడుతూ.. పని ప్రదేశాల్లో మహిళల పట్ల లైంగిక వేధింపులు జరగకుండా చూసేందుకు నియమించబడ్డ అంతర్గత కమిటీలు ఇలాంటి వ్యవహారాలపై చురుకుగా వ్యవహరించాలని ఆయన కోరారు. ముఖ్యంగా, ఈ వేధింపులను నిరోధించడానికి సంబంధించిన పోష్ చట్టంపై మహిళల్లో మరింత అవగాహనను పెంచాల్సిన అవసరం ఉన్నదన్నారు. ముఖ్యంగా, లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులు వస్తే వాటిపై తీసుకునే చర్యలు పారదర్శకంగా ఉండాలని తెలిపారు. రాష్ట్రంలో మహిళల భద్రత పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నదనీ, అందుకు సంబంధించి పోలీసు శాఖకు పూర్తి సహకారాన్ని అందిస్తున్నదన్నారు. పోలీసు శాఖ వైపు నుంచి కూడా షీటీమ్స్ ఏర్పాటు చేసి తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలనిస్తున్నాయని తెలిపారు.

రాష్ట్ర మహిళా భద్రతా విభాగం అదనపు డీజీ షికా గోయెల్ మాట్లాడుతూ.. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధానికి ఉద్దేశించిన పోష్ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయటానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

కాంగ్రెస్ టికెట్ కోసం మొదటి రోజు 18 దరఖాస్తులు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్లు ఆశించే వారి నుంచి మొదటి రోజు 18 దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు ప్రకటించారు. సాయంత్రం 6 గంటల వరకు 18 మంది తమ దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తు నమూనా ఆలస్యంగా విడుదల కావడంతో దరఖాస్తులు తక్కువగా వచ్చినట్టు గాంధీభవన్ వర్గాలు తెలిపాయి.

సత్తుపల్లి నుంచి మానవతారాయ్

ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం నుంచి బరిలోకి దిగేందుకు పీసీసీ ప్రధాన కార్యదర్శి మానవతారాయ్ మొట్టమొదటి దరఖాస్తు దాఖలు చేశారు. అదేవిధంగా వనపర్తి నుంచి పోటీ చేసేందుకు ఎంపీపీ మేఘారెడ్డి రెండో దరఖాస్తు వేశారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయ్యాక వాటిని పరిశీలించి అర్హులైన వారితో కూడిన జాబితాను కాంగ్రెస్ పార్టీ సిద్ధం చేయనుంది.

రాజకీయ లబ్ది కోసమే ఈటల వ్యాఖ్యలు

- చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంట్రాక్టు ఏఎన్ఎంలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చూస్తున్నారని టీఎస్ ఎంఎస్ఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధిక వేతనాలు తెలంగాణలో ఇస్తున్న విషయాన్ని మరిచిపోయి మాట్లాడుతున్నారని విమర్శించారు.బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఆశాలు, ఏఎన్ఎంల పరిస్థితి దారుణంగా ఉందని తెలిపారు. స్వరాష్ట్రంలో ఆశాలు, ఎఎన్ఎంలకు ఎలాంటి కష్టాలు, అవమానాలు లేకుండా ప్రభుత్వం కాపాడుతున్నదని తెలిపారు.

కాంగ్రెస్ ప్రవర్తనా నియమావళి డిక్లరేషన్‌పై తిరగపడండి

- దాని ప్రకారమైతే రేవంత్‌రెడ్డి పదవులకు అనర్హుడు : దాసోజు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ రూపొందించిన ఎనిమిది పేజీల దరఖాస్తుతో పాటు ఆరు, ఏడో పేజీల్లో 17 అంశాలతో కూడుకొని ఉన్న ప్రవర్తనా నియమావళి డిక్లరేషన్‌పై ఆ పార్టీ నేతలు తిరగపడాలని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రవర్తనా నియమావళిలోని 1, 6, 7, 9, 11, 13, 15, 16 అంశాలను కాంగ్రెస్ అధిష్టానం తీవ్రంగా పరిగణలోకి తీసుకుంటే అసలు రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అనర్హుడని పేర్కొన్నారు. ఆయన్ను వెంటనే టీపీసీసీ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నిబంధనలు పెట్టింది కేవలం సామాన్య అభ్యర్థుల కోసం మాత్రమేననీ, అహంకారంతో రారాజు వలె వ్యవహరించే రేవంత్‌రెడ్డికి కాదనే అనుమానాలు వస్తాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న ఆధిపత్య, అహంకార మోసాన్ని గుర్తించి నేతలంతా తిరగబడాలని పిలుపునిచ్చారు.

నెరవేరిన బాల్కొండ, కమ్మర్పల్లి విద్యార్థుల కల

- మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బాల్కొండ, కమ్మర్పల్లి మండల పేద విద్యార్థినీ, విద్యార్థుల కల నెరవేరిందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఆయన కృషితో బాల్కొండ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, కమ్మర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంజూరు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పేద విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డికి బాల్కొండ నియోజకవర్గ ప్రజలు, విద్యార్థుల పక్షాన మంత్రి ప్రశాంత్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. అయితే బాల్కొండ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, కమ్మర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంజూరు చేస్తున్నట్టు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జూనియర్ కాలేజీలో ప్రస్తుత విద్యాసంవత్సరం (2023-24) నుంచి ప్రవేశాలను చేపట్టనున్నట్టు వివరించారు.

సీఎంకు బద్ద మధుశేఖర్ ధన్యవాదాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టేట్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ చైర్మెన్‌గా అవకాశం కల్పించినందుకు శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను డాక్టర్ బద్దం మధుశేఖర్ కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆయనకు సీఎం శుభాకాంక్షలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

అమిగోస్ ఐఏఎస్ అకాడమిలో గ్రూప్-1 ర్యాంకుల ప్రభంజనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నిర్వహించిన గ్రూప్-1 ఫలితాల్లో అమిగోస్ ఐఏఎస్ అకాడమి ర్యాంకుల ప్రభంజనాన్ని సృష్టించింది. ఈ మేరకు అకాడమి అకడమిక్ డైరెక్టర్ మంజూనాథ్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమ సంస్థలో చదివిన ముగ్గురు విద్యార్థులు టాప్-5 ర్యాంకులను సాధించారని వివరించారు. రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు భానుశ్రీ, మూడో ర్యాంకు లక్ష్మీప్రసన్న, ఐదో ర్యాంకు భాను ప్రకాశ్‌రెడ్డి ఉన్నారని తెలిపారు. మొత్తం 32 మంది విద్యార్థులు గ్రూప్-1 సాధించారని పేర్కొన్నారు. ఆరుగురు డిప్యూటీ కలెక్టర్లు, ఆరుగురు డీఎస్పీలు, 20 మంది ఇతర గ్రూప్-1 క్యాడర్ ఉద్యోగాలను సాధించారని వివరించారు.

12 మంది ప్రముఖులకు తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏటా వివిధ రంగాల్లో విశేషమైన కృషి చేసిన 12 మంది ప్రముఖులకు ప్రతిభా పురస్కారాలను అందజేయనుంది. వర్సిటీ ఉపకులపతి ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల సంఘం ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులను పురస్కార గ్రహీతలుగా ఎంపిక చేసింది. ఈ మేరకు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పురస్కారాలకు ఎంపికైన వారిలో గింజల నరసింహారెడ్డి (కవిత), తేరాల సత్యనారాయణశర్మ (పరిశోధన), బి నరహరి (చిత్రలేఖనం), ఈమని శివనాగిరెడ్డి (శిల్పం), మేలట్టూర్ ఎస్ కుమార్ (నృత్యం), పి పూర్ణచందర్ (సంగీతం), జి వల్లీశ్వర్ (పత్రికారంగం), దెంచనాల శ్రీనివాస్ (నాటకరంగం), వెడ్మ శంకర్ (జానపద కళారంగం), ముదిగొండ అమరనాథ శర్మ (అవధానం), కొండపల్లి నీహారిణి (ఉత్తమ రచయిత్రి), జి అమృతలత (నవల/కథ) ఉన్నారని తెలిపారు. నాంపల్లి ప్రాంగణంలో ఎన్టీఆర్ కళామందిరంలో జరిగే ప్రత్యేక ఉత్సవంలో ఒక్కొక్కరికీ రూ.20,116 నగదుతో సత్కరిస్తామని పేర్కొన్నారు.

త్వరలో బీఆర్ఎస్ గూటికి కౌశిక్ హరి..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రామగుండం శాసనసభా నియోజకవర్గానికి చెందిన బీజేపీ సీనియర్ నేత కౌశిక్ హరి త్వరలో బీఆర్ఎస్‌లో చేరనున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ఆయన మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుతో భేటీ అయ్యారు. గులాబీ పార్టీలో చేరేందుకు తన సంసిద్ధతను వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, బాల్క సుమన్ ఉన్నారు.